

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 108 పేజీలు: 10+4 వెల: 6.50



సిందూర్‌లో ఎన్ని విమానాలు నష్టపోయాం: రాహుల్ 5లో

బెంగళూరును ముంచెత్తిన భారీ వర్షాలు

## ప్రభావశీల నేతల్లో ప్రధానిమోడీ@9









టాప్-జిన్‌పింగ్
పుతిన్-2
డొనాల్డ్ ట్రంప్-3

**న్యూఢిల్లీ, మే 19:** ప్రపంచదేశాలను బహుళ రంగాల్లో ప్రభావితంచేసే ప్రముఖులుగా పది మంది ప్రముఖులు నిలిచారు. వీరు రాజకీయం, పాలనారంగం, వాణిజ్యరంగాలకు చెందినవారు కూడా లేక పోలేదు. భారత ప్రధాని నరేంద్ర మోడీకూడా తన బలమైన నాయకత్వం, సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రపంచంలోని అత్యంతశక్తివంతమైన వ్యక్తుల జాబితాలోచేశారు. ఆయన మొదటి >>2

## భారత్ ధర్మశాల కాదు..



### శరణార్థులు వెళ్లిపోవాలి: 'సుప్రీం'

**న్యూఢిల్లీ, మే 19:** భారతదేశం ధర్మశాల కాదని వివిధ దేశాల నుంచి వచ్చే శరణార్థులందరికీ ఆతిథ్యం ఇవ్వడం కుదరదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. శ్రీలంక తమిళ శరణార్థి దాఖలు చేసిన పిటిషన్ సోమవారం సుప్రీంకోర్టు తిరస్కరించింది. శ్రీలంక తమిళ జాతీయుడి నిర్బంధంలో విషయంలో జోక్యం చేసుకోవడానికి >>2

### పోడు రైతుకు గత ప్రభుత్వం బేడీలు వేస్తే, మేం సాగుభూములు ఇస్తున్నాం..

### వరికి ఉరి అని గత సిఎం అంటే, మేం సన్నాలకు రూ. 500 బోనస్ ఇచ్చాం

### ప్రధాని అంటే ఇందిర అనే చర్చ వచ్చింది..

### నాగర్‌కర్నూలు జిల్లా మాచారంలో ఇందిర సౌరగిరి జల వికాస పథకం ప్రారంభించిన సిఎం రేవంత్

### హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు



సోమవారం మాచారంలో ఇందిర సౌరగిరి జల వికాస పథకం ప్రారంభించిన సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులుఉత్తమ్, సీతక్క, పొంగులేటి, దామోదర, తుమ్మల, జూపల్లి, పొన్నం తదితరులు

# ఉరికాదు.. కొత్త ఊపిరి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 19, ప్రభాతవార్త:** ఒకప్పుడు పోడు భూములు.. పోరు భూములుగా మారాయని, ఇప్పుడు అవే భూములను తాము సాగు భూములుగా మార్చి సాగునీరు సోలార్ విద్యుత్ మోటార్లతో వ్యవసాయ భూములుగా మార్చేందుకే ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పోడు రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత పాలకులదని, గిరిజన రైతుల కోసం ప్రత్యేక పథకాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనితెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిరా సౌరగిరి జలవికాసం పథకాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యేలు.. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ ప్రాంతంలో ఉన్న మాచారంలో సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బేగంపేట విమానా శ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో మాచారానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులకు కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉన్నతాధికారులు పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతంపలికారు.

అనంతరం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు స్థాని కంగా ఉన్న సీతరామాంజనేయ స్వామి ఆలయానికి వెళ్ళి పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వీరికి ఆలయ పూజారులు పూర్ణ >>2



## పిసి ఘోష్ కమిషన్ గడువు పెంపు

### ఇది ఎనిమిదోసారి

### జూలై 31లోగా నివేదిక ఇవ్వాలన్న ప్రభుత్వం

**హైదరాబాద్,మే 19,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ గడువును ఎని మిదవ విడుత గడువు పెంచారు. మరో రెండు నెలల విచారణ కొనసాగిచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా సోమవారం జివో 18 ఉత్తర్వులు జారీచేశారు. తాజా ఉత్తర్వుల ప్రకారం జూలై 31 తేదీ లోగా నివేదిక అందించాలని కమిషన్‌ను ప్రభుత్వం కోరింది. పిసిఘోష్ కమీషన్ తొలి సారిగా జివో 6ను జారీచేసి 2024 మార్చి 14తేదిన నియమించారు. జూన్ 30లోగా నివే దిక ఇవ్వాలని నిర్ధేశించారు. లోక్‌సభ ఎన్నికల జరుగుతుండటంతో విచారణ ఆసల్యంగానే మొదలు పెట్టాల్సి వచ్చింది. దీనితో ఆగస్టు 31 వరకు రెండోసారి పొడిగించారు. ఇతర రాష్ట్రాల ఎన్నికలకు కూడా మన రాష్ట్రానికి సంబంధిం చిన అధికారులు ఎన్నికల పరిశీలకు లుగా వెళ్లడం, అసెంబ్లీ సమావేశాలు >>2

## దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు 2లో

# తగ్గనున్న డిగ్రీ సిలబస్!

### బిఒఎస్ ఛైర్మన్లతో చర్చించిన ఉన్నత విద్యామండలి

### త్వరలో విసిల సమావేశంలో నిర్ణయం

### యుజిసి నిబంధనల మేరకు కొత్త సిలబస్, క్రెడిట్స్ తయారీ



**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో ఈ ఏడాది 2025-26 నుంచి కొత్త సిలబస్‌ను అమలు చేయనున్నారు. అయితే కొత్త సిలబస్ పాత సిలబస్ కంటే తగ్గ నుంది. ఇప్పటి వరకు డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్‌బేస్డ్ ఛాయిస్ సిస్టం (సిబిసిఎస్)లో 150 క్రెడిట్స్‌తో కొనసాగుతుండగా.. ఇకపై 120 క్రెడిట్స్‌కే కొనసా గించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. యూనివ ర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజిసి) కొత్తగా రూపొం దించిన నిబంధనల్లో భాగంగా ఇకపై మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు పూర్తి కావడానికి 120 క్రెడిట్స్ ఉండాలని సూచించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోనూ యుజిసి నిబంధనల మేరకు కొత్తగా సిలబస్‌ను మార్చేందుకు ఉన్నత విద్యా మండలి కసరత్తు చేస్తోంది.

వాస్తవానికి ఈ ఏడాది 2025-26 విద్యా సంవ త్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో కొత్త సిలబస్‌ను అమలు చేయాలని ఉన్నత విద్యా మండలి ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో.. ఇప్పుడు యుజిసి నిబం ధనల మేరకు తాము కొత్తగా రూపొందించా లనుకున్న సిలబస్‌ను మార్చాలని నిర్ణయించింది. నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా ఇప్పటి వరకు 150 క్రెడిట్స్‌గా ఉన్న వాటిని ఇకపై 124 క్రెడిట్స్‌ను కొనసాగించాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. 124 క్రెడిట్స్‌పై ఇప్పటికే యూనివర్సి టీలకు చెందిన బోర్డ్ ఆఫ్ స్టడీస్(బిఓఎస్) ఛైర్మన్లతో సంప్రదింపులు జరిపింది. క్రెడిట్స్ సంఖ్యపై మరోసారి విసిలతో చర్చించిన తుది నిర్ణయం తీసుకోనుంది.

అయితే మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సుల్లో ఆఖరి సంవత్సరంలో విద్యార్థి నేర్చుకోవల్సిన ప్రధాన సబ్జెక్టులకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ.. క్రెడిట్స్ ఉండేలాగా చూడాలని యుజిసి సూచించింది. ఈ నేపథ్యంలో డిగ్రీ కోర్సుల్లో ఇప్పటి వరకు లాంగ్వే జెస్‌కి ఉన్న 20 క్రెడిట్స్‌ను కాస్త 12కి తగ్గించాలని భావిస్తోంది. వాటితోపాటు ఎలెక్టివ్స్(డిఎస్‌ఈ)లో ఇప్పటి వరకు కొనసాగిన 30 క్రెడిట్స్ స్థానంలో 22 క్రెడిట్స్‌కి తగ్గించాలని భావిస్తున్నారు. దీంతో గతంలో ఉన్న 150 క్రెడిట్స్‌ను కాస్త ఇప్పుడు 124కి తగ్గించాలని భావిస్తున్నారు. అయితే ఈ క్రెడిట్స్‌లో 124 కాకపోతే 130 వరకు పెంచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోసారి బిఓఎస్ ఛైర్మన్లతో చర్చించి ఆ తరువాత యూనివర్సిటీ విసిలతో ఫైనల్‌గా చర్చించిన అనంతరం తుది నిర్ణయాన్ని ఉన్నత విద్యా మండలి తీసుకోనుంది. అయితే యుజిసి ఇప్పటికే జారీ చేసిన నిబంధనల మేరకు ఇకపై మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సుకి 150 క్రెడిట్స్ ఉండవు.

కొత్తగా రూపొందించబోయే సిలబస్‌ను 124 నుంచి 130 క్రెడిట్స్‌కి అనుగుణంగా సిద్ధం చేయను న్నారు. మారనున్న సిలబస్‌పై తుది నిర్ణయం తీసు కొని 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగానే అమలు చేయాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది.



సోమవారం హైదర్‌నగర్‌లో అక్రమ కట్టడాలను కూల్చివేసిన దృశ్యం

## అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం

### మళ్లీ మొదలైన కూల్చివేతలు

**హైదరాబాద్ (మూసాపేట), మే 19, ప్రభాతవార్త:** హైడ్రా ఇప్పుడు ఈ పేరు వినిపిస్తే చాలు అక్రమ నిర్మాణదారులు హడలిపోతున్నారు. కబ్జా అని తేలితే చాలు సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చేస్తోంది హైడ్రా. ఎప్పుడువస్తారో..ఎక్కడ కూలుస్తారోనని బెంబేలెత్తు తున్నారు కబ్జాదారులు. పుట్టగొడుగుల్లా పుటు కొచ్చిన అక్రమ నిర్మాణాలను అధ:పాతాళానికి తొక్కేస్తూ, అక్రమ కట్టడాల విషయంలో ఉక్కు పాదం మోపుతోంది. ఇటీవల కాలంలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఓపెన్ చేసిన తర్వాత మరింత దూకుడు పెంచింది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయనే దానిపై తమ దృష్టికి వస్తే ఫిర్యాదు లను స్వీకరించి విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా చీఫ్ రంగనాథ్ చెబుతు న్నారు. హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురైై స్థలం ఇటీవల హైడ్రా చీఫ్ రంగనాథ్ వచ్చి పరిశీలిం చారు. డాక్యుమెంట్లను పరిశీలించినతర్వాత హైడ్రా సిబ్బంది సోమవారం నేరుగా కూల్చివేతలు చేప ట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేం దుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలుకొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బం దితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతు >>2

## గుల్జార్‌హౌస్ దుర్ఘటనపై హెచ్‌ఆర్‌సి సీరియస్

### 30లోగా నివేదిక ఇవ్వండి: సిఎస్, డిజిపికి ఆదేశం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** నగరంలోని గుల్జార్‌హౌజ్ వద్ద నగల దుకాణంలో ఆదివారం ఉదయం సంభవించిన భారీ అగ్ని ప్రమాదంపై మానవ హక్కుల సంఘం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనను హెచ్‌ఆర్‌సి సుమోటోగా విచారణకు స్వీకరించింది భవన భద్రత, విద్యుత్ నిర్వహణ, అగ్ని ప్రమాద నివారణ పరమైన నిబంధనలు పాటించలేదంటూ మీడియాలో వస్తున్న వార్తలపై హెచ్‌ఆర్‌సి కమిషన్ ఛైర్మన్ >>2

### ఎసి కంప్రెషర్ పేలడంవల్లే మంటలు 3లో



సోమవారం గుల్జార్‌హౌస్ వద్ద అగ్నిప్రమాద బాధితులను పరామర్శిస్తున్న కెటిఆర్, తలసాని తదితరులు

## రూ. 25 లక్షలు ఇవ్వాలి

### గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా పెంచాలని కెటిఆర్ డిమాండ్

### బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి

**చార్మినార్,మే 19 ప్రభాతవార్త:** పాతబస్తీ గుల్జారాహౌస్ అగ్నిప్రమాదంలో మృతి చెందిన బాధితుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రెశిడెంట్,మాజీ మంత్రి కె.తారక రామారావు డిమాండ్ చేశారు. ఆదివారం చార్మినార్ సమీపంలోని గుల్జారాహౌస్‌లో జరిగిన అగ్ని ప్రమాదం సంఘటన స్థలాన్ని మాజీమంత్రి కెటిఆర్ సోమవారం మాజీమంత్రి మహామూద్ అలీ, శాసన >>2

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

### దక్షిణ తెలంగాణలో జోరు వానలు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** నైరుతి రుతు పవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. వచ్చే మూడు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముండగా, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశముందని వెల్లడిం చింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనంతో ముడిపడి, ద్రోణి మధ్య కోస్తా ఆంధ్ర తీరం వరకు ఏర్పడిందని తెలిపింది.

ఇది సముద్రమట్టానికి 1.5 నుంచి 5.8 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని వివరించింది. ఈ ద్రోణి ఎత్తు పెరుగుతున్న కొద్దీ ఇది నైరుతి దిక్కుకు విస్తరిస్తుందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణానికి మించి మూడు నుంచి ఐదు డిగ్రీల మేర తగ్గి ఉండొచ్చని అంచనా. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో నైరుతి రుతుపవనాలు మరింత పురోగ మించే అవకాశముందని తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గాయి. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలకూ వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలో వారం రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. తెలంగాణలో వారం రోజుల పాటు ఉష్ణోగ్రతలు తక్కువగా రికార్డవుతాయని తెలిపింది. రాగల 23 రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రంతో పాటు మాల్దీవులు, దక్షిణ, మధ్యబంగాళాఖాతంలోని ప్రాంతా లకు రుతు పవనాలు విస్తరిస్తాయని >>2



### ఇబ్బడి ముబ్బడిగా ధాన్యం సేకరణ


### 100 శాతం పెరిగిన కొనుగోళ్లు

### మహారాష్ట్ర, కర్ణాటక, ఏపి నుంచి తరలి వస్తున్న ధాన్యం లారీలు

# దిగుమతా.. దిగుబడా? ఏది పెరిగింది!

**హైదరాబాద్, మే19,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇవ్వడంతో రబీ సీజన్‌లో కూడా ధాన్యం సేకరణ జోరుగా సాగుతోన్నది. దిగుబడి పెరిగిందా? దిగుమతి పెరిగిందా? తెలియని పరిస్థితి నెలకొంది. సాధారణంగా ఖరీఫ్ సీజన్‌లో వరిధాన్యం పంట విస్తీర్ణం ఎక్కువగా ఉంటుంది కానీ రబీలో కూడా అదే స్థాయిలో ధాన్యం విక్రయానికి కొనుగోలు కేంద్రాలకు రావడం రోజురోజుకు పెరుగుతోన్నది. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం సాగు చేసినవారికి రూ.500 బోనస్ అందిస్తుంది. తెలంగాణ సరిహద్దు జిల్లాలో కొనుగోళ్ల ప్రక్రియ తుదిదశకు చేరుకున్నా జోరుగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక సన్నధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదు. అక్కడ ఇప్పుడే కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో దళారుల ముఠా సరిహద్దు జిల్లాల నుంచి పెద్దఎత్తున సన్నధాన్యంఅక్రమంగా తరలించి భారీగాసొమ్ము చేసుకో >>2

# ఉరికాదు.. కొత్త ఊపిరి



సోమవారం మాచారంలో గిరిజన రైతులకోసం జలవికాస పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్, మంత్రులు

>> కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. నల్లమల్ల అభివృద్ధికి ప్రత్యేకప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకప్పుడు నల్లమల్ల ప్రాంతంఅంటే ఎంతో వెనుకబడిన ప్రాంతమని... ఎవరో నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలనే వారని, కానీ ప్రస్తుతం ప్రజల ఆశీస్సులతో ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రిగా వచ్చి ఇక్కడ అభివృద్ధి చేసే అదృష్టం తనకు కలిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నల్లమల బిడ్డగా ఈ ప్రాంతం గురించి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగుతుందన్నారు. ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహించిన మహేంద్రనాథ్, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా రాణించిన జైపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావులు పుట్టిన ప్రాంతమని.. ఈ విషయంలో తను నల్లమల్ల బిడ్డగా ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల కోసం రూ.12,600 కోట్లకు సంబంధించిన నల్లమల డిక్లరేషన్ను ఆవిష్కరించారు. అంతకు ముందు ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం పైలాన్ను ప్రారంభించారు. అనంతరం మాచారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. పాలమూరు జిల్లా బిడ్డలను అప్పట్లో అన్ని ప్రాంతాల్లో కూలీ పనులు చేసేందుకు పిలిచేవారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అలాగే ఈ నల్లమల్ల అటవీ ప్రాంతంలో నల్లమల డిక్లరేషన్ సహచర మంత్రి వర్గంతో కలిసి చేయడం సంతోషమని... అప్పట్లో తాను అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణను గెలిపించాలని ఎన్నికల సమయంలో తాను కోరగా యాభైవేల పైచిలుకు మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించారని.. ప్రస్తుతం 65 మంది శాసన సభ్యులు ఉండటం వల్ల తాను నల్లమల్ల బిడ్డగా చెప్పుకోవడానికి గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ రోజు తమ చెంచు ఆడపడుచులతో మాట్లాడితే అలివేలు అనే మహిళ తోటల పెంపకం గురించి అవగాహన కల్పించుకున్నారని ఈ విషయంలో ఆనందకరంగా ఉందన్నారు. ప్రస్తుతం అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న రైతులందరికీ సోలార్ పంపుసెట్లను రాబోయే వంద రోజుల్లో ఉచితంగా అందచేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అప్పట్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని చెప్పారని, కానీ తాను మాత్రం తన ఫాంలో 150ఎకరాల్లో వరి పండించి అమ్ముకున్నారని సెటైర్ వేశారు. తమ ప్రభుత్వంలో సన్నరకం వడ్లను పండించినట్లయితే రూ.500 బోనస్ కూడా ఇచ్చామని చెప్పారు. అలాగే ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా అందరికీ సన్నబియ్యం అందిస్తున్నామని... ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల ఇళ్ళల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నబియ్యంతో భోజనాలు చేసిన మాట వాస్తవమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా మూడుకోట్ల పదిలక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని... గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అలాగే ఆడబిడ్డలు, పొదుపు సంఘాల సభ్యులకు ఆర్టీసీ బస్సులను సైతం ఇచ్చి వాటికి ఆడబిడ్డలను యజమానులను చేసిన ఘనత తమకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

**తెలంగాణ నెంబర్ వన్..**

తాము వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వ ఉద్యోగాలు60 వేలు ఇవ్వగా ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా చోటు కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా 12 యూనివర్సిటీల్లో వైస్‌చాన్సలర్లను నియమించినట్లు అప్పుడే సరైన విద్య అందుతుందని అందుకు తార్కాణంగా వారిని నియమించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేషన్ స్కూళ్లను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే హైదరాబాద్‌కు ప్రపంచ దిగ్గజ కంపెనీలను తీసుకురావడం జరిగిందని... ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెంబర్ వన్ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. అలాగే శాంతి భద్రతల విషయంలో సైతం తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని... పన్నుల వసూళ్లలో సైతం నెంబర్ వన్ రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. అలాగే అచ్చంపేటను ఆదర్శంగా తీర్చదిద్దినట్లే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో చేయడం జరుగుతుందని అందుకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమన్నారు.

**స్వేచ్ఛను ఇచ్చిందే కాంగ్రెస్..**

అప్పట్లో భూమి కోసం... భుక్తి కోసం పోరాటాలు స్వేచ్ఛ, భూమి కోసం జరిగిన పోరాటాలని... వాటిని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి తెలిపారు. పేదలకు 25 లక్షల ఎకరాల భూములను అందించి పేదలకు ఆత్మగౌరవాన్ని అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. పెహల్గామ్ విషయంలో మాట్లాడుతూ... ప్రధాన మంత్రి ఎలా ఉండాలంటే ఇందిరాగాంధీ 54 సంవత్సరాల క్రితంలా ఉండాలని ప్రతి ఒక్కరికీ తెలిసివచ్చిందన్నారు.

ప్రతి పేదవారి గుండెల్లో తండాల్లో, గూడేల్లో ఇందిరాగాంధీ ఉన్నారని తెలిపారు. అందువల్లే ఈ పథకానికి ఇందిరా సోలార్ వికాసం పథకంగా పేరుపెట్టినట్లు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అలాగే స్కూళ్లు, రెసిడెన్షియల్ హాస్టళ్ళలో ఆడబిడ్డలకు 200 కాస్మొటిక్ ఛార్జీలు పెంచడంతో పాటు 50 లక్షల కుటుంబాలు గృహజ్యోతి ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అలాగే బ్యాంక్ లింకేజీ ద్వారా ఆడబిడ్డలకు లబ్ధి చేకూర్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంను దేశంలోనే ఆదర్శంగా నిలుపుతానని... అందుకు 24 గంటల పాటు శ్రమిస్తానని దీనికై ప్రతి ఒక్కరి ఆశీస్సులు అవసరమన్నారు. అనంతరం అచ్చంపేట నియోజకవర్గానికి రూ.119 కోట్లతో స్వయం సహాయక బృందాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. గిరిజనులకు మంచి చేసే తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# దిగుమతా.. దిగుబడా?

>> వాలనే కసరత్తు చేస్తుండటంతో సరిహద్దు జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు భారీగా ధాన్యం వస్తున్నది. ఆదిలాబాద్,ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్ జిల్లాలకు మహారాష్ట్ర నుంచి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు కర్నాటక నుంచి ధాన్యం పెద్ద ఎత్తున తెలంగాణకు వస్తున్నది. గత 10 రోజుల నుంచి పల్నాడు, పిడుగురాళ్ల, గుంటూరు, ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున సన్నధాన్యం లారీలు అక్రమంగా నాగార్జునసాగర్,మిర్యాలగూడ, వాడపల్లి, కోదాడ, నల్లబండగూడెం, మట్టపల్లి వంతెన, పెద్దవూర ప్రాంతాల మీదుగా నల్గొండ జిల్లాలోకి ప్రవేశించి పలు బియ్యం మిల్లులకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్నారనీ తెలిసింది. నాగార్జునసాగర్, పెద్దవూర, హాలియా, మిర్యాలగూడ ప్రాంతాల్లో ఎపి సరిహద్దులకు సంబంధించిన అనుసంధాన రహదారులను రాజకీయ నాయకులు స్థావరాలుగా చేసుకుంటున్నారు. ముఠా నాయకులకు సొంతంగా లారీలు ఉండటంతో అక్రమ రవాణాకు మార్గం సుగమమైంది. తమకు తెలిసిన కేంద్రాల నిర్వాహకులతో చేతులు కలిపి దందా జోరుగా నిర్వహిస్తున్నారు. ఈ రబీసీజన్‌లో మే 15 నాటికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో 50లక్షల మె.ట ధాన్యం కొనుగోలు చేశారు. ఇంకా 20లక్ష మె.ట ధాన్యం విక్రయానికి వస్తుందని సివిల్‌సప్లయ్,వ్యవసాయశాఖ అధికారులు అంచనగకడుతున్నారు. 2020-21 నుంచి క్రమంగా రబీసీజన్‌లో ధాన్యం దిగుబడి పెరుగుతోన్నది. 2020-21 రబి సీజన్‌లో మే 15వ తేది వరకు 19లక్షల మె.ట ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి సివిల్ సప్లయ్‌శాఖ సేకరించింది. 2021-22లో మే 15 తేదినాటికి 21.93 లక్ష మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు.2022-23 రబీ సీజన్‌లో మే 15 నాటికి 25.35 లక్షల మె.ట ధాన్యం కొనుగోలు చేశారు. 2023-24 రబీలో 32.93 లక్షలమె.ట ధాన్యం 2024-25లో 49.55లక్షల మె.టన్నులు ధాన్యం కొనలుగోలు చేశారు. 2020-21తో పోల్చితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు 153శాతం అధికంగా పెరిగింది. యాసంగిలో ఈ సంవత్సరం రికార్డుస్థాయిలో 60.14లక్ష ఎకరాలలో వరిధాన్యం సాగుచేయగా 129.35 లక్షల మె.టధాన్యం దిగుబడి అయింది. యాసంగిలో 8348కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2021-22తో పోల్చితే 1739 కొనుగోలు కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేశారు. 6.58 మంది రైతుల నుంచి ధాన్యం రైతులనుంచి కొనుగోలు చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసి ధాన్యం విలువ రూజ9999.36 కోట్లు ఉంటుంది. ప్రభుత్వం రూ.6671కోట్ల రూపాయలు ధాన్యం సేకరించి రైతులుకు చెల్లించారు. కొనుగోలు కేంద్రాలలో27.75లక్షల మె.ట దొడ్డుధాన్యం, 15.35లక్షల మె.ట సన్నాలు రైతుల నుంచి సేకరించారు. సన్నాలకు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసి సన్నాలకు 767కోట్ల రూపాయలు బోనస్ కింద చెల్లించాల్సి ఉంది.

# అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం

>> న్నాయి. జెసిబిల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగుతున్నాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్‌ఎమ్‌డీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. కూకట్పల్లి మండలం హైదర్ నగర్ డివిజన్ సర్వే నెంబర్ 145 లో 9 ఎకరాల 27 గుంటల స్థలంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ విస్తరించింది. ఈ లేఔట్‌లో మధ్యతరగతి ప్రజలు 79 మంది 2000 సంవత్సరంలో కొనుగోలు చేశారు. అనంతరం స్థలం తనదని శివ దుర్గాప్రసాద్ మరి కొంతమందితో కలిసి స్థలాన్ని అగ్రికల్చర్ ల్యాండ్ అని చూపుతూ ఆక్రమణకు పాల్పడ్డాడు. అనంతరం 79 మంది ప్లాట్ల యజమానులు స్థలంలోకి రాకుండా కోర్టు నుంచి స్టే తీసుకువచ్చాడు. దీనితో బాధితులందరూ తిరిగి కోర్టుకు వెళ్లి 2004 సెప్టెంబర్లో స్థలాలను దక్కించుకున్నారు.

కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ స్థలాన్ని ఖాళీ చేయకుండా 79 మంది బాధితులను లేఅవుట్‌లోకి రాకుండా అడ్డుకున్నాడు. దీనితో బాధితులందరూ హైడ్రాకు ప్రజావాణిలో తమ గోడును వెళ్ళబుచ్చారు. బాధితుల బాధలు అర్థం చేసుకున్న హైడ్రా సోమవారం ఉదయం నుంచి పోలీసుల భారీ బందోబస్తు మధ్య తొలగింపులు చేపట్టారు. తొలగింపు చేపడుతున్న హైడ్రాధికారులకు 79 మంది బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రాధికారులకు కృతజ్ఞత తెలిపారు. మధ్యతరగతి ప్రజలకు హైడ్రా చేస్తున్న సేవను మరువలేమన్నారు.

# ప్రధానిమోడీ @ 9

>> పదిమందిలో తొమ్మిదో స్థానంలో నిలిచారు. దక్షిణాదిప్రపంచంలో ఆయన పాత్ర, చురుకైన దౌత్యం, పెరుగుతున్న ఆర్థిక శక్తి ఆయనను నేటి అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా చేశాయి. ప్రపంచంలోని టాప్ 10 శక్తివంతమైన వ్యక్తుల జాబితాను చూసుకుంటే అందులో మొదటి స్థానంలో చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశానికి అధ్యక్షుడిగా ఉన్నారు. రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్నారు. ఆయన నిర్ణయాలు గ్లోబల్ రాజకీయాలు. రెండోస్థానంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉన్నారు. 2000 సంవత్సరం నుంచి రష్యా అధ్యక్షుడిగా ఉన్న పుతిన్ తన దగ్గర ఉన్న సైనిక శక్తి సహజ వనరుల ద్వారా భౌగోళిక రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రష్యాలో ఉన్న అతిపెద్ద సహజ వాయు నిల్వలు, స్పేస్ ప్రోగ్రామ్‌లు ప్రపంచంపై ఆయన ప్రభావాన్ని పెంచుతున్నాయి. ఇక మూడో స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక, సైనిక శక్తి అయిన అమెరికాను నడిపిస్తున్నారు. అమెరికన్ రాజకీయాలతో పాటు ప్రపంచ వ్యవహారాలను, ముఖ్యంగా తన బలమైన సాహసోపేతమైన ప్రకటనలతో ప్రభావితం చేస్తారు. నాలుగో స్థానంలో జర్మనీ మాజీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ తన ప్రశాంతమైన, తెలివైన నాయకత్వంతో కొనసాగారు. ఈమె యూరప్‌లోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను నడిపించారు. ఇక ఐదోస్థానంలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచంలోని అత్యంత ధనవంతులలో ఒకరు. ఆన్‌లైన్ రిటైల్, అంతరిక్ష అన్వేషణలో విజయం ఆయనను శక్తివంతమైన ప్రపంచ వ్యక్తిగా మార్చింది. ఆరో స్థానంలో నిలిచిన రోమన్ కాథలిక్ చర్చి మాజీ పోప్ పోప్ ఫ్రాన్సిస్ ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది కాథలిక్కులకు ఆధ్యాత్మిక నాయకుడు. ఆయన 21 ఏప్రిల్ 2025న అనారోగ్యంతో మరణించారు, మతాన్ని మాత్రమే కాకుండా ప్రపంచ విధానాలను కూడా ఈయన ప్రభావితం చేశారు. ఏడో స్థానంలో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తన ఫౌండేషన్ ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, పేదరిక నిర్మూలనలో ప్రభావం చూపుతున్నారు. ఎనిమిదవ స్థానంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ప్రపంచంలోనే అత్యధిక చమురు ఎగుమతి చేసే దేశాన్ని పాలిస్తున్నారు. ఆయన సౌదీ సమాజంలో సాహసోపేతమైన సంస్కరణలు తీసుకొచ్చారు.

ఇక తొమ్మిదో స్థానంలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందింది. జాతీయ భద్రత, ప్రపంచ దౌత్యంపై ఈయన బలమైన నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపాయి. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత వైమానిక దళం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరంపై దాడి చేయడంతో ఉగ్రవాదాన్ని భారత్ సహించదని ప్రపంచానికి తెలియజెప్పారు. పదో స్థానంలో గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ ఉన్నారు. ఇతను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ సర్వీసెస్‌లో గూగుల్ ద్వారా ఇన్ఫర్మేషన్ యాక్సెస్‌ను మార్చివేశారు. టెక్ ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా, గ్లోబల్ డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌ను రూపొందిస్తున్నారు.

# రాష్ట్రంలో 77 మంది డిఎస్‌పిల బదలీ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలతో పాటు సిఐడి, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, మెట్రో రైల్ విభాగాల్లో పనిచేస్తున్న 77 మంది డిఎస్‌పిలను సర్కారు బదలీ చేసింది. ఈ మేరకు డిజిపి జితేందర్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీచేశారు. బదలీ అయిన అధికారులను వెంటనే రిలీవ్ చేయాలని డిజిపి ఆయా విభాగాల అధికారులను కోరారు.

## హెచ్‌ఆర్‌సి సీరియస్

>> జస్టిస్ షమీంఅక్తర్ విచారణకు ఆదేశించారు. ఈఘటనలో 17 మంది మరణించగా నలుగురిని ఫైర్ సర్వీస్ అధికారులు కాపాడడం తెలిసిందే. ఈ ఘటనపై జూన్ 30వ తేదీలోగా నివేదిక సమర్పించాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణరావు, డిజిపి జితేందర్, ఫైర్ సర్వీస్ డిజి నాగిరెడ్డి, సిటీ కొత్వాల్ ఆనంద్, ట్రాన్స్‌కో అధికా రులకు ఆయన ఆదేశించారు.

# ధర్మశాల కాదు..

>> సర్వోన్నత న్యాయస్థానం జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం నిరాకరించింది. పిటిషన్‌పై వాదనల సందర్భంగా భారతదేశం ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆతిథ్యం ఇవ్వగలదా మేము 140 కోట్ల మందితో ఇబ్బంది పడుతున్నాం. ఇది అన్ని దేశాల నుంచి వచ్చే విదేశీ పౌరులకు ఆతిథ్యం ఇచ్చేందుకు ధర్మశాల కాదుఅని జస్టిస్ దీపాంకర్ దత్తా అభిప్రాయపడ్డారు. యుఎపిఎకేసులో విధించిన ఏడు సంవత్సరాల జైలుశిక్ష ముగిసిన వెంటనే పిటిషనర్ వెంటనే భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించిన మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. పిటిషనర్ తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ శ్రీలంక తమిళుడని, వీసాపై ఇక్కడికి వచ్చాడని తెలిపారు. స్వదేశంలో తన ప్రాణానికి ముప్పు ఉందని ధర్మాసనానికి చెప్పారు. పిటిషనర్ దాదాపు మూడు సంవత్సరాలుగా నిర్బంధంలో ఉన్నారని తెలిపారు. పిటిషనర్ ఓ శరణార్థి అని ఆతని భార్య, పిల్లలు ఇక్కడ భారత్‌లోనే స్థిరపడ్డారని న్యాయవాది తెలిపారు. పిటిషనర్ భార్య పలు ఆరోగ్య సమస్యలు, కుమారుడు పుట్టుకతోనే గుండె జబ్బులతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. అయితే, జస్టిస్ దత్తా పిటిషనర్ భారతదేశంలో నివసించేందుకు ఉన్న చట్టబద్ధమైన హక్కు ఏంటని ప్రశ్నించారు. ఆర్టికల్ 19 కింద స్థిరపడే హక్కు భారత పౌరులకు మాత్రమే వర్తిస్తుందని, తగిన చట్టపరమైన ప్రక్రియను అనుసరించినందున ఆర్టికల్ 21 ఉల్లంఘన జరగలేదని జస్టిస్ దత్తా పేర్కొన్నారు. పిటిషనర్ తన దేశంలో ప్రాణాలకు ముప్పు ఎదుర్కొంటున్నారని న్యాయవాది తెలుపగా వేరే దేశానికి వెళ్లండి అని జస్టిస్ దత్తా వ్యాఖ్యానించారు. ఇటీవల రోహింగ్యా కేసులోనూ జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 20-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
సప్తమి ఉ.5.51, అష్టమి తె.4.55
ధనిష్ఠ రా.7.27
వర్జ్యం రా.2.29-తె.4.03
దు.ఉ.8.11-9.03, 2) రా.11.44-12.36
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగిస్తుంది. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా దాలుస్తాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మిథునం:** శ్రమ తప్ప ఫలితం ఉండదు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. అనుకోని ఖర్చులు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**కన్య :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**వృశ్చికం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తిచేస్తారు. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** కుటుంబంలో ఏర్పడిన సమస్యలు కొంత వరకు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మకరం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు. ధనవ్యయం.

**కుంభం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆదాయం తగ్గుతుంది మానసిక అశాంతి.

**మీనం :** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం ఆంజనేయ స్వామికి పట్టువస్త్రాలు తీసుకువెళుతున్న సిఎం రేవంత్ రెడ్డి దంపతులు. చిత్రంలో ఎంపి మల్లు రవి , మంత్రి పొంగులేటి తదతరులు

# ఆంజనేయుడి సన్నిధిలో సిఎం రేవంత్ దంపతులు

## కొండారెడ్డిపల్లిలో మంత్రులతో కలిసి ప్రత్యేక పూజలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి సొంత గ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో తన సొంత నిధులు రూ.3కోట్లు వెచ్చించి పునర్ నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం, రైతులు సుభిక్షంగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి తనాసరి అనసూయ (సీతక్క), ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి శ్రీధర్ బాబు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లా వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సీఎం స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు, అభిమానులు గజామాలతో ఘనంగా స్వాగతం పలికారు.

# పిసి ఘోష్ కమిషన్ గడువు పెంపు

>> వంటివి అడ్డుపడంతో దశలవారిగా కమిషన్ కాలపరిమితి పొడిగించారు. మే 31తో పిసిఘోష్ కమిషన్ గడువు ముగిసి పోతుండటంతో జివో 18 జారీచేశారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజిలను నిర్మించిన కాంట్రాక్టుకంపెనీల ప్రతినిధులు, ఆపరేషన్ మెంటనెన్స్, క్వాలిటీకంట్రోల్ ఇంజనీర్లు, రిటైర్డు ఇంజనీర్లు, ఐఎఎస్‌లు,రిటైర్డు ఐఎఎస్‌లను ఆనాటి చీఫ్ సెక్రటరీ, ఆనాటి ఇరిగేషన్ ప్రధాన కార్యదర్శిలను సిఎంఒ ఆఫీసులోని నీటిపారుదల రంగం పర్యవేక్షణ చేసిన స్మితసబర్వాల్ ప్రశ్నించి అఫిడవిట్లు, వాగ్మూలం తీసుకొని విచారణ ప్రక్రియను పూర్తి చేశారు. బిజెపి నాయకుడు కేంద్రజలశక్తి సలహాదారుగా పనిచేసిన వెదిర శ్రీరాం,గత ప్రభుత్వ హయాంలో నీటిపారుదలరంగం నిపుణుడిగా ప్రచారం పొందిన వి.ప్రకాష్, విద్యుత్ నిపుణులు కంచర్ల రఘు వంటి వారితోపాటు వందలాది ప్రైవేటు వ్యక్తులు కూడా కాళేశ్వరంపై అఫిడవిట్లు దాఖలు చేశారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వైఫల్యంపై విచారణ జరుపుతోన్న జస్టిస్ పినాకిని చంద్రఘోష్ నిర్మాణంలో కీలక పాత్రపోషించిన గత పాలకులను విచారణకు పిలవకుండానే అధికారుల వాగ్మూలంతోనే ప్రభుత్వాని పూర్తి స్థాయిలో నివేదిక సమర్పించేందుకు సమాయత్తమవుతున్నట్లు వదంతులు వ్యాపించినా ప్రభుత్వం గడువు పెంచింది.నీటిపారుదల మంత్రులుగా బాధ్యత వహించిన కెసిఆర్, హరీష్‌రావు, ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్,హరీష్‌రావులను కూడా విచారణచేస్తేనే ఈ నివేదికకు చట్టబద్ధత వస్తుందని ప్రభుత్వం గడువు పెంచింది. ఈ దఫా మాజీ ముఖ్యమంత్రి కెటిఆర్, ఆనాటి సాగునీటి మంత్రి హరీష్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌ను విచారణకు ఎప్పుడు పిలుస్తారని మళ్లీ రాజకీయ ఆసక్తి గడువు పొడగించడంతో ఏర్పడింది.

# పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

>> పేర్కొంది. కాగా, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండగా, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గద్వాల, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అదేవిధంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వానలు కురిశాయి. వర్షాలు పడుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గాయి. తెలంగాణలోని 4 జిల్లాలు జగిత్యాల, ఖమ్మం, ఆసిఫాబాద్, నిర్మల్ మాత్రమే 40డిగ్రీల కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని మిగతా అన్ని జిల్లాల్లో 40 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# రూ. 25 లక్షలు ఇవ్వాలి

>> సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి,శాసన సభ్యులు ముఠా గోపాల్‌తో కలిసి సందర్శించారు.అగ్ని ప్రమాదం గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు.చార్‌కమాన్ షరాఫా అసోసియేషన్,హైదరాబాద్,సికింద్రాబాద్ పల్స్ మర్చంట్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం హాల్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.తారక రామారావు మాట్లాడుతూ ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం సంఘటన హైదరాబాద్ చరిత్రలోనే పెద్ద సంఘటన అని, అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మృతి చెందడం చాలా దురదృష్టకరమని తెలిపారు. అరకొర సౌకర్యాలతో ఫైర్ ఇంజన్, అబులెన్స్‌లు వచ్చాయని స్థానిక అగర్వాల్ కుటుంబీకులు తెలిపారని,ఫైర్ సిబ్బందికి లోపలకు వెళ్లటానికి మాస్కులు లేవని,వాహనాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని,తాను రాజకీయం మాట్లాడటానికి ఇక్కడకు రాలేదని ఆయన తెలిపారు.ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ప్రకటించటం సరైనది కాదని,మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కక్కరికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హోంమంత్రి అయినందున ఇంత పెద్ద సంఘటన జరిగిన అగ్ని ప్రమాదం ఘటనా స్థలానికి వస్తే అధికారులు మరింత బాగా పని చేస్తారని ఆయన తెలియజేశారు.అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అగ్ని ప్రమాదాల నివారణ కోసం తీసుకునే చర్యలపై పెట్టాలని ఆయన హితవు పలికారు. ఇంత అశ్రద్ధ ఉంటే మళ్లీ ప్రజల ప్రాణాలు పోయే అవకాశం ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు జరగకుండ అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగర్వాల్ సమాజ్ అధ్యక్షులు మనీష్ అగర్వాల్,మాజీ అధ్యక్షులు అంజనీ కుమార్ అగర్వాల్,వ్యాపారులు అనిల్ కుమార్,అనిల్ పురోహిత్,రాధేశ్యాంశర్మ,బిఆర్‌ఎస్ నాయకులు పుస్తె శ్రీ కాంత్,సాయికిరణ్,వ్యాపారి నావల్ కిశోర్ అగర్వాల్,చార్‌కమాన్ షరాఫాఅసోసియేషన్ కార్యదర్శి విజయ్ అగర్వాల్,హైదరాబాద్,సికింద్రాబాద్ పల్స్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంఅగర్వాల్‌తో పాటు నగల వ్యాపారులు పాల్గొన్నారు.

గుల్జారాహౌస్‌లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం సంఘటనలో 17 మంది మృతి చెందిన విషయం విధితమే.కాగా సోమవారం చార్‌కమాన్ షరాఫా అసోసి యేషన్,హైదరాబాద్,సికింద్రాబాద్ పల్స్ మర్చంట్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో గుల్జారాహౌస్, చార్‌కమాన్, షెహరాన్ హోటల్,ఘాన్సీ బజార్,కోకరివాడి,షక్కర్ కోట ప్రాంతాలలోని బంగారం,ముత్యాల షాపులు మూసివేశారు. వ్యాపారులు చార్‌కమాన్‌లో జరిగిన సంతాప సభలో పాల్గొని నివాళులు అర్పించారు.

# దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

## బాలీవుడ్‌నటి శిల్పా శిరోద్కర్‌కు కరోనా

**న్యూఢిల్లీ,మే 19:** దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ అధికార గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 257 కేసులు నమోదయ్యాయి. మే 12 నుంచి వారం రోజుల్లో 164 కొత్త కేసులు రికార్డ్ అయ్యాయి. అయితే దేశంలో కోవిడ్19 పరిస్థితి అదుపులోనే ఉందని కేంద్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. హాంకాంగ్, సింగపూర్‌లో, చైనా, థాయిలాండ్‌లలో కరోనా కేసులు పెరగడం భారత్‌పై ప్రభావం చూపుతున్నదని అధికారుల అంచనా. ఇదిలా ఉంటే తాజాగా బాలివుడ్ నటి శిల్పాశిరోద్కర్‌కు కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. ఆమె స్వయంగా తన ఇన్‌స్టా అకౌంట్‌లో వెల్లడించింది. అందరూ మాస్కులు ధరించి కొవిడ్‌ప్రమాణాలు పాటించాలని పిలుపునిచ్చింది. కాగా, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కరోనా కేసులు వెలుగుచూశాయి. గత వారం కేరళలో 69 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 44, తమిళనాడులో 34 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో కరోనాతో ఇద్దరుమరణించినట్లు తెలుస్తున్నది. అయితే అవి కరోనా మరణాలు కాదని డాక్టర్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని చెప్పారు. అయితే ఇతర అనారోగ్య కారణాలతో వారు మరణించినట్లు వివరించారు. మహారాష్ట్రలో ప్రస్తుతం 56 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు.

# ఎసి కంప్రెషర్లు పేలడంతోనే మంటలు

### గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదానికి కారణాలు గుర్తించిన

### పోలీసు, ఫైర్ సర్వీస్ అధికారులు

### ఎలక్ట్రిక్ మీటర్లతోపాటు ద్విచక్ర వాహనాలకు మంటల వ్యాప్తి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** నగరంలోని గుల్జార్‌హౌజ్ వద్ద ఆదివారం ఉదయం సంభవించిన భారీ అగ్ని ప్రమాదానికి సంబంధించి ప్రాథమిక కారణాలను పోలీసు, ఫైర్ సర్వీస్ అధికారులు గుర్తించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో గల ఏసీ కంప్రెషర్లు పేలడం, దీని తరువాత పక్కనే వున్న విద్యుత్ మీటర్లకు, వాటి సమీపంలోనే వున్న ద్విచక్ర వాహనాలకు మంటలు వ్యాపించడంతో అగ్ని ప్రమాదం తీవ్రత పెరగడానికి కారణమయ్యిందని పోలీసు, ఫైర్ సర్వీస్ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వేసవి కాలం కావడంతో నగల దుకాణం యజమాని ఇంట్లోని అన్ని గదులతో పాటు దుకాణంలో ఏసిలు 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తుండడంతో వేడి కారణంగా వాటి సామర్థ్యం దెబ్బతిని తెల్లవారుజామున ఐదున్నర గంటల సమయంలో ఒక్కసారిగా పేలాయని వారు నిర్ధారించారు. ఏసీ కంప్రెషర్ల పక్కనే కరెంటు మీటర్లు వుండడం, అక్కడే విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన అన్ని వైర్లు వుండంతో మంటలు ఒక్కసారిగా ఎగసి పద్డా యని, దీనికి అత్యంత సమీపంలోనే గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ చేసి వున్న ద్విచక్ర వాహనాలపై నిప్పురవ్వలు పడడం, వాహనాలకు మంటలు అంటుకుని అం దులోని పెట్రోల్ కారణంగా వాహనాలు కూడా మండిపోవడంతో మంటలు నిమిషాల వ్యవధిలో మొదటి, రెండవ అంతస్తుకు వ్యాపించాయని పోలీసు, ఫైర్ స ర్వీస్ అధికారులు నిర్ధారించారు. ప్రమాదం జరిగిన తరువాత మొదటి, రెండవ అంతస్తులో వున్న వారు మెట్ల మార్గం నుంచి కిందకు వచ్చేందుకు ప్రయత్నించి నట్లు అధికారులు నిర్ధారణకు వచ్చారు. అయితే మెట్ల మార్గంలో మంటలు భారీగా ఎగసి పడుతుండడంతో అందరు భయపడి పైకి వెళ్లి వుంటారని, అయితే అ క్కడ పొగరావడంతో అందరు ఊపిరి పీల్చడం కష్టంగా మారి స్పృహ కోల్పోయి వుంటారని రెండు విభాగాల అధికారులు నిర్ధారించారు. ఒకవేళ మొదటి అంత స్తులో రోడ్డు పక్కన గల ఖాళీ స్థలంలో వచ్చి వున్నా, రెండవ అంతస్తు టెర్రస్ వద్దకు వెళ్లి వున్నా చాలా మంది జీవించి వుండే వారని అధికారులు భావిస్తున్నా రు. మరోవైపు ప్రమాదం జరిగిన భవనంలో పోలీసు, ఫైర్ సర్వీస్ అధికారులు సోమవారం నాడు శిధిలాలను పరిశీలించారు. గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మొదటి, రెండవ అంతస్తును వారు పరిశీలించారు. అక్కడ కాలిపోయిన వస్తువులను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. పేలిపోయిన ఏసిలతో పాటు కాలి పోయిన కరెంటు మీటర్లు, ద్విచక్ర వాహనాలను కూడా అధికారులు పరిశీలించారు. ఈ ప్రమాదంలో ప్రహ్లాద్ మోది కుటుంబంలోని 17 మంది మృత్యువాత ప డడం తెలిసిందే. మరణించిన వారిలో ఎనిమిది మం ది చిన్నారులతో పాటు ఐదుగురు మహిళలు వున్నారు. వీరి అంత్యక్రియలు ఆదివారం రాత్రి పురాణాపూల్ స్మశానవాటికలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. అంత్యక్రియలకు ప్రహ్లాద్ కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, నగల దుకాణాల వ్యాపారులు పా ల్గొన్నారు.

**అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం కాదు**

**చార్మినార్ ట్రాన్స్‌కో ఎడి వెల్లడి**

ఇదిలా ఉండగా గుల్జార్‌హౌజ్‌లో నగల దుకాణంలో ఆదివారం ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదానికి కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణం కాదని ట్రాన్స్‌కో చార్మినార్ విభాగం ఎడి సయ్యద్ మక్సూద్ తెలిపారు. ఈ ఘటనపై సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంపై తమకు ఆదివారం ఉదయం 7.15 గంటలకు ఫోన్ వచ్చిందని, వెంటనే ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపి వేశామని ఆయన తెలిపారు. సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం తరువాత నగల దుకాణాన్ని తమ విభాగం సిబ్బంది పరిశీలించారని, ట్రాన్స్‌కోకు సంబంధించిన అన్ని కరెంటు వైర్లు సవ్యంగానే వున్నాయని, ప్రమాదానికి కారణమైన భవనం నుంచి కరెంటు స్తంభం వరకు వున్న సర్వీసు వైర్లు, సమీపంలో గల ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంటు తీగలు సరిగ్గానే వున్నాయని ఆయన తెలిపారు. దుకాణంలోని మరేదైనా కారణాల వల్ల అగ్ని ప్రమాదం సంభవించి వుండవచ్చని, దీనిపై ఫైర్ సర్వీస్, పోలీసు అధికారులు చెప్పాలని ఆయన తెలిపారు. ప్రమా దం జరిగిన నగల దుకాణంతో పాటు చుట్టు పక్కన గల దుకాణాల్లో కరెంటు వైర్లు సరిగ్గా లేవనడం సరికాదని, అంతా సవ్యంగానే వుందని ఆయన వెల్లడించా రు. కాగా ఈ ప్రమాదంపై ఫైర్ సర్వీస్ ఆదివారమే ఒక ప్రాథమిక నివేదికను వెల్లడించగా ఇందులో షార్ట్ సర్క్యూట్ కారణం వల్లే మంటలు చెలరేగాయని ఉండడం గమనార్హం.

# అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు కేన్సర్



**వాషింగ్టన్, మే 19:** అమెరికా మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రోస్టేట్ క్యాన్సర్ నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని స్వయంగా బైడెన్ కార్యాలయం వెల్లడించింది. తాజాగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ వ్యాధి నిర్ధరణ అయినట్లు తెలిపింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ స్పందించారు. జో బైడెన్ త్వరగా కోలుకోవాలని ఆయన కోసం ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జో బైడెన్‌కు మూత్ర సంబంధిత సమస్యలు తీవ్రమవుతున్నాయని వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆయన కార్యాలయం పేర్కొంది. టెస్టులు అనంతరం వచ్చిన రిపోర్ట్స్‌లో ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇది గ్లీసన్ స్కోర్ 9తో ఉన్న ప్రమాదకర క్యాన్సర్ అని తేలింది. ఈ వ్యాధి ఎములకు కూడా వ్యాపించింది. వ్యాధి తీవ్రంగానే ఉన్నప్పటికీ, క్యాన్సర్ హార్మోన్ సెన్సిటివ్‌గా కనిపిస్తుంది. అంటే ట్రీట్మెంట్ ద్వారా ఈ వ్యాధిని తగ్గించుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం జో బైడెన్, తన కుటుంబ సభ్యలతో కలిసి మెరుగైన వైద్య చికిత్స ఎంపికపై చర్చిస్తున్నారు. ఆయన కార్యాలయం ప్రకటనలో తెలిపింది. గ్లీసన్ స్కోరును ఉపయోగించి ప్రోస్టేట్ క్యాన్సర్ అంచనా వేస్తారు. ఈ స్కోరు 1 నుంచి 10 మధ్య ఉంటుంది. సాధారణ కణాలతో వాటితో పోలిస్తే క్యాన్సర్ కణాలు ఎంత అనేది సూచిస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ సాధారణంగా మెటాస్టాసైజ్డ్ అయినప్పుడు ఎముకలకు వ్యాపిస్తుంది. దీనికి చికిత్స చేయడం చాలా కష్టం. ఎందుకంటే ముందులు అన్ని కణితులను చేరుకోని, వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం కష్టమవుతుంది. ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ స్పందించారు. జో బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధరణ విషయం తెలిసి తాను, మెలానియా చాలా బాధపడ్డామని డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. మరోవైపు బైడెన్‌కు క్యాన్సర్ అనే విషయం తనను కలచి వేసిందని కమలా హారిస్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# కాళేశ్వరాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

### కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరించిన కేంద్రమంత్రి దంపతులు



**కాళేశ్వరం, మే 19, ప్రభాతవార్త:** కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని బండి సంజయ్‌కుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యమిచ్చామని తెలి పారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాల న్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. సోమవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండి తుల వేద మంత్రో చ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్నిఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బిజెపి రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన ఓఎంసి కేసు నిందితులు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం రేపిన ఓబుళాపురం గనుల అక్రమ మైనింగ్ కేసులో సిబిఐ కోర్టులో దోషులుగా తేలి చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న నలుగురు నిందితులు తమకు విధించిన శిక్షను కొట్టివేయాలని సోమవారం నాడు హైకోర్టు ఆశ్రయించారు. ఈ మేరకు కర్నాటకకు చెందిన బిజెపి ఎంఎల్ఎ గాలి జనార్ధన్ రెడ్డి, ఆయన సోదరుడు గాలి శ్రీనివాస్ రెడ్డి, అలీ కాన్, నాటి గనుల శాఖ డైరక్టర్ రాజగోపాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమపై నమోదైన అభియోగాలకు సరైన ఆధారాలు లేకుం డానే సిబిఐ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధించిందని, ఇప్పటికే తామంతా మూడున్నర సంవత్సరాల పాటు జైల్లో వున్నందున తమకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని వారు కోరారు. గతం లో బెయిల్‌పై వున్న సమయంలో ఎలాంటి నిబంధనలను ఉల్లంఘించలేదని, ఇప్పుడు కూడా చట్ట పరిధిలోనే వుంటామని వారు తెలిపారు. నలుగురి పిటిషన్లను విచారణకు స్వీకరించిన హైకోర్టు దీనిపై విచారాణను వాయిదా వేసింది.

## గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదంపై ఎఫ్ఐఆర్ నమోదు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** గుల్జార్‌హౌజ్‌లో ఆదివారం ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదంపై చార్మినార్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయ్యి ంది. ఈ ఘటనపై ప్రహ్లాద్ మోది కుటుంబ సభ్యుడు ఉత్కర్ష్ మోది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆదివారం ఉదయం జరిగిన ఘటనపై ఉత్కర్ష్ మోడీ పోలీసులకు వివరించారు. ఉదయం 6.10 గంటల సమయంలో తన తండ్రి వినోద్ మోదికి అత్యవసరంగా గుల్జార్‌హౌజ్ వద్దకు రావాలని త మ కుటుంబ సభ్యుడు రాహుల్ ఫోన్ చేసినట్లు ఆయన తెలిపారు. కాల్ అందుకు న్న వెంటనే తాను, తన తండ్రి వినోద్ మోది, ఇతర కుటుంబ సభ్యులతో క లిసి గుల్జార్‌హౌజ్ కు వెళ్లామని ఆయన తెలిపారు. తాము ఘటనా స్థలికి వెళ్లే సరికి భవనం గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మొదటి, రెండవ అంతస్తులు మంటల్లో వు న్నాయని, ఈ సమయంలోనే పోలీసులతో పాటు ఫైర్ సర్వీస్ అధికారులు సహాయ చర్యలు చేబడుతున్నారని ఆయన తెలిపారు. సహాయ చర్యల్లో భాగంగా భ వనం గోడకు రంధ్రం చేసి, లోపలికి వెళ్లిన అధికారులు మంటల్లో చిక్కుకు న్న వారిని బయటకు తరలించి పలు ఆసుపత్రులకు తరలించారని ఆయన తెలిపారు. ఈ ప్రమాదంపై తమ కుటుంబ సభ్యులకు అనుమానం వుందని, దీనిపై క్షుణ్ణంగా విచారణ చేయాలని ఆయన పోలీసులను కోరారు. ఉత్కర్ష్ ఫిర్యాదు మేరకు చార్మినార్ పోలీసులు ఈ ఘటనపై విచారణ చేబట్టారు.

# గాజా మొత్తం స్వాధీనం చేసుకుంటాం..

### ఇజ్రాయెల్ ప్రధాని

### బెంజమిన్ నెతన్యాహు

**జెరూసలెం, మే 19:** గాజా మొత్తం తమ అధీనంలోకి తీసుకుంటామని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. ఇజ్రాయెల్ హమాస్ ఉద్రిక్తతలవేళ గాజాలో మరోసారి దాడుల తీవ్రతను పెంచిన క్రమంలోప్రధాని వ్యాఖ్యలు మరింత ఉత్కంఠను రేపాయి. దౌత్యకారణాలకు లోబడి గాజాలో కరువు నివారించాల్సి న అవసరాన్ని తాము గుర్తించామని మాపోరాటం తీవ్రస్థాయిలో ఉందని, మేం పురోగతిని సాధిస్తున్నామని, ఈ ప్రాంతం మొత్తం మా నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. వెనక్కి తగ్గేపరిస్థితిలేదని, విజయం కోసం మనల్ని అడ్డుకోలేరనే విధంగా కొనసాగాలని టెలిగ్రామ్ వేదికగా నెతన్యాహు విడియోపోస్టుచేసారు. ఇజ్రాయెల్ గాజాపై దాడుల తీవ్రతను పెంచింది. నిరాశ్రయులక ఆశ్రయం ఇస్తున్న నివాసాలు, శిబిరాలపై వైమానికదాడులు జరిపింది. ఖాన్‌యూనిస్‌లో 29మంది, ఉత్తరగాజాలో 48 మంది, జబాలియాలోని శరణార్థి శిబిరంలో 26గురు, మొత్తంగా 103 మంది మరణించినట్లు అక్కడి ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగింపునకు హమాస్ అంగీకరించకపోవడంవల్లనే దాడులు తీవ్రతరంచేసామని నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. ఖాన్‌యూనిస్ సమీపప్రాంతాలను ఖాళీచేయాలని ఇజ్రాయెల్ మిలిటరీ తాజా ఆదేశాలు ఇచ్చింది. ప్రమాదకరమైన పోరాట ప్రాంతాలని వివరించింది. యుద్ధం ఆగాలంటే



గాజానుంచి హమాస్ వైదొలగాలని, ఆయుధాలు అప్పగించాలని, ఆసంస్థ ఉగ్రవాదులంతా ఇతరదేశాలకు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ దోహా వేదికగా జరిగిన చర్చల్లో డిమాండ్‌చేసింది. అయితే ఇందుకు తాము సిద్ధంగా లేమని హమాస్‌నేతలు స్పష్టంచేయడంతో కాల్పులు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి.

# 25న డిఇఇసెట్ పరీక్ష

### 43,615 మంది దరఖాస్తు

### ఉదయం 10 నుంచి 12 వరకు తెలుగు మీడియం పరీక్ష

### మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు ఇంగ్లీష్, ఉర్దూ మీడియం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రెండేళ్ల డిఈడి కోర్సులో ప్రవేశానికి నిర్వహించే డిఈఈసెట్-2025 పరీక్ష ఈ నెల 25న నిర్వహించనున్నారు. డిఈఈ సెట్‌కి 43,615 మంది దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. తెలుగు మీడియంకి 19,900 దరఖాస్తులు రాగా.. ఇంగ్లీష్ మీడియంకి 22,051, ఉర్దూ మీడియంకి 1664 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. తెలుగు మీడియం పరీక్షను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు .. ఇంగ్లీష్, ఉర్దూ మీడియం పరీక్షను మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. గతంలో కంటే ఈసారి దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది డిఎస్‌సిని నిర్వహిస్తామని చెప్పడంతోపాటు.. గత ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్షను నిర్వహించి ఒకేసారి 11వేల ఉపాధ్యాయ పోస్టులతో డిఎస్‌సిని నిర్వహించింది. మరోసారి టెట్‌ను నిర్వహించడానికి దరఖాస్తులను స్వీకరించింది. ఈ సారి డిఎస్‌సి వేస్తే ఎస్‌జిటి పోస్టులే ఎక్కువగా ఉంటాయని భావిస్తున్న అభ్యర్థులు.. ఎస్‌జిటి పోస్టులకు డిఈడి చదివిన వారే అర్హులని సుప్రీంకోర్టు తీర్పునివ్వడంతో ఈసారి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

# తెలంగాణ ఆలయాల్లో బంగారం నిల్వలు 1,048 కేజీలు

### నంబర్ 1 స్థానంలో

### వేములవాడ రాజన్న ఆలయం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణలోని అన్ని ఆలయాల్లో 1,048 కేజీల బంగారం, 38,783 కేజీల వెండి ఉన్నట్లు ఎండోమెంట్ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా వేములవాడ రాజన్న ఆలయానికి 97 కిలోల బంగారం ఉండగా..ఆ తర్వాత స్థానాల్లో భద్రాచలం 67 కేజీలు, యాదగిరి గుట్ట 61 కేజీలు ఉన్నట్లు చెప్పారు. ఈ బంగారం ఆయా ఆలయాల పరిధిలోనే ఉంటుందన్నారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాలు యాదగిరిగుట్ట, భద్రచాలం, వేములవాడల్లో దేవాలయాల ఉండే బంగారం వివరాలను అధికారులు తెలిపారు. ప్రముఖ ఆలయాలతో పాటురాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో ఉన్న బంగారం వివరాలను తెలిపారు. వారు వెల్లడించిన వివరాలప్రకారం. రాష్ట్రంలోని అన్నింటిలో వేములవాడ రాజన్న ఆలయంలో ఎక్కువ బంగారం ఉందన్నారు. 97కిలోల బంగారంతో రాజన్న ఆలయం నెంబర్ వన్ స్థానంలో ఉండగా, రెండవ స్థానంలో భద్రాచలం రామయ్యకు 67 కిలోల బంగారం ఉండగా.. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామికి 61 కిలోల బంగారం ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో1,048 కేజీల బంగారం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

తెలంగాణలో మొత్తం704 ఆలయాలు ఉండగా ఆదాయాన్ని బట్టి ఆయా ఆలయాలను రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్‌జెసి), జిల్లా కమిషనర్ (డిసి), అసిస్టెంట్ కమిషనర్( ఏసి)లకుబాధ్యతలు అప్పగించింది. ఆర్‌జెసిలు ఉన్న ఆలయాలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేమువాలవాడ, భద్రాద్రి జిల్లాలోని భద్రాచలం, యాదాద్రి జిల్లాలో యాదగిరిగుట్ట ఆలయాలు ఉండగా, డిసి క్యాడర్‌లో కొండగట్టు ఆంజనేయస్వామి, కొమరవెల్లి మల్లికార్జునస్వామి, బాసర సరస్వతీ ఆలయం, సికింద్రాబాద్‌లోని గణేశ్ టెంపుల్స్ ఉన్నాయి. ఏసి క్యాడర్‌లో మరో 13 ఆలయాలు ఉన్నాయి. మిగిలిన టెంపుల్స్ 6(ఎ), (బి), (సి), (డి)క్యాటగిరి పరిధిలో ఉన్నాయి. ఈ మెత్తం ఆలయాల్లో 1,048 కేజీల బంగారం ఉన్నట్లు అధికారులు తెలిపారు. వెండి విషయాని కొస్తే.. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో కలిపి మొత్తంగా 38,783 కిలోల వెండి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. అందులోనూ రాజన్న ఆలయం వద్ద 4,930 కిలోలు, యాదగిరి గుట్ట ఆలయం వద్ద 2,312 కిలోలు, భద్రాచలం ఆలయం వద్ద 980 కిలోల వెండి ఉంది. డీసీ కేడర్‌లో ఉన్న 4 ఆలయాల్లో 3,331 కిలోలు ఉండగా. ఏసి క్యాడర్‌లో ఉన్న 13 ఆలయాల్లో 4,415 కిలోల వెండి నిల్వలు ఉన్నాయి.

6(ఏ), (బీ), (సీ), (డీ) కేటగిరీ పరిధిలో 22,811 కిలోల వెండి ఉంది. కాగా, భక్తులు కానుకల రూపంలో సమర్పించే బంగారాన్ని మాత్రమే ప్రభుత్వ అనుమతి మేరకు కరిగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. త్రిసభ్య కమిటీ ఆమోదం అనంతరం ఆలయాల అవసరం మేరకు బంగారం కరిగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఏ ఆలయానికి సంబంధించిన బంగారం ఆ ఆలయం పరిధిలోనే ఉంటుందంటున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
గద్వాల్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, జోగులాంబ గద్వాల్:: జిల్లా
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సవరణ సంక్షిప్త టెండర్ ప్రకటన
Tr. ప్రకటన E1/GDL/ENG/2025-26, తేది: 14.05.2025
క్ర.సం.01. నిట్ సం. E1/01-06/2025-26, పనుల సంఖ్య: 06. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 14.05.2025 ఉ.10.30గం. వద్ద. బ్రైస్ బిడ్ తెరచు తేది: 22.05.2025 సా.4.00గం. వద్ద. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును. మరియు ఏవైనా తదుపరి వివరాలకు ఫోన్ నం: 9849907791 సంప్రదించవచ్చును.
DIPR.NO. 2133-PP/CL/ADVT/1/2025-26 తేది:19.05.2025 సం/-.కమిషనర్, గద్వాల్ మునిసిపాలిటీ.

తెలంగాణ ప్రభుత్వము, దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ మైసమ్మ దేవత శివాలయ రామాలయ దేవస్థానము
మైసిగండి గ్రా॥ కడ్తాల మం, రంగారెడ్డి జిల్లా
బహిరంగ వేలము ప్రకటన తేది: 18.05.2025
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా! శ్రీ మైసమ్మ దేవత శివాలయ రామాలయ దేవస్థానము నందు 2025-2026 సంవత్సరమునకు అనగా తేది 01.07.2025 నుండి 30.06.2026 వరకు ఈ దిగువ కనబర్చిన (2) హక్కులకు లైసెన్సు బహిరంగ వేలము ద్వారా ఇచ్చుటకు తేది 03.06.2025 మంగళవారము ఉ.10.30ని.ల నుండి ఆలయ ఆవరణలో వేలము పాటలు నిర్వహించబడును. లైసెన్సు హక్కు కాలపరిమితి తేది: 01.07.2025 నుండి 30.06.2026 వరకు (సం॥).

| క్ర.సం. | వేలము వివరములు | ప్రక్రియ రుసుము | డిపాజిట్ |
|---|---|---|---|
| 1. | శక్తియ మొక్కుబడుల రశీదు రుసుము వసూలు చేసుకొను హక్కు | 5,000 | 5,00,000 |
| 2. | పూలు, పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు | 5,000 | 5,00,000 |

పైన చూపబడిన వేలము పాటలకు సంబంధించి ఇతర నియమ నిబంధనలను దేవాలయ కార్యాలయములో తెలుసుకొనగలరు. కరపత్రములో ఉన్న షరతులు వర్తించబడును. సెల్: 9989174398. ఇతర షరతులు, వివరములకు దేవస్థాన కార్యాలయములో సంప్రదించగలరు.
సం/-. శ్రీమతి ఆర్.లక్ష్మి శిరోళి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సం/-. శ్రీమతి స్నేహలత, కార్యనిర్వహణాధికారి.
DIPR.NO. 2126-PP/CL/ADVT/1/2025-26 తేది: 19.05.2025

నిందితుడైన ఒక వ్యక్తి యొక్క హాజరు కోరుతూ ప్రకటన
(సెక్షన్ 82 Cr.PC చూడండి)
ఇది ఇలా ఉండగా MD. షేక్ సజ్జద్ జిలానీ పేరిట నిందితుడైన వ్యక్తి R/o. M/s వీనస్ గ్లోబల్ ఎక్స్‌పోర్ట్ Co యొక్క ఆస్తి, ప్లాట్ నం.13, SBI కాలనీ, RD హన్మహాపేట్ మనోవికాస్‌నగర్, బోయిన్‌పల్లి, సికిందరాబాద్, తెలంగాణ, నేరం చేసాడని (లేదా చేసినట్లుగా అనుమానించబడ్డాడని) నేరం కేస్ Ct కేస్ నం. 3140/2021 U/s 138 NI చట్టం P.S.: మంగోల్‌పురి, ఢిల్లీ వద్ద ఆపై జారీ అయిన వారంట్ ఆఫ్ ఎరెస్ట్. సదరు నిందితుడు MD షేక్ సజ్జద్ జిలానీ దొరకలేదని తిరిగి వచ్చిందని నా ఎదుట ఫిర్యాదు చేయబడింది. మరియు ఇది ఇలా ఉండగా సదరు నిందితుడు MD షేక్ సజ్జద్ జిలానీ తప్పించుకు పారిపోయాడని (లేదా సదరు వారంట్ యొక్క సర్వీస్ తప్పించుకోవటానికి తనంతటగా దాక్కున్నాడని) నాకు సంతృప్తి కలిగేటట్టు చూపబడింది. సదరు నిందితుడైన వ్యక్తి MD షేక్ సజ్జద్ జిలానీ యొక్క కేస్ Ct కేస్ నం. 3140/2021 U/s 138 NI చట్టం యొక్క P.S.: మంగోల్‌పురి, ఢిల్లీ సదరు ఫిర్యాదుకు, సమాధానం ఇవ్వటానికి ఈ కోర్టు ఎదుట 28.07.2025న లేదా ముందు హాజరు కావలసి వున్నదని ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది.
ఉత్తర్వు చే
రీతికా జైన్
జుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్-05
నార్త్ వెస్ట్ కోర్ట్ నం. 105
రోహిణి కోర్ట్, ఢిల్లీ.
DP/6145/OD/2025

# లగ్జరీ హోటళ్లలో బస.. ఖరీదైన కార్లలో రాకపోకలు

### పలుమార్లు పాక్‌కు వెళ్లి ఐఎస్ఐ అధికారులతో భేటీలు

### దర్యాప్తులో వెలుగులోకి వస్తున్న యూట్యూబర్ జ్యోతి లీలలు

**న్యూఢిల్లీ, మే 19:** దాయాది దేశం పాకిస్థాన్‌కు గూఢచారిగా వ్యవహరించిందన్న ఆరోపణలపై అరెస్ట్ అయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో హారియాణా పోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఆమెను పాకిస్థాన్ ఐఎస్ఐ ఏజెంట్లు తమ అస్త్రంగా మలుచుకున్నట్లు పోలీసులు తేల్చారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆమె పాక్ రాయబార కార్యాలయంలో పనిచేసే అధికారితో సంప్రదింపులు జరిపినట్లు నిర్ధారించారు. ఈ మేరకు హిసార్ ఎస్పీ శశాంక్ కుమార్ సావర్ మాట్లాడుతూ జ్యోతి మల్హోత్రా సైనిక లేదా రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వారితో పంచుకుందని ప్రస్తుత దశలో చెప్పలేమన్నారు. కానీ, పాక్ నిఘా వర్గాలతో ఐఎస్ఐతో ఆమె నేరుగా సంప్రదింపులు జరిపారని చెప్పారు. వాళ్లు ఆమెను ఓ అస్త్రంగా చేసుకున్నారని కచ్చితంగా చెప్పగలమన్నారు. జ్యోతి ఇతర యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్స ర్లతో కూడా టచ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వాళ్లు కూడా పీఐవోలతో సంప్రదింపులు జరుపుతు న్నారని అన్నారు. ఇది కూడా ఓ రకమైన యుద్ధమేనని తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లను నియమించు కుంటూ వారి ప్రయత్నాలను అమలు చేస్తారని అన్నారు. జ్యోతి మల్హోత్రా పాకిస్థాన్‌లో పలుమార్లు పర్యటించిందని, ఓసారి చైనాకూ వెళ్లి వచ్చిందన్నారు. ఇటీవల బహిష్కరణకు గురైన పాకిస్థాన్ అధికారి డానిష్‌తో కూడా ఆమె టచ్‌లో ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఆర్థిక లావాదేవీలు, ప్రయాణ వివరాలు విశ్లేషిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆమె రాబడికి మించిన స్థాయిలో ఖర్చులచేసారని, ఖరీదైన రెస్టారెంట్లు, లగ్జరీ హోటళ్లలోనే బసచేసినట్లు తేలింది. చైనా పర్యటనల్లో కూడా ఆమె ఖరీదైన కార్లలోప్రయాణించినట్లు గుర్తించారు. ఆమె ల్యాప్‌టాప్ సహా ఎలక్ట్రానిక్ పరికరాలపై ఫోరెన్సిక్ విశ్లేషణ చేస్తున్నారు. ఏం సమాచారం పంచుకుందనే విషయం అప్పుడు స్పష్టమవుతుందని పేర్కొన్నారు. గతంలో పూరీకి చెందిన మరో యూట్యూబర్‌తో జ్యోతికి ఉన్న సంబంధంపై ఒడిశా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సెప్టెంబర్‌లో పూరీ సందర్శించారని, అక్కడ మరో మహిళా యూట్యూబర్‌ను కలిసినట్లు గుర్తించామని ఒడిశా లోని పూరీ ఎస్పీ వినీత్ అగర్వాల్ వెల్లడించారు. పూరీకి చెందిన సదరు యూట్యూ బర్ ఇటీవల పాకిస్థాన్‌లోని కర్తార్‌పుర్ సాహిబ్ గురుద్వారాను సందర్శించారని తేలింది. అయితే ప్రియాంక సేనాపతి అనే ఈ యూట్యూబర్ జ్యోతి తనకు కేవలం స్నేహితురాలు మాత్రమేనని యూట్యూబ్ ద్వారానే పరిచయమన్నారు. ఇదిలా ఉంటే జ్యోతి తండ్రి హ్యారిస్ మల్హోత్రా మాట్లాడుతూ యూ ట్యూబ్ విడియోల కోసం పాకిస్థాన్ వెళ్లిందన్నారు. అందుకు అవసరమైన అనుమతులు తీసుకున్నదని చెప్పిన ఆయన స్వాధీనం చేసుకున్న తమ ఫోన్లు ఇవ్వాలన్నారు. పాక్ అధికారుల పేర్లను హిందూ పేర్లతో ఫోన్‌బుక్‌లో సేవ్‌చేసినటు కూడా హర్యానా పోలీసులు తెలుసుకున్నారు. వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సాయంతోనే ఆమె సంప్రదింపులు జరిపింది. అన్నింటి కంటే ముఖ్యంగా పహల్గాంవ్‌లో జరిగిన దాడికి ముందే ఆమె ఆప్రాంతంలో పర్యటించి విడియోలు చేసిందని, ఆవిడియోలు వైరల్ అయిన తర్వాతనే పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులు జరిగాయని పోలీసులు ధ్రువీకరించారు.



అత్యంత శ్రేష్ఠత యొక్క పునాదిపై
భవిష్యత్‌ను అద్భుతంగా నిర్మించుకోండి
C-DAC నోయిడా వద్ద ప్రోగ్రామ్‌లు ఆఫర్ చేయబడుతున్నాయి
MCA | MBA | M.Tech (AI & DS) | M.Tech (VLSI Design)
మరింత సమాచారానికి దర్శించండి www.ipu.ac.in
AICTEచే అనుమతి పొందింది
GGSIPUతో అనుబంధం
ఎలక్ట్రానిక్స్ & ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ
మమ్మల్ని సంప్రదించండి
అకడమిక్ బ్లాక్, B-30, ఇనిస్టిట్యూషన్ ఏరియా
సెక్టార్-62, నోయిడా-201307, UP, ఇండియా
సంప్రదించండి :-
డా. కల్పనా జోహరీ : 9810237002
డా. క్రితి సరోహా : 9810702461
శ్రీ సంజయ్ ఓఝా : 981963250
ఇ-మెయిల్ : acad-admin-noida@cdac.in
CBC 06130/15/0001/2526



వార్త

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మస్థైర్యంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.

-మహాత్మాగాంధీ

# మాటలతో ధరలు తగ్గవు!

పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్న పాలకుల తీరును చూసి సామాన్యులు సైత్యం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అధికారంలో అటు కేంద్రంలో కానీ, ఇటు రాష్ట్రాల్లో కానీ ఏ పార్టీ ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తా మని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివా జుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్య లు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వ మన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడిన సందర్భాలున్నాయి. రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయా ల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరుపెద్దలు అక్రమ వ్యాపా రులతో మమేకం కావడమే. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో రాజకీయ నాయకులకు అవినాభావ సందర్భాలు ఏర్పడుతున్నాయి. మొత్తం ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా ఇవన్నీ తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమ వ్యాపారుల్లో పెరిగిపో యింది. ధరలు పెరగడానికి కారణాల్లో ఇదొకటి. ద్రవ్యో ల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, జిఎస్టీ విధానం అన్ని కలిపి సామాన్యులు అందుకోలేనంతపైకి ధరలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క సరుకులు రహస్యంగా నిల్వ చేసి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా పెంచ డం పరిపాటిగా వస్తున్నది. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్న ప్పుడు ధరలు పెరగడం అటుంచి తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులు అందరూ తమ సరుకులనుఅమ్ముకున్న తర్వాత ధరలను పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరత ఎంతగా సృష్టించగలిగితే అంతగా ధరలు పెంచు కోగలుగుతున్నారు. బియ్యం, నూనెలతోపాటు, ఉప్పు, పప్పు ఒకటేమిటి ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులన్నీ పెరిగిపోతున్నాయి. ఈరోజు ఉన్న ధర రేపు ఉండడం లేదు. కూరగాయల పరిస్థితి మరింత దారుణం గా ఉన్నది. దేశవ్యాప్తంగా చూసినా కూరగాయల సాగు తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. కూరగాయాలను ఉద్యా నం పంటల జాబితాలో చేర్చారు. అనేక రాష్ట్రాల్లో ఉద్యా నశాఖకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. వ్యవసాయశాఖకు తొంభై శాతం నిధు లిస్తూ కూరగాయలను విస్మరిస్తున్నారు. ఈ పంటలు సాగు చేసే రైతులకు కనీసం విత్తనాల ధరల్లో రాయితీ కోసం ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయడంలో కూడా శ్రద్ధ తీసుకోవడం లేదు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవివై) పథకం కింద కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది. ఇవి రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలంటే నలభై శాతం వాటా నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. ఆ నిధులు ఇవ్వలేక తెలుగు రాష్ట్రాల్లో ఆ పథకం కింద విత్త నాలకు రాయితీ ఇవ్వడానికి మంగళం పాడారు. ఇక దేశం లోని అనేక ప్రధాన నగరాలకు, పట్టణాలకు చివరకు మండల కేంద్రాలకు కూడా చుట్టూ కిలో మీటర్లలో ఉన్న భూములు స్థిరాస్థి ప్లాట్లుగా మారి బీడ్లు పడ్డాయి. దీంతో కూరగాయలు పండించేందుకు దూరంగా ఉన్న భూము ల్లోకి పోవాల్సి వస్తున్నది. డీజిల్, పెట్రోలు, హమాలీ, మార్కెట్ రుసుములు, కమిషన్‌లు చేరి కూరగాయల ధర లను మండిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వినియోగానికి, ఉత్పత్తికి వ్యత్యాసం పెరిగిపోతున్నది. అందుకే కూరగా యల ధరలను అదుపు చేసేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. వీటిని నియంత్రించేం దుకు గతంలో ఏర్పాటు చేసిన రైతుబజార్లు కూడా దళా రుల ఆధీనంలోకి పోయాయి. మొత్తంమీద అటు కూరగా యాలు, ఇటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందువల్ల ఉన్నడబ్బును ఎలా ఖర్చు పెట్టుకోవాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఉండకపోవచ్చు. కానీ రెక్కాడితేకానీ డొక్కాడని నిరుపేద లు, మధ్యతరగతి వర్గాలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వీటన్నింటికితోడు మార్కెట్ మాయాజాలంతో ధరలు అదుపు తప్పుతున్నాయి. వ్యాపారులు లాభాల కోసమే ఈ వ్యాపారం చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజం. అలా వారు వ్యవహారించడాన్ని తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాదిరూపాయలు జీతభత్యాల రూపేణ ప్రజా ధనాన్ని తీసుకుంటున్న అధికారగణం ఏం చేస్తున్నది? ధరలు అదుపు తప్పుతున్నప్పుడు ప్రభుత్వ జోక్యం చేసు కొని ఇతరప్రాంతాల నుంచి సరుకులు తెప్పించి వినియో గదారులకు అందుబాటులోకి తెచ్చి ధరలు నియం త్రించే ప్రయత్నాలు జరిగేవి. ఇప్పుడు అలాంటివేవీ ఉండడం లేదు. అంతేకాదు గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ధరలు ఒక్కసారిగా ఆకా శాన్ని అంటితే రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో దాడులు నిర్వహించారు. కోట్లాది రూపాయల విలువైన అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అవన్నీ మార్కె ట్లోకి రావడంతో ధరలు దిగివచ్చాయి. పాలకులు ఇప్ప టికైనా శ్రద్ధతీసుకోవాలి. ఇలానే నిర్లక్ష్యంచేస్తే ఎన్నిసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా, ఉద్యోగులకు జీతభత్యాలు ఏ రీతిలో పెంచినా ఆశించిన ఫలితాలు రావు.

ఎవరిని ప్రశ్నిస్తున్నాం అన్నది గొప్ప విషయం కాదు. ఎవర్ని నిందిస్తున్నాం అనేదే బాధాకరమైన విషయం.



విలియం ఆస్లర్

ప్రతి వ్యక్తి తన కోర్కెలు, అనుభూతులు నిష్పత్తిని బట్టి బీదవారుగాని, ధనవంతులు గాని అవుతారు.




జాన్సన్

# విద్యుత్ ఒప్పందంతో ప్రజలపై పెనుభారం!

**కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ నుంచి యూనిట్ 2.49 రూపాయలకు కొనుగోలు చేసేందుకు వై సీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే తీవ్రంగా వ్యతిరేకించిన టిడిపి నేడు యాక్సిస్ సంస్థతో 4.60 రూపాయలకు ఎలా ఒప్పందం చేసుకుంది. బహిరంగ మార్కెట్లో అంత కన్నా తక్కువ ధరకే వస్తుంది గదా! యాక్సిస్ సంస్థతో ఒప్పందం ఫలితంగా విద్యుత్ రేట్లు పెరిగి ప్రజలపైన 15 వేల కోట్ల రూపాయల దాకా భారం పడుతుంది. ఇప్పటికే ట్రూ అప్ చార్జీల పేరుతో 14వేల కోట్లకు పైగా కూటమి ప్రభుత్వం ప్రజలపై చార్జీల భారం మోపింది. పాలకులకు ప్రైవేట్ విద్యుత్ సంస్థల ప్రయోజనాలు తప్పప్రజల ప్రయోజనాలు పట్టడం లేదు. ప్రైవేట్ సంస్థలతో కుదుర్చుకున్న అన్ని విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసుకోవాలని, ప్రభుత్వ రంగంలోనే పూర్తిగా విద్యుత్ ఉత్పత్తి జరగాలని, థర్మల్ విద్యుత్ సంస్థలకు అవసరం మేరకు బొగ్గుసప్లయ్ చేయాలని, బకాయిలు చెల్లించాలని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని రాష్ట్ర ప్రజలు ఉద్యమించాలి.**

బొల్లిముంత సాంబశివరావు

చంద్రబాబు గారి నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం ప్రైవేట్ విధానాలతో ముందుకుపోతున్నది. పోర్టులను, మెడికల్ కాలేజీలను, విద్య, వైద్యం మొదలైన వాటిని ప్రైవేట్ పరం చేయనుంది. తాజాగా నిత్యం అవస రంగా ఉన్న కరెంట్‌ను కూడా ప్రైవేట్ సంస్థల చేతుల్లో పెడుతున్నది. అందులో భాగమే యాక్సిస్ రెన్యూవబుల్ ఎనర్జీ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్‌తో విద్యుత్ కొనుగోళ్ల గురించి చేసుకున్న ఒప్పందం. 400 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను నిర్మించి, వాటి నుంచి ఏపీ ఎస్పీడీ సీఎల్ 25 సంవత్సరాల పాటు యూనిట్‌కు 4.60 రూపా యల చెల్లించి కొనుగోలు చేసేందుకు అంగీకారం తెలిపింది. ధర తగ్గించేందుకు వీలులేకుండా ఒప్పందంలో 'సిలింగ్' షరతు విధించారు. ఇంతకు ముందు కూడా యాక్సిస్ సంస్థ 5 వేల మెగావాట్ల సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టు లను ఏర్పాటు చేసుకునేందుకు 2018లో టిడిపి ప్రభుత్వం తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా 400 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు 2019 జనవరి 23న విద్యుత్ సంస్థలు అనుమతించాయి. దీన్ని గమనిస్తే యాక్సిస్‌తో చంద్రబాబు అనుబంధం ఏమిటో తెలుస్తుంది. 2014-18 మధ్య టిడిపి పాలనలోనే ఎస్పీ డీసీఎల్ పరిధిలో 464 మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగో లుకు 15 కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. దానిప్రకారం మొదటి ఏడాది యూనిట్‌కు 5.98 రూపాయల చొప్పున చెల్లించాలి. రెండవ ఏడాది నుంచి ఏటా 3శాతం పెంపుతో పదో సంవత్సరం దాకా కొనుగోలు వ్యయం పెరుగుతుంది. ఫలితంగా పదో ఏడాది నాటికి యూనిట్‌కి 7 రూపాయల పైగా చెల్లించాలి. రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ యూనిట్ 4.20 రూపాయలకే అందుబాటులో ఉన్నా 7 రూపాయల కు ప్రైవేట్ సంస్థల నుంచి కొనేందుకు టిడిపి ప్రభుత్వం ఎలా ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైయింది. 2019 సాధారణ ఎన్నికల్లో అధి కారంలోకి వచ్చిన వైయస్‌ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం లోని పీపీఏల సమీక్షతో పాటు 2019 ఎప్రిల్ 1 ముందు కుదిరిన ఒప్పందాల మేరకు ఇంకా మొదలు కాని పనులను రద్దు చేయాలని ఆదేశించింది. కొత్తగా కేంద్ర ప్రభుత్వ సంస్థ 'సెకీ' తో యూనిట్ 2.49 రూపాయల చొప్పున కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందా న్ని టిడిపి వ్యతిరేకించింది. యాక్సిస్ సంస్థ నుంచి తొలుత 400 మెగావాట్లకు తర్వాత మరో 774.9 మెగావాట్ల కు ఒప్పందాలు కుదుర్చుకునేలా దస్త్రాన్ని ఏపీఈఆర్‌సీఆమోదం కోసం అధికారులు పంపారు. ఆ పీపీఏల ద్వారా యూనిట్ ధర 4.28 రూపాయల చొప్పున ఖరారు చేయాలని డెవల పర్ సంస్థ విద్యుత్ నియంత్రణ మండలిని కోరింది. ప్రస్తు తం బహిరంగ మార్కెట్లో హైబ్రిడ్ ప్రాజెక్టుల నుంచి వచ్చే విద్యుత్ యూనిట్ 2.90 రూపాయలకు దొరుకుతుంది. అలాంటప్పుడు 4.28 రూపాయలకు ఎందుకు కొనుగోలు చేయాలి. ఈ లెక్కన ప్రతి సంవత్సరం 193.2 కోట్ల




రూపాయల అదనపు భారం ప్రజలపై పడుతుంది. గత ప్రభుత్వంలో 11.11.2022న యాక్సిస్ సంస్థ నుంచి యూనిట్ 3.50 రూపాయల చొప్పున పీపీ ఏల కొనుగోలు ఆమోదం కోసం ఏపీఈఆర్‌సీ అనుమతి కోసం డిస్కం పంపింది. ఆ పీపీఏలను ఎలా సమర్ధించుకుంటారో వివరణ ఇవ్వాలంటూ డ్రాఫ్ట్ పీపీఏలను విద్యుత్ నియంత్రణ మండ లి డిస్కంకి తిప్పిపంపింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని చంద్ర బాబు నాయకత్వాన ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ చట్టం 2003 సెక్షన్ 108 ప్రకారం యాక్సిస్ సంస్థతో పీ పీఏలను ఆమోదించాలంటూ 2492024న ఏపీఈఆర్ సీ కి లేక వ్రాసి, దీన్ని తిరస్కరించటానికి వీలు లేదని, ఒక వేల తిరస్కరిస్తే చట్టం ప్రకారం ముందుకు పోతుందని బెదిరింపు ధోరణి ప్రదర్శించింది. ఆ అవసరం ఎందుకు ఏర్పడిందో తెలియదు. వైసీపీ ప్రభుత్వం పంపిన పీపీఏ ప్రతిపాదనలు తిప్పి పంపిన ఏపీఈఆర్ సీ యాక్సిస్ సంస్థ తో చంద్రబాబు ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ కొను గోలు ఒప్పందంపై ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్‌పిడిసిఎల్) దాఖలు చేసిన పిటిషన్ ను మాత్రం ఆమోదించింది. యాక్సిస్‌తో ఖచ్చితంగా పీపీ ఏలు కుదుర్చుకోవాలంటూ విద్యుత్ సంస్థలను అప్పిలేట్ ట్రైబ్యునల్ ఆదేశించలేదు. కాని ఆ సంస్థతో పీపీఏలు కుదు ర్చుకోవటానికి విద్యుత్ సంస్థలు ముందుకు వచ్చాయి. అధి కారులు కూడా ఆ సంస్థ నుంచి విద్యుత్ తీసుకోవటంచాలా చౌకనే రీతిలో వివరణ ఇవ్వటం ద్వారా పీపీఏలకు మద్దతు పలికారు. చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ అధికారుల మద్ద తుతో యాక్సిస్ సంస్థకు చెందిన సౌర, పవన ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఒప్పందాలు కుదుర్చుకోవటానికి సిద్ధమ య్యాయి. ఇప్పటికే వాటి ప్రతిపాదనలను ఏపీఈఆర్ సీకి చేరాయి. విద్యుత్ యూనిట్ టారిఫ్ ఎంత ఉండాలో కూడా యాక్సిస్ సంస్థ ప్రతిపాదించింది. దాన్ని ఆంధ్రప్రదేశ్ పవర్ కో ఆర్డినేషన్ కమిటీ ( ఎపీపీ సీ సీ) ఏపీఈఆర్‌సి ఆమోదం కోసం పంపింది. దీన్ని గమనిస్తే కూటమి ప్రభుత్వ విద్యుత్ ఒప్పందం ద్వారా యాక్సిస్ సంస్థ ఎంత ప్రయోజనం పొం దుతుందో తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ నుంచి యూనిట్ 2.49 రూపాయలకు కొనుగోలు చేసేందుకు వై సీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే తీవ్రంగా వ్యతిరేకిం చిన టిడిపి నేడు యాక్సిస్ సంస్థతో 4.60 రూపాయలకు ఎలా ఒప్పందం చేసుకుంది. బహిరంగ మార్కెట్లో అంత కన్నా తక్కువ ధరకే వస్తుంది గదా! యాక్సిస్ సంస్థతో ఒప్పందం ఫలితంగా విద్యుత్ రేట్లు పెరిగి ప్రజలపైన 15 వేల కోట్ల రూపాయల దాకా భారం పడుతుంది. ఇప్పటికే ట్రూ అప్ చార్జీల పేరుతో 14వేల కోట్లకు పైగా కూటమి ప్రభుత్వం ప్రజలపై చార్జీల భారం మోపింది. పాలకులకు ప్రైవేట్ విద్యుత్ సంస్థల ప్రయోజనాలు తప్పప్రజల ప్రయో జనాలు పట్టడం లేదు. ప్రైవేట్ సంస్థలతో కుదుర్చుకున్న అన్ని విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసుకోవాలని, ప్రభుత్వ రంగంలోనే పూర్తిగా విద్యుత్ ఉత్పత్తి జరగాలని, థర్మల్ విద్యుత్ సంస్థలకు అవసరం మేరకు బొగ్గుసప్లయ్ చేయా లని, బకాయిలు చెల్లించాలని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు

# పర్యావరణంపై భానుడి ప్రతాపం

డాక్టర్ మోటె చిరంజీవి

భూమిపై రోజు రోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నా యి. మన దేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణం లో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యా వరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు, అవి ఏర్ప రచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పని చేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీకూడా పర్యావరణం పై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్ ఓ జోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షి ంచడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. వేడి, పొడి కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ వేడెక్కడం వల్ల బ్లీచ్డ్ పగడాలు, తుఫానులు సముద్రమట్టం పెరుగుదల కారణంగా, తీర ప్రాంత వర దలు ఎడారి కరణ కారణంగా వాతావరణంలో మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల, అలాగే సముద్ర ఉష్ణోగ్ర తలు ఎక్కువ లోతులలో పెరగడం, తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పీహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్క డం, మంచు పలకలు ద్రవీకరణ చెందడం, ఇవన్నీ కూడా పర్యావరణ మార్పుల వల్ల వస్తున్నాయి. రానున్న రోజులలో మన దేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బంది పడుతుందని వాతావరణ మార్పులపై అంతర ప్రభుత్వాల సంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విష యాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారతదేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి, పెద్దసంఖ్యలో మరణాలు సంభవిస్తా యని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో



ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకా శం ఉంది. 1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020మధ్యకాలంలో 600రోజులు తీవ్ర వడగాల్పు లు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు విచీ వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవా ల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువులో పెంచే చేపల పెంప కంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెం టు బిల్లుకూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశంవుంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షి ంచడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహా నికి అనేక వాహనాలు వాడడం, ఏసీ రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల, మొబైల్‌వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమై భూమిపై కార్బన్ డయా క్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై, ఓజోన్ పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగు తాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించి, క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసి

# ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి ఏది?

డి. మోహన రావు

మన దేశ ఆర్థికవ్యవస్థ ఎలా నడుస్తోంది? దాని గుండె చప్పుడు ఎలాఉంది? ఈ కీలక ప్రశ్నలకు సమాధానం వెతకడానికి మనకు అనేక సూచికలు ఉన్నప్పటికీ, వాటిలో ఒకటి చాలా ప్రత్యేకమైనది. అదే కొనుగోలు నిర్వా హకుల సూచీ లేదా పిఎంఐ. ఇది కేవలం అంకెలు కాదు, మన ఆర్థిక వ్యవస్థలోని తయారీ, సేవల రంగాలలో రోజు వారీగా పనిచేసే వ్యక్తుల అనుభవాల నుంచి పుట్టిన ఒక కీలక సంకేతం. వ్యాపార కార్యకలాపాలు, భవిష్యత్తుపై వారి ఆశలు ఎలా ఉన్నాయో ఇది మనకు ముందుగానే చెబుతుంది. ఇటీవలి కాలంలో ఈ సూచీ చెబుతున్న కథ భారత ఆర్థిక గమనంపై ఆసక్తికరమైన చర్చలకు తావిస్తోం ది. అసలు ఈ కొనుగోలు నిర్వాహకుల సూచీ అంటే ఏమిటి? దీన్ని అర్థం చేసుకోవడం చాలా సులువు. వ్యాపార సంస్థల్లో కొనుగోళ్లు చేసే నిర్వాహకులు ఉంటారు కదా, వారే ఈ సూచీ వెనుక ఉన్నారు. వారిని ప్రతినెలా సర్వే చేసి, కొత్త ఆర్డర్లు ఎలా వస్తున్నాయి, ఉత్పత్తి పెరుగుతోందా, ఉద్యోగులను కొత్తగా తీసుకుంటున్నారా, ముడిసరుకుల సరఫరా వేగంగా ఉందా లేదా వంటి విషయాలపై వారి అభిప్రాయాలు తీసుకుంటారు. ఈ అభిప్రాయాల ఆధారంగా 0నుంచి 100 మధ్య ఒక అంకెను లెక్కిస్తారు. ఈ అంకెలో '50' అనేది చాలా ముఖ్యమైన స్థాయి. సూచీ అంకె 50 వద్ద ఉందంటే, గత నెలకు, ఇప్పటికీ వ్యాపార పరిస్థితుల్లో పెద్దగా మార్పు లేదని అర్థం. అంతా స్థిరంగా ఉంది అను కోవచ్చు. ఒకవేళసూచీ 50కంటే ఎక్కువగా ఉంటే, అప్పుడు కథ వేరేలా ఉంటుంది. వ్యాపార కార్యకలాపాలు పుంజుకుం టున్నాయని, ఆర్థికవ్యవస్థ వృద్ధి పథంలో వేగంగా పయని స్తోందని ఇది చెబుతుంది. ఇది చాలా మంచి వార్త. కానీ సూచీ 50కంటే తక్కువగా ఉంటే, అప్పుడు కొంచెం ఆందో ళన చెందాలి. వ్యాపారాలు మందగిస్తున్నాయని, ఆర్థిక కార్య కలాపాలు నెమ్మదిస్తున్నాయని ఇది సూచిస్తుంది. ఇది ఆర్థిక వ్యవస్థకు ఒక హెచ్చరిక లాంటిది. దీని గొప్పతనం ఏమి టంటే స్థూల దేశీయోత్పత్తి , పారిశ్రామిక ఉత్పత్తి, నిరు ద్యోగ గణాంకాలు వంటి అధికారిక వివరాలు వెలువడటా నికి చాలా ముందే, నెల ప్రారంభంలోనే ఈ సూచీ అందు బాటులోకి వస్తుంది. అందుకే దీన్ని 'ముందస్తు ఆర్థిక సూచిక' అంటారు. మార్కెట్లో ఏం జరగబోతోందో ముందు గానే పసిగట్టడానికి ఇది ఆర్థికవేత్తలకు, విధాన నిర్ణేతలకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఈ సమాచారం ఆధారంగానే ప్రభుత్వాలు సరైన సమయంలో నిర్ణయాలు తీసుకోవడానికి, వ్యాపారాలు తమ ప్రణాళికలు మార్చుకోవడానికి, పెట్టుబడిదారులు జాగ్రత్త పడటానికి అవకాశం లభిస్తుంది. కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు వంటి ద్రవ్య విధానాలను నిర్ణయించేటప్పుడు కూడా ఈ సూచీని ఒక ముఖ్యమైన సూచనగా తీసుకుంటాయి. ఈ సూచీలో ప్రధానంగా రెండు రకాలుంటాయి. వస్తువులు తయారు చేసే పరిశ్రమల కోసం 'తయారీ రంగ సూచీ', బ్యాంకింగ్, వైద్యం, ఐటీ వంటి సేవలందించే సంస్థల కోసం 'సేవల రంగ సూచీ'. ఈ రెండింటినీ కలిపి మొత్తం ఆర్థిక వ్యవస్థ స్థితిని తెలిపే 'సంయుక్త సూచీ' కూడా ఉంటుంది. ఈ



సూచీ కూడా ఒక మనిషిలాగే పరిమితులు కలిగి ఉం టుంది. ఇది కొందరు కొనుగోలు నిర్వాహకుల అభిప్రాయాల ఆధారంగా తయారవుతుంది కాబట్టి, కొన్నిసార్లు మొత్తం రంగాన్ని లేదా దేశ ఆర్థికవ్యవస్థను పూర్తిగా ప్రతిబింబిం చకపోవచ్చు. వారి వ్యక్తిగత అనుభవాలు, మార్కెట్ సెంటి మెంట్ ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. నెలవారీగా వచ్చే ఈ అంకెలు సరఫరా సమస్యలు వంటి తాత్కాలిక కారణాల వల్ల కూడా మారవచ్చు. అన్నిటినీ మించి, ఇది కేవలం తయారీ, సేవల రంగాల గురించే చెబుతుంది కానీ వ్యవసాయం, నిర్మాణం వంటి ఇతర ముఖ్యమైన రంగాల ను పెద్దగా పట్టించుకోదు. అందుకే, పిఎంఐ కేవలం ఒక కోణాన్ని మాత్రమే చూపిస్తుందని గుర్తుంచుకొని, దాన్ని ఇతర ఆర్థిక గణాంకాలతో పోల్చి చూస్తేనే మన ఆర్థిక వ్యవస్థ పూర్తి చిత్రాన్ని అర్థంచేసుకోగలం. ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు ఈ సూచీలను సిద్ధంచేస్తున్నాయి. భారత దేశంలో, ఎస్‌పి గ్లోబల్ అనే అంతర్జాతీయ సంస్థ సేకరిం చిన సమాచారం ఆధారంగా హెచ్ఎస్బిసి ఇండియా అనే సంస్థ దీన్ని లెక్కిస్తుంది. సుమారు 400 తయారీ సంస్థ లు, 400 సేవాసంస్థల నుంచి వీరు వివరాలు తీసుకుంటా రు. భారత ప్రభుత్వం కూడా ఈ సూచీని చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తుంది. ఆర్థిక సర్వే వంటి అధికారిక నివేదికల్లో కూడా దీని ప్రస్తావన ఉంటుంది. ఇక తాజాగా మన దేశంలో ఈ సూచీ చెబుతున్న కథ ఆశాజనకంగా ఉంది. ఏప్రిల్ 2025 నాటికి వెలువడిన గణాంకాలు మన ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని బలంగా సూచిస్తున్నాయి. తయారీ రంగ సూచీ గత పది నెలల్లో ఎప్పుడూ లేనంత ఎక్కువగా నమోదైంది. సేవల రంగ సూచీ కూడా మంచి స్థాయిలో ఉంది. ఈ రెండింటినీ కలిపిన సంయుక్త సూచీ అయితే గత ఎనిమిది నెలల్లో అత్యధికం. ఈ అంకెలు చూ స్తుంటే, దేశీయంగా, విదేశాలలోనూ మన వస్తువులు, సేవల పట్ల ఆసక్తి, డిమాండ్ పెరుగుతున్నాయని, వ్యాపారవర్గాల్లో భవిష్యత్తుపై విశ్వాసం బలంగా ఉందని అర్థమవుతోంది. ఇదంతా ఆర్థికవ్యవస్థకు మంచి పరిణామమే. ఈ అద్భుత మైన అంకెల తెర వెనుక కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. అలాగే, పెట్టుబడి వస్తువులు వంటి కొన్ని ప్రత్యేక రంగాల్లో వృద్ధి ఇంకా పుంజుకోవాలి. ఎగుమతులు కూడా దేశీయ డిమాండ్ స్థాయికి చేరుకోవాలి. ఎక్కడ లోపాలున్నాయో గుర్తించి, ప్రభుత్వం ఆయా రంగాలపై ప్రత్యేక దృష్టి సారిం చాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ అంచనాలు కూడా మన ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉంటుందని చెబుతున్నాయి. అంతర్జాతీయ సంస్థలు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాలపై పెడుతున్న పెట్టుబడులు ఈ వృద్ధికి బలం చేకూర్చగలవు. కానీ కేవలం అంకెల్లో వృద్ధివస్తే సరిపోదు కదా. అది సామా న్యుడి జీవితంలో ప్రతిబింబించాలి. నిరుద్యోగం, ఆదాయ అసమానతలు, పేదరికం, ద్రవ్యోల్బణం వంటి అనేకసవాళ్లు ఇంకా మన ముందున్నాయి. వీటిని అధిగమించాలంటే ఉద్యోగాలు సృష్టించే రంగాలపై పెట్టుబడి, యువతకు నైపుణ్య శిక్షణ, మౌలిక వసతుల కల్పన వంటి వాటిపై మరింతగా దృష్టి పెట్టాలి. పథకాలను ప్రకటించడమే కాదు, వాటిని సమర్థవంతంగా అమలు చేయడం చాలా ముఖ్యం. మొత్తం మీద, కొనుగోలు నిర్వాహకుల సూచీ అనేది ఒక ముఖ్యమైన దిక్సూచి లాంటిది. అది మన ఆర్థిక వ్యవస్థ ప్రయాణాన్ని ముందుగానే సూచిస్తుంది. ఇప్పుడు వస్తున్న ఆశాజనకమైన సంకేతాలను సరైన చర్యలతో మరింత బలో పేతం చేసి, ముందున్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటేనే స్థిరమైన, అందరికీ ప్రయోజనం కలిగించే వృద్ధిని సాధించ గలం. కేవలం ఈ ఒక్క సూచీనే కాకుండా, అన్ని ఆర్థిక వివరాలను కలిపి చూస్తేనే మన ఆర్థిక వ్యవస్థ పూర్తి చిత్రాన్ని స్పష్టంగా అర్థం చేసుకోగలం. ●

# ప్రజావాక్కు



## ఎవరు అధికులు?

గవర్నర్, రాష్ట్రపతికి బిల్లుల ఆమోదం విషయంలో విశేష అధికారాలుంటాయి. ఇవి రాజ్యాంగ పరంగా వచ్చినవి. అలాంటప్పుడు సుప్రీంకోర్టు కాలపరిమితిని ఎలా విధి స్తుందని రాష్ట్రపతి సుప్రీం కోర్టును వివరణ యివ్వమని సుదీర్ఘప్రశ్నావళికి సంధించడం జరిగింది. రాజ్యాంగాన్ని పరిపూర్ణంగా ఈమూల నుంచి ఆమూలకు ఎవరికి నాలు కల మీద నాట్యం చేయవు. ఒక్క ప్రధానమైన విషయం మాత్రం ఏమిటంటే ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ తీర్పు. వారికి న్యాయం చేయడం కోసం అవసరమయితే రాజ్యాంగాన్ని సవరణ చేయవచ్చు. అందుచేత సుప్రీం ఇటువంటి తీర్పునుఇవ్వవలసి వచ్చిందేమో. ఇక్కడ ఎవరు అధికులుఎవరుకారు అనేచర్చ జరగడం మంచిది కాదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రోడ్లపై వ్యర్థ పదార్థాలు

గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలు వాహనా లతో ప్రయాణించే రోడ్లపై గృహనిర్మాణానికి సంబంధించిన మెటీరియల్‌ను నెలలు, సంవత్సరాల కొద్దీ రోడ్లపై ఉంచడం వలన ప్రయాణికులకు, వాహనదారులకు చాలా ఇబ్బంది కరంగా ఉంటుంది. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. రోడ్లపై చెత్త చెదారం, కంకర రాళ్లు వేసిన వారిపై స్థానిక సంస్థలు అధికారులు నోటీసు జారీ చేసి వాటిని తొలగించి సులభమైన ప్రయాణానికి కృషిచేయాలి. రాత్రిపూట ఇలాంటి రోడ్లపై నడవడం వాహనాలుప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుంది.

-ఈదునూరి వెంకటేశ్వరు, నెక్కొండ, వరంగల్ జిల్లా

## సనాతన ధర్మం

సనాతన ధర్మరక్షణ కోసం సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఛాయమార్తాండ శనైశ్చర దేవస్థానం వద్ద మునివాహన సేవ జరిగినట్లు దళిత పీఠాధిపతి మాతా నందగిరి స్వామిని ఛాయామార్తాండ పీఠాధిపతి ఉంగ రాల సుబ్రహ్మణ్యశాస్త్రి తన భుజాలపై మోసుకొంటూ ఆలయంలోకి తీసుకెళ్లి సత్కరించినట్లు పత్రికల ద్వారా తెలుస్తున్నది. ఇలాంటి చర్యల వల్ల సనాతన ధర్మ దృఢపడుతుంది. అంతేగాని అగ్రకులాల వాళ్లు, దళితులు ఒకర్నొకరు ధూషించుకుంటే దళితులు వాళ్లలో వారే చీలి కలైకలహించుకుంటే సనాతనమతం బలహీనపడుతుంది.

-రాచమడుగు శ్రీనివాసులు, హైదరాబాద్

## తాగునీటి కొరత

ప్రస్తుతం రాష్ట్రంలో వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, అనేక గ్రామాలు, పట్టణాలు తాగునీటి కొరతతో తీవ్రంగా బాధ పడుతున్నాయి. ప్రజలు తాగేందుకు సరిపడా నీరు లేక ఇబ్బం దులు పడుతున్న పరిస్థితి గంభీరంగాఉంది. ముఖ్యంగా గ్రామీ ణ ప్రాంతాల్లో నీటి వనరులు క్షీణించడంతో పేద ప్రజల జీవితం మరింత దుర్భరమవుతోంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి. ప్రతి మండలానికి నీటి సరఫరా కోసం ప్రత్యేక ట్యాంకర్లను ఏర్పాటు చేయాలి. పాత బోర్లు మరమ్మతు చేయడంతో పాటు, అవసరమైతే కొత్త బోర్లు వేయాలి. గ్రామాల్లో నీటినిల్వకోసం పెద్దట్యాంకులు నిర్మించాలి. ఇకపోతే వరపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ వంటి దీర్ఘకాలిక ప్రణాళికలకూ ప్రాధాన్యత ఇవ్వాలి. నీరు మానవ హక్కు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలంటే, నీటి అందుబాటును ప్రభుత్వం నిర్ధారించాలి. ఈ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## కఠిన నియంత్రణ అవసరం

మద్యం సేవించి డ్రైవింగ్ హైదరాబాద్‌లో ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారింది. వాహనదారులే కాకుండా, అమా యక ప్రయాణికులు, బాటసారులు కూడా ఈ ప్రమాదానికి గురవుతున్నారు. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది 18 నుండి 40 ఏళ్ల మధ్యవారే. వారి రక్తంలో మద్యం స్థాయిలు ప్రమాదకరంగా ఎక్కువగా ఉన్నాయి. పండుగలు, ప్రత్యేక సం దర్భాల్లో మద్యం సేవించి డ్రైవింగ్ కేసులు పెరుగుతుండటం ఆందోళనకరం. మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్ట ఉల్లంఘనే కాదు, ఇది ప్రాణాలకు ప్రమాదకరం. హైద రాబాద్‌లో మద్యం సేవించి డ్రైవింగ్‌ను అరికట్టడానికి సమగ్ర చర్యలు అవసరం.

-డాక్టర్ కృష్ణ కుమార్ వేపకొమ్మ, హైదరాబాద్

## నీతి నియమాలు పాటించాలి

దశాబ్దాలపాటు కాపురం చేసి పిల్లలను కని తరువాత మా మనస్సులు కలవట్లేదని విడాకుల ద్వారా విడిపోదామని నిర్ణ యించుకోవడం బాధనుకలుగజేస్తోంది. వివాహ మైన నెలరోజు లకే విడిపోయిన జంటలను చూస్తున్నాము. ఇలా విడిపోతే పిల్లలకు తల్లిదండ్రుల ఆలనాపాలన దక్కుతుందా? ఆదర్శం, ధర్మం, నీతి నియమాలు పాటించాలి.

-కె. అమరావతి, నల్గొండజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



# స్వర్ణాలయంపై కన్నేసిన పాకిస్థాన్

## దాయాది వ్యూహాన్ని తిప్పికొట్టిన భారత్ ఆర్మీ

**న్యూఢిల్లీ, మే 19:** ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకారంగా ఇటీవల పాక్ జరిపిన క్షిపణి, వైమానిక దాడులను భారత సాయుధ దళాలు సమర్థంగా తిప్పికొట్టాయి. ధైర్యసాహసాలు, పరాక్రమంతో శత్రుదేశ దాడులను అడ్డుకున్నాయి. పాక్ క్షిపణులు, డ్రోన్లను మన ఎల్70, ఆకాశ్ తదితర గగనతల రక్షణ వ్యవస్థలు అద్భుతరీతిలో నేల మట్టం చేశాయి. సరిహద్దు రాష్ట్రాల్లోని అనేక నగరాలకు హాని జరగకుండా భారత సైన్యం కాపాడింది. అయితే ఆపరేషన్ సిందూర్ తర్వాత అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని పాక్ లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడులను ఎలా అడ్డుకున్నామో 15 పదాతిదళ విభాగం జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. ఇంటెలిజెన్స్ నుంచి అందిన సమాచారం ప్రకారం గోల్డెన్ టెంపుల్ వంటి మతపరమైన ప్రదేశాలతో సహా భారత సైనిక స్థావరాలను పాక్ లక్ష్యం చేసుకుంటుందని భారత సైన్యం ఊహించింది. పాక్ సైన్యానికి ఎటువంటి చట్టబద్ధమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో స్వర్ణ దేవాలయానికి అదనపు రక్షణ కల్పించాం. మే8న తెల్లవారుజామున గోల్డెన్ టెంపుల్ లక్ష్యంగా పాక్ డ్రోన్లు, దీర్ఘ శ్రేణి క్షిపణులను ప్రయోగించింది. ముందే సిద్ధమై ఉన్న ఇండియన్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్ పాకిస్తాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టింది. స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. పహల్గాంలో అమాయక భారత, విదేశీ పర్యాటకులే లక్ష్యంగా జరిపిన ఉగ్రదాడి ఫలితంగానే ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని కార్తిక్ తెలిపారు. ఇందులో భాగంగా పాక్, పీవోకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ మెరుపు దాడులు చేసిందని వివరించారు. తొమ్మిది స్థావరాలలో, ఏడింటిని భారత సైన్యం ప్రత్యేకంగా నాశనం చేసిందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు సంపూర్ణ ఖచ్చితత్వంతో అనేక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాద సంస్థల ప్రధాన కార్యాలయాలు ఉన్న మురిద్కే, బహవల్పూర్ వంటి ప్రాంతాలపై దాడి చేశాయని అన్నారు. భారత సైన్యం పాకిస్తాన్ సైనిక, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోలేదని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదు కొనసాగుతోంది. పాక్ కవ్వింపులకు పాల్పడితే గట్టి ప్రతిస్పందన తప్పదు. పాక్ సైన్యం లోపాలు, ఎదుర్కొన్న ఒత్తిడి గురించి తెలుసు. పాక్ సైన్యం ఏదైనా దాడులకు యత్నిస్తే వినాశకరమైన ప్రతిస్పందనను ఇస్తాం. అవసరమైతే పాకిస్తాన్‌ను పూర్తిగా నాశనం చేస్తామని కార్తిక్ తెలిపారు. మరోవైపు, పాకిస్తాన్ దాడుల నుంచి తమ ప్రాణాలు కాపాడినందుకు అమృత్ సర్ ప్రజలు ఇండియన్ ఆర్మీకి కృతజ్ఞతలు తెలిపారు. భారత సాయుధ దళాలతో భుజం భుజం కలిపి నిలబడతామని పేర్కొన్నారు. గోల్డెన్ టెంపుల్ సహా సరిహద్దు ప్రాంతాలలోని మతపరమైన ప్రదేశాలను రక్షించడానికి సైన్యం అన్ని ప్రయత్నాలను చేసిందని కొనియాడారు. సాయుధ దళాలకు ప్రజలు తమ సామర్థ్యాల మేరకు సహాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఇండియన్ ఆర్మీ స్వర్ణ దేవాలయం, నగరంలోని కొన్ని ప్రాంతాలను రక్షించిందన్నారు.



### ఆపరేషన్ సిందూర్‌లో

# ఎన్ని విమానాలు నష్టపోయాం?

## వివరాలివ్వాలని డిమాండ్ చేసిన రాహుల్

**న్యూఢిల్లీ, మే 19:** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయిందో చెప్పాలని ఏఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. జైశంకర్ ఈ విషయంపై మౌనంగా ఉన్నారని ఆరోపిస్తూ పలు ప్రశ్నలు సంధించారు. విదేశాంగ మంత్రి జైశంకర్ వహించడం కేవలం సమాచారాన్ని వెల్లడించకపోవడం మాత్రమే కాదు. అదొక విపత్కర పరిణామం. మరోసారి అడుగుతున్నాను. పాకిస్థాన్ పై దాడుల గురించి ఆ దేశానికి ముందే తెలియడం వల్ల ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం? ఇది తప్పిదం కాదు. నేరం. దేశానికి నిజం తెలియాలని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. దీనికి జైశంకర్ గతంలో మాట్లాడిన వీడియోను జోడించారు. మరోవైపు, రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎంపీ మాణకం ఠాగూర్ సమర్థించారు. 2025 మే 17న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక నిర్దిష్టమైన ప్రశ్నను అడిగారు. పాక్ కు భారత్ చేసే దాడుల గురించి ముందుగానే తెలుసు కాబట్టి మనం ఎన్ని భారతీయ విమానాలను కోల్పోయాం, ఏ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోనైనా ప్రతిపక్షాలు జాతీయ భద్రత విషయాలను లేవనెత్తినప్పుడు మంత్రులు స్పందించాల్సిన బాధ్యత ఉంటుంది. అయినప్పటికీ విదేశాంగ మంత్రి జైశంకర్ మౌనంగా ఉన్నారు. ఈ నిశ్శబ్దం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. పాక్ కు ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే ఎందుకు సమాచారం ఇచ్చారు. ఈ కార్యాచరణ గోప్యత ఉల్లంఘనకు ఎవరు అధికారం ఇచ్చారు దీని కారణంగా మన సాయుధ దళాలు ఎలాంటి పరిణామాలను ఎదుర్కొన్నాయి ఇది దౌత్య పరమైన విషయం కాదు. శత్రువుకు ముందస్తు సమాచారం ఇవ్వడం నేరం. దేశానికి నిజం తెలియాలని మాణికం ఠాకూర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పాక్ ఉగ్రవాద వ్యవస్థలపై గురిపెట్టిన విషయాన్ని ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్ట డానికి ముందే కేంద్ర సర్కారు ఆ దేశానికి చెప్పి తప్పు చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం విమర్శించారు. ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడానికి ముందు పాక్ కు సమాచారం ఇచ్చినట్లు జైశంకర్ చెప్పినట్లు వీడియోలో ఉంది. ఆపరేషన్ ప్రారంభంలో తాము పాక్ కు ఒక సందేశాన్ని పంపించాం. పాక్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నామని, పాక్ సైనిక స్థావరాలపై కాదని చెప్పాం. ఈ దాడుల్లో జోక్యం చేసుకోకుండా పాక్ ఆర్మీ బయట నిలబడే అవకాశం ఉంది. ఆ మంచి సలహాను పాక్ పట్టించుకోలేదని జైశంకర్ వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలు వాస్తవాలను పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఖండించింది. ఆపరేషన్ సిందూర్ మొదలైన తొలి దశలో చేసిన హెచ్చరికను, ఆపరేషన్‌కు ముందు చేసినట్లు ఆరోపించడం తప్పుడు వ్యాఖ్యగా పేర్కొంది.



# జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

## అత్యవసర విచారణకు సుప్రీం అనుమతి

**న్యూఢిల్లీ, మే 19:** జడ్జి ఇంట్లో నోట్ల కట్టల కేసుకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని దాఖలయిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. అంతే కాకుండా ఈ పిటిషన్ అత్యవసర విచారణకు కూడా అనుమతించింది. పిటిషనర్ న్యాయవాది మాథ్యూస్ జె నెడుంపార తన పిటిషన్‌ను ఇద్దరుసభ్యుల బెంచ్‌పై దాఖలు చేసారు. అత్యవసర విచారణ చేయాలని అన్నారు. చీఫ్‌జస్టిస్ బిఆర్‌గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్‌ల ఆధ్వర్యంలోని బెంచ్ నెడుంపార విజ్ఞప్తులను పరిగణనలోనికి తీసుకుంది. లోపాలను సవరిస్తే అత్యవసర విచారణ జరుగుతుందని సిజెఐ తెలిపారు. గతంలో 14వ తేదీ సుప్రీంకోర్టు అత్యవసర విచారణకు అనుమతించలేదు. ఈనెల 8వ తేదీ సుప్రీంకోర్టు నియమించిన హౌస్‌కమిటీ తక్షణమే ఆయన్ను పదవినుంచి తొలగించాలని సిఫారసు చేసింది. రిటైర్డ్ చీఫ్ జస్టిస్ సంజీవ్‌ఖన్నా ఈమేరకు కేంద్రానికి ఆయన్ను పదవీచ్యుతిచేయాలని సిఫారసు కూడా చేసారు. అయితే జస్టిస్ వర్మ తాను వైదొలిగేందుకు నిరాకరించారు. జస్టిస్ వర్మను రాజీనామా చేయాలని కోరారని, ఆయన అంగీకరించకపోవడంతో ఆయన్ను పదవినుంచి తొలగించాలని సిఫారసులు చేసారని, అయితే ఆయన తిరస్కరించినట్లు తెలిపారు. త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదికను మాజీ సీజెఐ ఖన్నా రాష్ట్రపతి, ప్రధానమంత్రులకు పంపిస్తూ తాను కూడా స్వయంగా ఆయన్ను తొలగించాలని సిఫారసులుచేసారు. త్రిసభ్య కమిటీ తన నివేదికను ఈనెల 4వ తేదీనే అందచేసింది. దీనితో చీఫ్‌జస్టిస్ వర్మను రాజీనామాచేయాలని కోరారు. ఆయన నిరాకరించడంతో పదవినుంచి తొలగించాలని సిఫారసులుచేసారు. కమిటీ తమ విచారణలో మొత్తం 45 మంది నుంచి వివరాలను సేకరించింది. వీరిలో ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా, ఢిల్లీ ఫైర్‌సర్వీస్ చీఫ్‌ల వాంగ్మూలాలు కూడా ఉన్నాయి. అలాగే కమిటీ సభ్యుల ముందు జస్టిస్ వర్మ తన స్పందన తెలియజేయడానికి నిరాకరించారు. 40 రోజుల తర్వాత కమిటీ తన నివేదికను ఇచ్చింది. గత మార్చి 25న సుప్రీంకోర్టు విచారణకమిటీ నియమించింది. జస్టిస్ షీల్‌నాగు, జస్టిస్ జివిఎస్ సంధావాలియా, జస్టిస్ అనుశివరామ్ లతోకూడిన కమిటీని నియమించారు. జస్టిస్ వర్మ తన వాదనగా తాను స్టోర్‌రూమ్‌లో నగదు భద్రంచేయలేదని, తాను కాని తన కుటుంబసభ్యులు కానీ ఎవ్వరూ ఇలా చేయలేదని అన్నారు. అలాగే పట్టుబడిన సొమ్ములు తమవి కావన్నారు. తామే ఇక్కడ పెట్టాని చెప్పడం ముందస్తు వ్యూహంగా ఉందని చెప్పారు. తాను నివసించే ప్రాంతానికి ఈ స్టోర్ రూమ్ దూరంగా ఉంటుందని, మధ్యలో ప్రహరీగోడ కూడా వేరుచేసి ఉంటుందని, తనను ఇరికించేందుకే మీడియా కూడా సొంత విచారణచేసిందని ఆరోపణలు చేసారు.



# మీ క్షమాపణ నటించినట్లుగా ఉంది

## మధ్యప్రదేశ్ ఎంపికి సుప్రీంకోర్టు చీవాట్లు

**న్యూఢిల్లీ, మే 19:** కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షా చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి క్షమాపణలను అంగీకరించలేమని చెప్పింది. ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు ఆచితూచి మాట్లాడాలని బాధ్యతగా ఉండాలని తెలిపింది. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు నటిస్తారని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారని చెప్పింది. ఇందులో కున్వర్ విజయ్ షా క్షమాపణ ఎలాంటిదని న్యాయస్థానం ప్రశ్నించింది. క్షమాపణలు ఎక్కడ, ఎలా చెప్పారు. క్షమాపణ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు వ్యక్తులు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు నటిస్తారు. మరికొన్ని సందర్భాల్లో మొసలి కన్నీరు కారుస్తారు. ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏమిటీ అని ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. దేశం మొత్తం సిగ్గుపడుతోంది మీరు ఒక ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా ఉండాలి. ప్రతి పదాన్ని ఆచితూచి మట్లాడాలి. మీరు చేసిన వ్యాఖ్యల కారణంగా దేశం మొత్తం సిగ్గుపడింది. మేము మీ వీడియోలను చూశాం. మీరు చాలా అసభ్యకరమైన భాషను ఉపయోగించారు. మొత్తం దేశం మన సైన్యం పట్ల గర్వంగా ఉదని తీవ్ర స్థాయిలో స్పందించింది. మంత్రి వ్యాఖ్యలపై విచారణకు మధ్యప్రదేశ్‌కు చెందని ఐపీఎస్‌లతో మంగళవారం ఉదయం 10గంటల లోపు సిట్ ఏర్పాటు చేయాలని ఆ రాష్ట్ర డీజీపీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముగ్గురు సీనియర్ ఐపీఎస్ లతో దీన్ని ఏర్పాటు చేయాలని అందులో ఒక మహిళ ఉండాలని పేర్కొంది. ఈ నెల 28 లోగా నివేదిక అందజేయాలని సిట్ ను ఆదేశించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలను వెల్లడించిన కర్నల్ ఖురేషీని ఉద్దేశిస్తూ ఆమెను ఉగ్రవాదుల సోదరి అని విజయ్ షా వ్యాఖ్యానించారు. దీనిపై తీవ్ర దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా తాజాగా విచారణ సందర్భంగా ఆక్షేపించింది. ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది.



# ఉక్రెయిన్ చర్చలకు వెళ్లేముందు పోప్ లియోను కలిసిన అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్

**వాటికన్‌సిటీ, మే 19:** ఉక్రెయిన్‌పై రష్యా కాల్పుల విరమణ చర్చలకు గాను వెళుతున్న అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ రోమన్‌కాథలిక్ కొత్త మతపెద్ద పోప్ లియో15ను కలుసుకున్నారు. జెడివాన్స్ మోటార్ కాన్వాయ్ వాటికన్ నగరంలోకి ఉదయం ఏడున్నర గంటలకే చేరుకుంది. వాన్స్ కూడా రోమన్ కేథలిక్‌కావడం మొదటి అమెరికా కాథలిక్ మతగురువు పోప్‌గా రావడంతో వీరిద్దరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయనతోపాటే వాటికన్ సిటీకి విదేశాంగమంత్రి మార్కో రుబియో, వాన్స్ అధికారప్రతినిది లూక్ ష్రోడర్‌లు కూడా వాటికన్‌సిటీలో పోప్‌ను కలిసారు. సోమవారం పోప్ లియో తన ప్రారంభ ప్రార్థనలకుగాను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినట్లు తెలిపారు. తన పాత డైకోసి పెరులోని చిక్లాయోనుంచి కూడా కొందరు క్రైస్తవ నాయకులు వాటికన్‌సిటీకి వచ్చారు. రష్యా యుద్ధంలో పక్కకుపోయింది. మానవతా ధృక్పథంతో సాయి, ఖైదీల మార్పిడి, రష్యాఅదుపులో ఉన్న ఉక్రెయిన్ చిన్నారులను అప్పగించడం వంటి అంశాలను ప్రస్తావించిన పోప్ ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపివేయాలని కోరుతూ వచ్చారు. జెడివాన్స్ సమక్షంలోకూడా ఇవే అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. శాంతిచర్చలు జరగాలని వాటికన్‌సిటీ ముందనుంచి కోరుకుంటున్నదని పోప్ లియో ఈసందర్భంగా పేర్కొన్నారు. ఆదివారం ప్రార్థనలు ముగిసిన తర్వాత పోప్ లియోతో కొద్దిసేపు గడిపిన తర్వాత వాన్స్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యూరోపియన్ కమిషనక్ అధ్యక్షురాలు ర్సులా వాండర్‌లేయన్ లతో చర్చల్లో పాల్గొన్నారు. మాజీ కార్డినల్ రాబర్ట్ ప్రివోస్ట్ అయిన లియో అమెరికాలోని చికాగోలో జన్మించారు. అత్యధిక కాలం పెరూలోని చిక్లాయోలోనే మతపెద్దగా గడిపారు. పోప్‌గా బాధ్యతలుచేపట్టిన మొదటిరోజునుంచి కూడా ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుక కృషి చేస్తామన్నారు. వాన్స్ చర్చల తర్వాతనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, నాటో నాయకులతో ఫోన్‌లోనే చర్చలు జరుపుతారని అమెరికా ప్రతినిధి బృందం తెలిపింది.

# నాథూలా పాస్ మీదుగా మానససరోవర్ యాత్ర

## మొదటి బ్యాచ్‌జూన్ 15న ప్రారంభం




**గ్యాంగ్‌టక్, మే 19:** కైలాస్ మానస్ సరోవర్ యాత్రను నాథూలా పాస్ మీదుగా ప్రారంభించేందుకు కేంద్రం నిర్ణయించింది. టిబెట్ స్వయం ప్రతిపత్తిప్రాంతంలో ఉన్న కైలాసపర్వత యాత్ర, మానససరోవర్ యాత్రలకు ఈసారి నాథూలా పాస్‌నే ఎంపికచేసారు. సిక్కింకు రాష్ట్రహోదా లభించి 50 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా కేంద్రం ఈనిర్ణయం తీసుకుంది. ప్రదాని నరేంద్రమోడీసైతం సిక్కిం రాష్ట్రహోదా వేడుకలను భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయిస్తున్న నేపథ్యంలో నాథూలాపాస్‌మీదుగా ఈసారి కైలాస్ మానస్‌సరోవర్ యాత్రను చేపట్టాలని నిర్ణయించారు. విదేశాంగశాఖ వివరాలప్రకారం జూన్‌నుంచి సెప్టెంబరు వరకూ ప్రతి ఏటా రెండు విభిన్న రూట్లలో జరిగే యాత్ర ఈసారి నాథూలా మీదుగా భారీ ఎత్తున నిర్వహించాలని చూస్తున్నారు. ఉత్తరాఖండ్‌లోని లిపూలేఖ్, సిక్కింలోని నాథూలా ప్రాంతాలు మాత్రమే మానస్‌సరోవర్ యాత్రకు అనుకూలంగా ఉంటాయి. వేలాదిమంది హిందూ భక్తులు, జైనులు, బౌద్ధులు ఈ యాత్రకు వస్తుంటారు. మొత్తం ఈ యాత్రకోసం సుమారు పది బ్యాచ్‌ల వరకూ బయలుదేరతాయి. నాథూలాపాస్ మీదుగా జరిగే యాత్ర 21 రోజులుపాటు జరుగుతుంది. ఒక్కొక్క వ్యక్తికి రూ.2.83 లక్షలు వ్యయం అవుతుంది. వచ్చే జూన్ 15న మొదటి బ్యాచ్ ఢిల్లీనుంచి బయలుదేరుతుంది. నాథూలా సరిహద్దు మీదుగా జూన్ 20వ తేదీకి చేరుతుంది. చివరి బ్యాచ్ ఆగస్టు ఏడో తేదీ బయలుదేరి సరిహద్దుకు 12వ తేదీ చేరుతుంది. సిక్కిం రాజధాని గ్యాంగ్‌టక్‌నుంచి నాథూలా పాస్ పరిసరాలవరకూ సిక్కిం ప్రభుత్వం ఈ యాత్రకు విస్తృత ఏర్పాట్లుచేసింది. నాథూలా పాస్ కాబిలంగ్‌చోక్ నియోజకవర్గం ఎంపి భూటియా పరిధిలోకి వస్తుంది. గ్యాంగ్‌టక్ నాథూలా మధ్య ప్రయాణానికి కూడా ఏర్పాట్లు భారీగాచేసారు. రెస్ట్‌హౌస్‌లు, మరుగుదొడ్లను కూడా నిర్మించారు. ఈ యాత్రను భారత యాత్రీకులకోసం ప్రారంభించారు. భారత పాస్‌పోర్టులు ఉన్న వారు ఈ యాత్రకు అర్హులు. ప్రభుత్వపరంగా ఎలాంటి సబ్సిడీ, ఆర్థికసాయం వంటివి ఉండవు. కొవిడ్ 19 కారణంగా 2020లో ఈ యాత్రను సస్పెండ్‌చేసారు. అలాగే చైనా, భారత్‌లవైపులడక్‌ప్రాంతంలో నిలిచిన మిలిటరీ ప్రతిష్టంభన కారణంగా కూడా మానస్‌సరోవర్ యాత్రనునిలిపివేసారు. ఈ ఏడాది మళ్లీ పునరుద్దరిస్తున్నారు.



# జన్‌సురాజ్ జాతీయ అధ్యక్షుడుగా ఉదయ్‌సింగ్

**పాట్నా, మే 19:** జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకులు ప్రశాంత్‌కిశోర్ మాజీ బిజెపి ఎంపి ఉదయ్ సింగ్‌ను తమ పార్టీకి మొదటి జాతీయ అధ్యక్షుడుగా ఎంపిక చేసారు. ఆయన పేరును పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఇపుడు ఇక ప్రజల్లోకి వెళ్లడంపైనే ప్రాధాన్యతనిస్తామని, సంస్థాగత బాధ్యతలన్నీ ఉదయ్‌సింగ్, ఆరిసిపి సింగ్‌లు పర్యవేక్షిస్తారని ఆయన అన్నారు. బీహార్‌నుంచి తన పాదయాత్రను పునరుద్ధరిస్తానని ఆయన అన్నారు. ఉదయ్‌సింగ్ పార్టీకి రవాణా వసతులు కూడా పర్యవేక్షిస్తారని, ఇందుకోసం ఏర్పాటుచేసిన కమిటీ కూడా ఆయనకు బాధ్యతలు అప్పగించడంపై ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత ఏడాది అక్టోబరు రెండో తేదీ ప్రారంభించిన జన్‌సురాజ్‌పార్టీ పూర్తిస్థాయి అధ్యక్షుడు లేకుండానే కొనసాగుతోంది. ప్రశాంత్‌కిశోర్ మొదటినుంచి కూడా ఎలాంటి పార్టీ పదవులు తనవద్ద ఉంచుకోనని, తాను చేపట్టనని కూడా చెప్పారు. మాజీ ఐపిఎస్ అధికారి మనోజ్ భర్తీని పార్టీకి వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా నియమించారు. అప్పటినుంచి కూడా పార్టీ కార్యకలాపాలు చూస్తున్నా ప్రశాంత్‌కిశోర్ మాత్రం ప్రజల్లోకి మరింతగా ఎలా చొచ్చుకుపోవాలన్న అంశంపైనే ఫోకస్ పెంచారు.

# బెంగళూరును ముంచెత్తిన భారీ వర్షాలు!



**బెంగళూరు, మే 19:** బెంగళూరులో గత మూడు రోజులు వర్షాలు దంచికొడుతన్నాయి. సోమవారం కురిసిన భారీ వర్షం కారణంగా నగరంలో గోడ కూలి 35 ఏళ్ల మహిళ మృతి చెందింది. అలాగే ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలువురి ఇళ్లు, కార్యాలయాల్లోకి వరదనీరు చేరింది. పలు చోట్ల రోడ్లన్నీ జలమయం అవ్వడంతో జనజీవనం స్తంభించిపోయింది. ఒక పక్క డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. శనివారం జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ కూడా రద్దయిపోయింది. శాంతినగర్‌లోని సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ సీసీబీ కార్యాలయం వర్షపు నీటిలో మునిగిపోయింది. పలు కీలక పత్రాలు నీటిలో తడిసిముద్దాయ్యాయి. భద్రతా కారణాల దృష్ట్యా సీసీబీని చామరాజ్‌పేట్ నుంచి శాంతినగర్‌కు మార్చారు. కార్యాలయంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో మోకాలిలోతు నీరు చేరింది. బెంగళూరులో ఇప్పటివరకు అత్యంత వర్షపాతం నమోదైన ప్రాంతాల్లో హోరామావులోని సాయి లేఅవుట్ ఒకటి. శనివారం కురిసిన వర్షానికి లేఅవుట్‌లో 4 నుంచి 5 అడుగుల నీటిలో మునిగిపోయింది, దీని వల్ల వీధుల్లో మోకాళ్ల లోతు నీరు చేరిందని అధికారులు తెలిపారు. హోరామావు, కావేరీ నగర్, సంపంగి రాంనగర్ సహా అనేక లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. నీటిని తొలగించడంలో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మూసుకుపోయిన డ్రైనేజీలను బాగుచేయాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు వాటిని శుభ్రం చేయలేదని నగరవాసులు పేర్కొన్నారు. బెంగళూరులో గత 24 గంటల్లో నగరంలో దాదాపు 104 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఐఎండీ గణాంకాలు చెబుతున్నాయి. భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపవడం వల్లే తీవ్ర నష్టం జరిగినట్లు ప్రతిపక్ష బీజేపీ ఆరోపించింది. బీజేపీ చేసిన విమర్శలపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. వర్షాల సమయంలో బెంగళూరులో ఈఇబ్బందులు కొత్తేమీ కాదని చెప్పారు. తమ ప్రభుత్వం దీర్ఘకాలిక పరిష్కారానికి కృషి చేస్తోందని చెప్పారు. బీజేపీ అధికార ప్రతినిధి అశ్వత్ నారాయణ్ గౌడ మాట్లాడుతూ, వారంక్రితం భారీ వర్షపాతం ఉంటుందని ఐఎండీ హెచ్చరించినా, ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు. వర్షబీభత్సానికి ఉప ముఖ్య మంత్రి డీకే శివకుమార్ బాధ్యత తీసుకోవాలని విమర్శించారు.

# ఆరు దశాబ్దాల తర్వాత ఇజ్రాయెల్‌కు 'గూఢచారి' వస్తువులు



**టెల్అవీవ్, మే 19:** ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచారి ఎలి కోహెన్‌కు సంబంధించిన వేలాది వస్తువులను 60 యేళ్ల తర్వాత సిరియా నుంచి టెల్అవీవ్ సొంతం చేసుకొంది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్వయంగా వెల్లడించారు. ఆయన భార్య నాడియో కోహెన్‌తో నెతన్యాహు వాటిని పంచుకున్నారు. 'ఎలి కోహెన్‌ను ఉరి తీసిన 60 యేళ్ల తర్వాత నేను నాడియా కోహెన్‌ను కలిశాను. కోహెన్ వస్తువులను తీసుకొచ్చేందుకు మొస్సాద్ ఒక ప్రత్యేకమైన ఆపరేషన్ నిర్వహించింది. దాదాపు 2,500 వస్తువులను తిరిగి తీసుకొచ్చాం. అందులో కోహెన్‌కు సంబంధించిన వ్యక్తిగత వస్తువులు, ఆయన స్వయంగా రాసిన లేఖలు ఉన్నాయి. కోహెన్ ఒక హీరో. ఒక గొప్ప గూఢచారి. మా బందీలను తీసుకొచ్చేందుకు మేము అవిశ్రాంతంగా శ్రమిస్తాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోహెన్ మృతదేహాన్ని తిరిగి తీసుకురావాలని నాడియా నెతన్యాహును కోరారు.

**ఎవరీ ఎలి కోహెన్..** ఎలి కోహెన్ ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచారి. 1960లో సిరియాలోని రాజకీయ, సైనిక వ్యవహారాల్లో ఎలి కోహెన్ సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ఆ తర్వాత సిరియా రక్షణమంత్రికి అగ్ర సలహాదారుడిగా ఎదిగాడు. 1965లో ఇజ్రాయెల్‌కు రేడియో ద్వారా సమాచారం పంపుతూ సిరియన్ నిఘా సంస్థలకు పట్టుబడ్డాడు. కొన్ని రోజు విచారణ తర్వాత అదే యేడాది మే 18న డమాస్కస్‌లో అతడిని ఉరితీశారు. అతడి మృతదేహాన్ని ఇప్పటివరకు ఇజ్రాయెల్‌కు అప్పగించలేదు. అయితే, కోహెన్‌ను టెల్అవీవ్‌లో హీరోగా పరిగణిస్తారు. కోహెన్ పట్టుబడిన తర్వాత సిరియన్ నిఘా సంస్థలు ఆయనకు సంబంధించిన అనేక వస్తువులను స్వాధీనం చేసుకున్నాయి. అందులో పలు కీలక పత్రాలు, రికార్డింగ్‌లు, ఫొటోలు, వ్యక్తిగత వస్తువులు, ఇజ్రాయెల్‌లోని అతని కుటుంబానికి రాసిన లేఖలు ఉన్నాయి. వీటన్నింటినే తాజాగా టెల్అవీవ్ సొంతం చేసుకుంది.

ఇక, గతవారం నాలుగు దశాబ్దాలుగా కనిపించకుండా పోయిన ఓ సైనికుడి మృతదేహాన్ని సిరియా నుంచి టెల్అవీవ్ స్వాధీనం చేసుకుంది. అతడు 1982లో లెబనాన్-సిరియా దళాల మధ్య జరిగిన ఘర్షణల్లో మరణించినట్లు తెలుస్తోంది.

# సరిహద్దు గ్రామాల్లో ఎటుచూసినా ధ్వంసమైన ఇళ్లే

## సాయం కోసం ఎదురుచూస్తున్న నివాసితులు



**పూంచ్,రాజౌరి, మే 19:** సరిహద్దు జిల్లాలయిన పూంచ్, రాజౌరిల్లో పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పులకు వేలాది ఇళ్లు ధ్వంసం అయ్యాయి. సరిహద్దుల్లో సుమారు పదివేలకుపైగా ఇళ్లు ధ్వంసం అయ్యాయని కాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా సైతం అంగీకరించిన సంగతి తెలిసిందే. ప్రజలు వారి అదృష్టం అనుసరించి ఈ కాల్పులనుంచి బయటపడ్డారని, భారత్; పాకిస్తాన్ దళాల దాడుల్లో సరిహద్దుల్లో ఉన్న కుటుంబాలు భయంభయంతో గడిపాయని అక్కడి ప్రజలు చెపుతున్నారు. పూంచ్ మాజీ సెక్రటరీ జనరల్ సూర్జన్‌సింగ్ మాట్లాడుతూ కంఖామొహల్లాలో తమకు ఉన్న ఇంటిలో ఆరోజు నిద్రిస్తున్నామని, ఏడోతేదీ తమ ఇంటి పైకప్పు పైకి ఒక మోర్టార్ వచ్చిపడిందని అన్నారు. దీనితో శ్లాబ్‌మొత్తం ఛిద్రం అయిందన్నారు. తనతోపాటు సమీపంలో ఉన్న ఇళ్లను కూడా ధ్వంసంచేసాయన్నారు. తన సోదరుడు మాజీ సైనికుడు అమర్‌జీత్‌సింగ్ తన ఇంట్లోని రెండో అంతస్తులో నిలుచుని ఉన్నాడని, పొరు గింటి వాళ్లకు హెచ్చరికలు చేస్తూ కనిపించాడని, అయితే ఆయనే బుల్లెట్లు బారినపడి చనిపోయాడన్నారు. ఊపిరితిత్తులు, కడుపులో బుల్లెట్లు దిగి తీవ్ర గాయాలయ్యాయన్నారు. ఆసుపత్రికి తరలించిన రెండుగంటల్లోపే చనిపోయినట్లు ఇక్రమ్ అనే మరో నివాసి చెప్పాడు. ఉత్తర కాశ్మీర్‌లోని ఊరినుంచి పూంచ్, రాజౌరి, జమ్ము జిల్లాల్లోనే ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో పాకిస్తాన్ సైన్యం దాడులకు తీవ్ర నష్టంజరిగింది. పూంఛ్‌లోని గురుద్వారా ప్రాంతంలో కూడా బాంబులు పడ్డాయని, గురుద్వారా అద్దాలు, కిటికీలను ధ్వంసంచేసాయని, గురుద్వారా సమీపంలోనే నివసిస్తున్న జగ్‌జీత్‌సింగ్ తన ఇంటి అంతస్తులు రెండింటిని కూడా పాకిస్తాన్ కాల్పుల్లో ధ్వంసం చేసారని, బెడ్‌రూమ్, గ్రౌండ్‌ఫ్లోర్ రెండూ కూడా విచ్ఛిన్నం అయ్యాయన్నారు. రాజౌరి జిల్లాలో అయితే ఏకంగా జిల్లా అదనపు కమిషనర్ రాజ్‌కుమార్ థప్పా కాల్పుల్లో ప్రాణాలు వదిలారు. ఆయన అధికారిక నివాసం రాజౌరి పట్టణంలో ఉంది. పక్కగది లోనే ఉన్న ఆయన ముగ్గురు సహాయకులు, సెక్యూరిటీ గార్డు మాత్రం తప్పించుకోగలిగారు. ఈ ప్రాంతంలోనే అనేక ఇళ్లు పాక్ కాల్పులకు విపరీతంగా దెబ్బతిన్నాయి. ఇదేవిధంగా సరిహద్దు జిల్లాల్లో వాస్తవాధీన రేఖవెంబడి ఉన్న ఇళ్లు పొలాలు కూడా విపరీతంగా దెబ్బతిన్నట్లు జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్య మంత్రిలకు నివేదికలందాయి. దెబ్బతిన్న ఇళ్ల పునర్నిర్మాణానికి సాయం చేస్తామని ముఖ్య మంత్రి ప్రకటించినా లెఫ్టినెంట్ గవర్నర్‌నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాకపోవడంతో సరిహద్దుగ్రామాల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### సంభాల్‌మసీదు సర్వే నిలిపివేయాలన్న

# పిటిషన్ తిరస్కృతి

## దిగువకోర్టు ఉత్తర్వులను సమర్థించిన అలహాబాద్ హైకోర్టు

**లక్నో, మే 19:** హరిహరమందిరాన్ని కూల్చివేసి ఆస్థలంలో సంభాల్ మసీదు నిర్మించారని పేర్కొంటూ దాఖలయిన పిటిషన్లపై దిగువకోర్టు ఇచ్చిన సర్వే ఉత్తర్వులపై సంభాల్ షాహి మా మసీదు కమిటీ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దిగువకోర్టు సోమవారమే ఉత్తర్వులు జారీచేసింది. అలహాబాద్ హైకోర్టు బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ దిగువకోర్టు ఉత్తర్వులను సమర్థించారు. మసీదు సర్వేచేయాలనడం సహేతుకమేనని అన్నారు. హిందూ కక్షిదారులు దాఖలు చేసిన పిటిషన్ విచారణ అర్హమైనని అన్నారు. గత ఏడాది నవంబరు 19న సంభాల్ సివిల్‌జడ్జి ఆదిత్య సింగ్ మసీదు సర్వేకు ఆదేశించారు. ఇందుకోసం అడ్వకేట్ కమిషనర్ రమేష్‌సింగ్ రాఘవ్‌ను కూడా నియమించింది. హైకోర్టు తన తీర్పును ఈనెల 13వ తేదీ రిజర్వులో ఉంచింది. అంతకుముందు జనవరి 8వ తేదీ మసీదు సర్వేపై తాత్కాలిక స్టేను మంజూరు చేసింది.

# 5,364 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 53.64 కోట్లు చెల్లింపు

## ఇప్పటివరకు 20,104 ఇళ్ల గ్రౌండింగ్

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇండ్ల నిర్మా ణానికి ఎన్నిఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయిన మేరకు ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస రెడ్డి తెలిపారు. బేస్ మెంట్ పూర్తిచేసుకున్న 1383 ఇండ్లకు ,గోడలు పూర్తియిన 224 ఇండ్లకు సోమవారం 16.07 కోట్ల రూపాయిలను విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు బేస్ మెంట్, గోడలు పూర్తిచేసుకున్న 5,364 లబ్దిదారులకు రూ,53.64 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. సోమవారం జూమ్ మీటింగ్ ద్వారా లబ్దిదారుల చెల్లింపులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ కింద 47,335 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా ఇప్పటి వరకు 20,104 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని వీటిలో5140 ఇండ్లు బేస్‌మెంట్, 300 ఇండ్లు గోడల నిర్మాణం వరకు మరో పది ఇండ్లు శ్లాబ్‌లవరకు పూర్తయినట్లు చెప్పారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నామని తెలిపారు.బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు,శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షలరూపాయిలు,ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామన్నారు.వానాకాలాన్ని దృష్టిలోపెట్టుకొని వీలైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**5వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు 10వేల దరఖాస్తులు**

రాష్ట్రంలో భూపరిపాలనను మరింత మెరుగుపరచడానికి ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సిఎం నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జతపరచడం తప్పనిసరి చేశామని,ఈ విధానాన్ని వీలైనంత త్వరగా అమలులోకి తీసుకురావడానికిపెద్దసంఖ్యలో సర్వేయర్ల అవసరాన్ని గుర్తించామన్నారు.ఇందుకోసం ఐదువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకానికి ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానించగా 10,031 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంపై సోమవారం మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 26వ తేదీ నుంచి గచ్చిబౌలి లోని సర్వే ట్రెనింగ్ అకాడమీ ( గితిలి!లీ) లో రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు భూ వివాదాలను పరిష్కరించాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలోఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు భూ వివాదాలను పరిష్కరించాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. డిజిటలైజేషన్ ఆఫ్ విలేజ్ మ్యాప్స్ టిజిఆర్ఏసి (తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్) ద్వారా సర్వే రికార్డులను (మ్యాపులు) డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని లింగాల గ్రామం, జగిత్యాల జిల్లా మాల్యాల మండలంలోని తక్కలపల్లి, ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని పెద్దకోరుకొండి మూడు గ్రామాలలో ఈ ప్రక్రియను రెండు రోజుల్లో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈడిజిటల్ మ్యాప్ లను ఎక్కడినుండైనా సులభంగా యాక్సెస్ చేయవచ్చని, మాన్యువల్ పద్ధతుల కంటే వేగంగా మరియు తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన సమాచారం పొందవచ్చన్నారు.డిజిటల్ మ్యాపింగ్ ద్వారా భూక్షేత్రాల పరిమాణం,ఆకృతి వంటి వివరాలు ఖచ్చితంగా పొందవచ్చన్నారు.ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెరగడంతో పాటు మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. పునరుద్ధరణ, భద్రత డిజిటల్ రూపంలో భద్రంగా నిల్వ చేయవచ్చు కాలానుగుణంగా అప్డేట్ చేయవచ్చన్నారు.



సిద్దిపేటలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# ముష్కర మూకల నుంచి దేశ రక్షణకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

## తిరంగా ర్యాలీలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** దొంగ దెబ్బతీసిన పాకిస్థాన్ ముష్కర మూకలకు ఆపరేషన్ సిందూర్ పేరిట ప్రధాని మోడీ నాయకత్వంలో సైనికులు తగిన గుణపాఠం చెప్పారని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం..త్రివిధ దళాలకు వందనం అంటూ ప్రధాని మోడీ, భారత సైనికులకు సంఘీభావంగా సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బిజెపి నాయకులు,ఆర్ఎస్ఎస్, భజరంగదళ్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, న్యాయవాదులు జాతీయ జెండాను చేతబూని నినాదాలు చేశారు. వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలోని శివాజీ చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ లాల్ కమాన్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వమే దేశానికి రక్ష అన్నారు. కుహన లౌకిక వాదులకు తగిన గుణపాఠం చెప్పాల్సిన అసమయం అసన్నమైందన్నారు. ప్రధాని మోడీ మెకిన్ ఇండియా నినాదం దేశంలోనే తయారైన క్షిపణులు శత్రు దేశాల క్షిపణులను కూల్చి వేశాయన్నారు. ముష్కర ముఖల నుంచి దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరితో పాటు యువత భాగస్వాములు కావాలన్నారు.

# ఎంపిహెచ్‌ఎ(ఫిమేల్) రాతపరీక్ష ఫలితాలు విడుదల

## 1,931 పోస్టులకు 20,600 మంది అభ్యర్థులు హాజరు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. అందులో భాగంగా సోమవారం మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(ఫిమేల్) పోస్టులకు సంబంధించిన రాతపరీక్ష ఫలితాలను తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. ఉద్యోగాల భర్తీలో స్పీడ్ పెంచిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు వరసగా వివిధ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తూ వస్తోంది. 10 రోజుల వ్యవధిలోనే 732 ఫార్మసిస్ట్(గ్రేడ్-2), 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల ఫలితాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేయగా.. సోమవారం ఎంపీహెచ్ఏ(ఫీమేల్) రాత పరీక్ష ఫలితాలను విడు దల చేసింది. 1931 పోస్టులకుగానూ, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధా నంలో పరీక్షను నిర్వహించగా.. పరీక్షకి 20,600 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థులకి సంబంధించిన మార్కుల జాబితా బోర్డు వెబ్ సైట్‌లో అందుబాటులో ఉందని, హాల్‌టికెట్, ఇతర వివరాలు ఎంటర్ చేసి మార్కులు చెక్ చేసుకోవాలని మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సూచించింది. ఇందుకు సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్టు బోర్డు ప్రకటించింది.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అంబటి కృష్ణమూర్తి

# అంబటి, అనుచరులపై సంజీవరెడ్డి వర్గీయులు దాడి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 19, ప్రభాతవార్త:** ఐఎన్‌టియుసి (రాహుల్‌గాంధీ) జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, అతని అనుచరులపై సోమవారం మధ్యాహ్నం పట్టపగలు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాజ్యసభ మాజీ సభ్యుడు, ఐఎన్‌టియుసి మాజీ నేత జి.సంజీవరెడ్డి వర్గీయులు దాడి చేశారు. అంబటి కృష్ణమూర్తిపై చంద్రశేఖర్, ఆయన వర్గీయులు దాడి చేయడంతో అంబటి అనుచరులు ఈ దాడిని అడ్డుకున్నారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని రెండు వర్గాలను విడదీశారు. దీంతో అంబటి కృష్ణమూర్తి వర్గం ప్రెస్‌క్లబ్‌లోని వేదికపైన కూర్చొని మాట్లాడటానికి సిద్ధమైంది. ఇంతలో సంజీవరెడ్డి వర్గీయులు ద్వారం వద్ద నిలబడి అసభ్యకరమైన పదజాలలతో దూషించారు. సంజీవరెడ్డి జిందాబాద్, ఐఎన్‌టియుసి జిందాబాద్ అంటూ నినాదాలు చేసి అక్కడే బైఠాయించారు. కార్యకర్తలు వీరంగం వేయడంతో అక్కడ పరిస్థితి రణరంగంగా మారింది. అంబటి అనుచరులు ప్రెస్‌క్లబ్‌లో కట్టిన బ్యానర్‌ను తీసివేయాలని, ఐఎన్‌టియుసి పదాన్ని ఉపయోగించ రాదంటూ సంజీవరెడ్డి వర్గీయులు పట్టుబట్టారు. అక్కడే ఉన్న పోలీసులు, జర్నలిస్టులు సంజీవరెడ్డి వర్గీయులకు చాలా సేపు నచ్చచెప్పినా వినిపిం చుకోలేదు. చివరకి పోలీసుల హెచ్చరికలతో వారు బయటకు వెళ్ళిపోయారు. సంజీవరెడ్డి అనుచరుడు చంద్రశేఖర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టి యుసి(ఆర్) జాతీయ అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి మాట్లాడుతూ తమపై దాడి చేసిన జి.సంజీవరెడ్డి అనుచర గుండాలపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకో వాలని కోరారు. జనక్‌ప్రసాద్ బృందం తనపైన చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిరాధారమైన అసత్య ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టపరమైన చర్యలు వారిపైన తీసుకోకతప్పదని హెచ్చరించారు.

# విచ్ఛిన్నసభగా మారిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ

## మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆపార్టీకి విచ్ఛిన్న సభలా మారిందని మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అంటే కేసీఆర్ కి బాపు రాష్ట్ర సమితి,కొడుకు కేటీఆర్ కి బి ఆర్ ఎస్ అంటే బేటా రాష్ట్ర సమితి అయ్యింది. కవితకు బిఆర్ఎస్ అంటే భేటీ రాష్ట్ర సమితి అయ్యింది.హరీష్ రావు కి బిఆర్ఎస్అంటే బతీజా (మేనల్లుడు) రాష్ట్ర సమితి అయ్యిందని చలోక్తి విసిరింది. ఎల్ ఒ పి ఇస్తే కష్టపడతా అన్నట్లు హరీష్ రావు వైఖరి కనిపిస్తుందని అన్నారు.కెటిఆర్‌కన్నా హరీష్ రావు కి ఎమ్మెల్యేల మద్దతు ఎక్కువ ఉందని అన్నారు.పార్టీ గడ్డమీద పడేందుకు కలసి పోదాం అని కేసీఆర్ కేటీఆర్ కి చెప్పాడు.లోపల ఎన్ని ఇబ్బందులు ఉన్నా బయటకి మంచిగా ఉందాం అనుకున్నారని ఆయన వివరించారు.అసెంబ్లీ ప్రతిపక్ష నేత పదవి హరీష్ రావు కి ఇస్తే, రాజకీయ గండంగా భవిష్యత్ లో మారుతాడు అని కెటిఆర్ కి స్పష్టత ఉందని సామ రామమోహన్‌రెడ్డి అన్నారు.కెసిఆర్ ఆలే నరేంద్ర నుంచి ఈటెల రాజేంద్ర వరకు పార్టీలో నుంచి ఎవరిని ఎలా బయటకి పంపారో హరీష్‌కి తెలుసు జాగ్రత్తగా వుండాలని సామ సలహా ఇచ్చారు.

కేటీఆర్‌తో హరీష్ రావు సంధి చేసుకుంటే,హరీష్ రావు కి రాజకీయ భవిష్యత్ ఉండదని జోస్యం చెప్పారు.ఒక వేళ ప్రతిపక్ష నేత పదవి ఇస్తే బీజేపీ తో చేతులు కలిపి కేటీఆర్ రాజకీయ భవిషత్ ఖతం చేస్తాడని అని అన్నారు.పదేళ్లు జిల్లాలను కుటుంబ సభ్యులు వాటాలు వేసుకొని లూటీ చేశారు.బిఅరెస్ నాయకులు ఎవరి ఉనికికోసం వారు చదరంగం ఆడు తున్నా రని అన్నారు. కెసిఆర్ ఫ్యామిలిలో కలహాలు తారస్థాయికి చేరాయి. కేటీఆర్ మాటలు నమ్మి హరీష్ వెనక్కి తగ్గితే, ఆయన ఖేల్‌ఖతం, హరీష్‌కి పోస్ట్ వస్తే కేటీఆర్ ఖతమని అన్నారు. కాంగ్రెస్‌ను తిట్టే సాకుతో వైఫల్యం చెందిన అం శాలపైనే హరీశ్‌రావు మాట్లాడుతున్నారు.

# దోస్త్‌లో 63,305 మంది రిజిస్ట్రేషన్

## 42,934 మంది దరఖాస్తులు అప్‌లోడ్

## 30 నుంచి జూన్ 6 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025లో సోమవారం సాయంత్రం వరకు 42,934 మంది దరఖాస్తు చేసుకున్నారు. దోస్త్‌లో ఇప్పటి వరకు 63,305 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో 53,161 మంది పేమెంట్ చేశారు. వారిలో తమ పూర్తి వివరాలతో 42,934 మంది దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. ఇప్పటి వరకు 31,577 మంది తమకు ఏ కాలేజీలో సీటు కావాలని కోరుతూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రేపటి(బుధవారం-మే 21) వరకు మొదటి విడతలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 22 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 29న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30 నుంచి జూన్ 6 వరకు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని దోస్త్ అధికారులు ఇప్పటికే షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 1066 కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది అదికాస్త 1057 కాలేజీల్లో 4,57,724 సీట్లకు పెరిగింది. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1057 డిగ్రీ కాలేజీలు ఉండగా.. వాటిలో 143 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి టీ యాప్ పోలియో మొబైల్ యాప్ ద్వారా ఫోటో అథెంటికేషన్‌ను చేసు కోవడానికి వీలవుతుంది. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావ డమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు. రెండో విడత రిజిస్ట్రేషన (రూ.400తో) మే 30 నుంచి జూన్ 8వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు మే 30 నుంచి జూన్ 9 వరకు.. జూన్ 13న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 13 నుంచి జూన్ 18 వరకు చేయాల్సి ఉంటుంది. ఇక మూడో విడత రిజిస్ట్రేషన్ (రూ.400తో) జూన్ 13 నుంచి జూన్ 19 వరకు అవకాశం కల్పించగా.. జూన్ 13 నుంచి జూన్ 19 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. వారికి సీట్ల కేటాయింపు జూన్ 23న చేయనున్నారు. సీటు పొందిన వారు జూన్ 23 నుంచి జూన్ 28 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభించడానికి అధికారులు అకడమిక్ క్యాలెండర్‌ను సిద్ధం చేశారు.

# సంజయ్ ఏ పార్టీనో స్పీకర్‌ను అడిగితే తెలుస్తుంది

## జగిత్యాలలో కలిసి పనిచేయడానికి

## ఆయన ఎవరు?: మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** సంజయ్ ఏపార్టీనో స్పీకర్‌ను అడిగితే తెలుస్తోంది,జగిత్యాలలో కలిసి పని చేయడానికి సంజయ్ ఎవరు? అని మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీనో నాకు తెలియదు? నేను చాలా సీనియర్‌ని నాకు జగిత్యాల డెవలప్‌మెంట్ మీద అవగాహన ఉందని అన్నారు. జగిత్యాల లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ని ఆహ్వానించాం అభివృద్ధికి నిధుల ఇస్తానని పొంగులేటి చెప్పారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కుల, జనగణన చేస్తామనటం హర్షించదగ్గ విషయం అని ఆయన అన్నారు. స్థానిక సంస్థలలో బిసిల ప్రాతినిధ్యం పెరిగేలా రిజర్వేషన్ శాతం పెంచడానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ కేంద్రానికి లెటర్ రాసే విధంగా ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకోవాలని జీవన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉంది అని ఆయన చెప్పారు. కులగణన చేయడం తో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీ ఆలోచన ప్రకారం తెలంగాణ ప్రభుత్వం, సిఎం రేవంత్‌రెడ్డి కులగణన చేసి మండలిలో, అసెంబ్లీలో ఆమోదం పొంది గవర్నర్‌తో స్క్రూట్ని కి ఆమోదం లభించిందని అన్నారు. లీగల్‌గా ఇబ్బందులు కలగొద్దని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. 9వ షెడ్యూల్‌లో చేర్చితే బలహీనవర్గాల, విద్యార్థులకు, ఉద్యోగులకు 42 శాతం రిజర్వేషన్ కలుగుతుంది. ఇప్పుడు బాల్ కేంద్ర ప్రభుత్వం కోర్టులో ఉంది. ఒబిసిల రిజర్వేషన్లు కూడా రాష్ట్రాలకు అనుగుణంగా చేయాలని అన్నారు.

# జిబిఆర్ క్రిప్టో కాయిన్స్ కేసులో మరో ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** యేడాది క్రితం దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన జిబిఆర్ క్రిప్టో కరెన్సీ కేసులో మరో ఇద్దరు నిందితులను సిఐడి అధికా రులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన వారి సంఖ్య ఐదుకు చేరింది. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి డిజి శిఖా గోయల్ సోమవారం మీడియాకు వెల్లడించారు. గత ఏడాది హైదరాబాద్ కేంద్రంగా వెలుగు చూసిన జిబిఆర్ క్రిప్టో కరెన్సీ అనే సంస్థ 1200 నుంచి 1400 మంది అమాయకుల నుంచి అధిక వడ్డీ, మంచి లాభాల పేరిట 95 కోట్ల రూపాయలను వసూలు చేసి బోర్డు తిప్పేయగా దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు సిఐడి అధి కారులు తెలంగాణ డి పాజిటర్ల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు,

ఈ కేసులో అసలు నేరగాడు జిబిఆర్ కంపెనీ అధినేత కుర్రిమేల రమేష్ గౌడ్‌తో పాటు అతని భార్య కుర్రిమేల ఉమారాణి, వీరి సన్నిహితుడు రవి కుమార్ రెడ్డిలను ఆరు నెలల క్రితం అరెస్టు చేశారు. కాగా ఈ కేసులో పరారీలో వున్న ఎ11 నిందితుడు సైనిక్‌పూరికి చెందిన కొడవకంటి సుధాకర్ (42), వనస్థలిపురం నివాసి ఎ12 నిందితుడు కర్నాటి రమేష్ రెడ్డి (49)లను ఆదివారం నాడు అరెస్టు చే శారు. వీరిద్దరి నుంచి రెండు సెల్‌ఫోన్లను జప్తు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. ఈ కేసులో పరారీలో వున్న మిగతా వారి కోసం గాలిస్తు న్నారు. కాగా ఈ తరహా గోల్‌మాల్ సంస్థల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని సిఐడి డిజి శిఖా గోయల్ కోరారు.

# కిషన్‌రెడ్డి.. ప్రజాసేవ దృక్పథం పెంచుకో

## భారతమాత హారతి దుర్ఘటనపై సిఎం విమర్శలు చేయలేదు

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** కిషన్ రెడ్డి రాజకీయం చేయడం మానుకో సర్వీస్ చేయడం నేర్చుకో ప్రజాసేవ దృక్పథం పెంచుకో అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి హితవు చెప్పారు. గాంధీభవన్‌లో విలేఖ రులతో మాట్లాడుతూ భారత మాతకు హారతి సందర్భంగా ట్యాంక్‌బండ్ లో టపాకాయలు కాల్చితే ముగ్గురు అనుకోకుండా చనిపోతే సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారా?,గుజరాత్ లో బ్రిడ్జి కూలిపోతే 140 మంది చనిపోతే రాహుల్ గాంధీ రాజకీయం చేశారా? కిషన్ రెడ్డి నీవెందుకు అనుకోకుండా జరిగిన ప్రమాదం పై రాజకీయం చేస్తున్నావు అని ఆయన నిలదీశారు. చర్ల పల్లి రైల్వే స్టేషన్ ఈదురు గాలి కే రేకులు



పడిపోలేదా? ప్రకృతి వైపరీత్యం అని మేం స్పందించలేదే అని ఆయన ప్రశ్నించారు.గుల్జార్ హౌస్ లో ఘటన జరిగిన నిమిషాల్లోనే చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారని అన్నారు. అగ్ని ప్రమాదంలో 17 మంది చనిపోవడం బాధాకరమే సిఎం రేవంత్ కూడా వాళ్ళను బతికించే ప్రయత్నం చేశారని అన్నారు.సిఎం అక్కడికి వెళ్తే,జరగాల్సిన సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందనే ఫోన్ లోనే ఆదేశాలు ఇచ్చారని జగ్గారెడ్డి వివరణ ఇచ్చారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి గా కాకుండా,బాధ్యత లేని లీడర్ గా మాట్లాడినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి ఎందుకు అలా మాట్లాడారు అంటే ఈ మధ్య కేటీఆర్ ఏం చెప్తే అదే కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారు నాకు ఒకరు చెప్పారు బహుశా అందుకే ఆయన అలా మాట్లాడి ఉంటారని అనిపిస్తుంది. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు నాకు విచిత్రం అనిపించింది అని అన్నారు. సిఎం రేవంత్ ఆదేశాలతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ దామోదర రాజ నర్సింహాల, ఎంపి అనిల్ యాదవ్,మేయర్ విజయలక్ష్మి.... సంఘటన స్థలం నుండి పోస్టుమార్టం అయ్యే వరకు ఆసుపత్రిలోనే ఉన్నారని గుర్తుచేశారు.గుల్జార్ హౌస్ లో 17 మంది మృతి చెందటం బాధాకరం వార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే జిహెచ్‌ఎంసి అధికారులను అలెర్ట్ చేశారని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

# మూడు సమాచార కమిషనర్ల పోస్టులు బిసిలకే కేటాయించాలి

## లేదంటే ప్రభుత్వంపై యుద్ధభేరి : జాజుల హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమా చార శాఖ కమిషన్‌కు నియమించిన ఆరుగురు కమిషనర్ల పోస్టుల్లో ఒక్కరూ కూడా బిసిలు లేరని, మిగిలిన 3 కమిషనర్ల పోస్టులను బిసిలకే ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కమిషనర్ పదవుల నియామకాల్లో బిసిలకు చేసిన అన్యాయంపై ప్రభుత్వం సమీక్ష చేసుకుని చేసిన తప్పును సరిదిద్దుకుని 48 గంటల్లోగా ఆ 3 కమిషనర్ పోస్టులను బిసిలకే కేటాయించి న్యాయం చే యాలని ఆయన కోరారు. లేదా రాష్ట్రంలో ప్రభుత్వంపై బిసిల 'యుద్ధభేరి' మోగిస్తారని, బిసిలు నిప్పులాంటి వారని సద్వినియోగం చేసుకుంటే ఉప యోగపడతారని, లేకపోతే ఇంటికొకరు నింపులా మండుతారని హెచ్చ రించారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాజుల శ్రీని వాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం నామినేటేడ్ పదవుల్లో మా వాటా మాకేందుకు ఇవ్వరని ప్రశ్నించారు. బిసి లకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీలోని బిసిలకు ఎందుకు స్పంచడం లేదన్నారు. ఈ సమా వేశంలో బిసి నేతలు బాలగాని బాల రాజ్‌గౌడ్, ప్రొఫెసర్ ఎం.భాగయ్య, యెలికట్టి విజయ్‌కుమార్‌గౌడ్, కనకాల శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆఫర్లు

## సిమెంట్, స్టీలు ధరలు భారీగా తగ్గింపు

## కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్న అధికారులు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు ఊరటనిచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఉక్కు ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతోంది. మార్కెట్ ధరల కంటే తక్కువకు సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు కోరింది.త్వరలోనే దీనిపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఇందిరమ్మ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ లబ్ధిదారులకు ఊరటనిచ్చే చర్యలు చేపడుతోంది. ఈ పథకం కింద ప్రభుత్వం ఇల్లు కట్టుకునే వారికి నాలుగు దశల్లో రూ. 5 లక్షలను వారి ఖాతాల్లో జమ చేస్తుంది. ఇప్పటికే ప్రతి జిల్లాలోనూ మండలాల వారీగా అర్హులను ఎంపిక చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పునాది పనులు కూడా చేపట్టలేని వారికి ప్రభుత్వం శుభవార్త తెలిపింది.ఇంటి నిర్మాణానికి అధికంగా అవసరమయ్యే సిమెంట్,ఉక్కు ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.తక్కువ ధరలకు సిమెంట్, ఉక్కు సరఫరా చేయాలని కోరుతూ నిర్మాణ సంస్థలతో ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్చలు జరుపుతున్నారు. మార్కెట్ ధరల కంటే ఎంత తక్కువకు సరఫరా చేయగలరో తెలియజేస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు. పరిశ్రమల ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, పరిశ్రమల ఇన్చార్జి కమిషనర్ మల్సూర్, గృహ నిర్మాణ సంస్థ ఎండీ వీపీ గౌతం ఇటీవల సిమెంట్, ఉక్కు సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి దాదాపు 15 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో సిమెంట్ బస్తా ధర రూ. 320 ఉండగా, పథకం కోసం రూ. 260కి సరఫరా చేయాలని అధికారులు కోరారు. అలాగే.. మార్కెట్లో ఉక్కు టన్ను ధర రూ. 50,000 నుండి రూ. 55,00 మధ్య ఉండగా.. పథకానికి రూ. 47,000కు సరఫరా చేయాలని కోరారు. ఒక్కో ఇంటికి 180 సిమెంట్ బస్తాల చొప్పున ఈ ఏడాది 4 లక్షల 50 వేల ఇళ్లకు 9 మిలియన్ టన్నుల సిమెంట్, ఒక్కో ఇంటికి 1500 కిలోల ఉక్కు చొప్పున 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ఉక్కు అవసరమని అధికారులు కంపెనీల ప్రతినిధులకు వివరించారు. రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ గృహాలను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకానికి అవసరమైన సిమెంట్, ఉక్కు పూర్తి వివరాలను ప్రభుత్వ ఉన్నతాధికారులు సిమెంట్, ఉక్కు సంస్థల ప్రతినిధులకు అందజేశారు. సోమవారం నాటికి తమ ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులు కోరారు. సంస్థల నుండి ప్రతిపాదనలు అందిన తర్వాత, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, గతంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి అందజేస్తామని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన తెగల్లో అత్యంత వెనుకబడిన చెంచు వర్గానికి ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యం కల్పించనున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. చెంచుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ నియోజకవర్గాల్లో ఏకంగా 10 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.

# ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు..

## వాటి పేరిట డంబాచారం.. మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే రేవంత్ రెడ్డి, తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టు కున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బంధించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా? అని ప్రశ్నించారు. డిక్లరేషన్ల పేరిట డంబాచారం అని ఎద్దేవా చేశారు. ఎప్పటి లాగే రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టుకున్న ఆవేశం తప్ప, కంటెంట్ లేదు, కాంటెక్స్ట్ లేదు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదన్నారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటున్న రైతులు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టుకుంటున్న రైతులు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటున్న రైతులు మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటుతున్నా రాని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని పేర్కొన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటున్న పెట్టుబడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు.



## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే19:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను సోమవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ తన ఆత్మకథ పుస్తకం తెలుగు వర్షన్ 'ప్రజల కథే నా ఆత్మకథ'ను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు అందించారు. ఈ సందర్భంగా తన ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావాలని గవర్నర్‌ను ఆహ్వానించారు. ఈ పుస్తకం తన రాజకీయ,సామాజిక జీవితంలోని అనుభవాలు,తెలంగాణ ఉద్యమంలో పాత్ర, తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ కోసం చేసిన కృషిని వివరిస్తుందని అన్నారు. ఈ ఆత్మకథ ఇంగ్లీష్ వెర్షన్ 'జనతా కీ కహానీ–మేరీ ఆత్మకథ' పేరుతో గతంలోనే ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆవిష్కరించారు.తాజాగా తెలుగు వెర్షన్‌ను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఈ సమావేశంలో ఇద్దరు గవర్నర్లు తెలంగాణ,హరియాణ రాష్ట్రాల సాంస్కృతిక,అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.



## అమెరికాలో కవితకు పుత్రోత్సాహం!

### గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న కుమారుడు ఆదిత్య

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుత్రోత్సాహం వ్యక్తపర్చారు. ఎమ్మెల్సీ కవిత పెద్దకుమారుడు ఆదిత్య అమెరికాలోని ఓక్ ఫారెస్ట్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీలో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత, అనిల్ కుమార్ దంపతులు హాజరయ్యారు. గ్రాడ్యుయేషన్‌కు సంబంధించిన ఫోటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసి ఎమ్మెల్సీ కవిత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆదిత్యా, నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకు చూశాను. ఎంత గొప్ప ప్రయాణం అది. నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు అని ఎక్స్ లో పేర్కొన్నారు. ఒక తల్లిగా ఎంతో గర్వపడుతున్నానని సంతోషం వ్యక్తం చేశారు.కాగా, ఈ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనడానికి ఏడు రోజుల పాటు అమెరికా పర్యటనకు ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ నెల 23న ఎమ్మెల్సీ కవిత తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# అంబులెన్స్‌లలో ఆక్సిజన్ సిలిండర్లు లేవనడం అవాస్తవం

### తప్పుడు ప్రచారాన్ని ఖండించిన పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌నాయక్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** ఆదివారం చార్మినార్ దగ్గర ఉన్న గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాద బాధితులను హాస్పిటల్స్‌కు తరలించిన అంబులెన్స్‌లలో ఆక్సిజన్ సిలిండర్లు లేవంటూ జరుగుతున్న ప్రచారాన్ని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ ఖండించారు. ఘటన స్థలం నుంచి ఉదయం 6 గంటల 25 నిమిషాలకు టిఎస్08 యుఎల్5682 నంబర్ గల అంబులెన్స్‌లో తొలి పేషెంట్‌ను ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించామని తెలిపారు. మొత్తం 8 అంబులెన్స్‌లు ఘటన స్థలానికి పంపించామని.. అంబులెన్స్‌ల ద్వారా ఘటనా స్థలం నుంచి 15 మంది పేషెంట్లను ఉస్మానియా, కేర్, అపోలో, యశోద హాస్పిటల్స్‌కు తరలించామని హెల్త్ డైరెక్టర్ తెలిపారు. ప్రతి అంబులెన్స్‌లోనూ ఆక్సిజన్ సౌకర్యం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఆపద సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం అనవసరమైన అపోహలు సృష్టించి, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని రవిందర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. అగ్నిప్రమాద ఘటన గురించి తెలిసిన మరుక్షణమే అప్రమత్తమయ్యామని, ఘటనా స్థలానికి డాక్టర్ల బృందాన్ని పంపించామని డీహెచ్ వెల్లడించారు. క్షతగాత్రులకు వైద్యం అందించేందుకు, స్పెషలిస్ట్ డాక్టర్లతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి ఉస్మానియా హాస్పిటల్‌లో సిద్ధంగా ఉంచామన్నారు. దురదృష్టవశాత్తు ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల పరిస్థితిని అర్థం చేసుకుని, వారికి మరింత అసౌకర్యం కలగకుండా వీలైనంత త్వరగా పోస్ట్‌మార్టమ్ ప్రక్రియను పూర్తి చేశామని హెల్త్ డైరెక్టర్ తెలిపారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డిఎంఈ) డాక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ సహా ఉన్నతాధికారులంతా ఉదయమే ఉస్మానియా హాస్పిటల్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించామని డాక్టర్ రవీందర్‌నాయక్ తెలిపారు. అన్ని అంబులెన్స్‌లలో ఆక్సిజన్ ఉందని, తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వరంగల్ రైల్వేస్టేషన్ కొత్త లుక్

### రైల్వేమంత్రి ఆసక్తికర ట్వీట్.. కిషన్‌రెడ్డి రీట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో రైల్వే స్టేషన్లను కేంద్రం అభివృద్ధి చేస్తున్న విషయం తెలిసిందే. రైల్వే స్టేషన్లకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు స్టేషన్ బిల్డింగ్ రూపురేఖలు,వెయిటింగ్ రూమ్స్, టాయిలెట్స్, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఉచిత వైఫై సౌకర్యంతో పాటు చుట్టుపక్కల నగర ప్రాంతాలతో స్టేషన్లను అనుసంధానించే పనులు చేపడుతున్నారు.అమృత్ భారత్ పథకం కింద తెలంగాణలోని వరంగల్ రైల్వే స్టేషన్‌లో రూ.25.41 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. తెలంగాణ అమృత్ స్టేషన్ వరంగల్ ఫిబ్రవరి 2024–శంకుస్థాపన జరిగిందని, మే 2025న అభివృద్ధి పనులు దాదాపు పూర్తి కావోస్తొందని వరంగల్ రైల్వే స్టేషన్ ప్రస్తుత న్యూలుక్ ఫోటోలను కేంద్ర మంత్రి షేర్ చేశారు. మరోవైపు రైల్వే మంత్రి ట్వీట్‌ను బిజెపి తెలంగాణ స్టేట్ చీఫ్,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రీ ట్వీట్ చేశారు. అత్యాధునిక సౌకర్యాలతో తలపెట్టిన ఈ పునరుద్ధరణ పనులు ముగింపు దశలో ఉన్నాయి. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల కల్పన సౌకర్యాలను మెరుగుపరచడంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 117(ఏపీలో 73,తెలంగాణలో 40)రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ పథకం కేంద్రం తీర్చిదిద్దుతోంది.

## యువ వికాసానికి ఎస్సీ వర్గీకరణ చట్టం

### ఉపవర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్లు

### రూ.4 లక్షల రుణానికే అధిక దరఖాస్తులు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభిస్తోంది. లక్షల సంఖ్యలో యువత ఈ పథకం కోసం దరఖాస్తులు చేసుకున్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఇటీవల ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయబోతున్నట్టు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు అవసరమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకానికి ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 44,800 దరఖాస్తులు అందాయి. వాటిని మూడు ఉపవర్గాలుగా విభజించి 1, 9, 5 శాతం రిజర్వేషన్ల విధానం ప్రకారం ఎంపిక ప్రక్రియను చేపట్టనున్నారు. అధికారుల వివరాల ప్రకారం, ఎస్సీ గ్రూప్ బి నుండి అత్యధిక దరఖాస్తులు వచ్చాయి. త్వరలో ఈ దరఖాస్తులపై కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ ఎంపిక అనంతరం, జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు యూనిట్ మంజూరు పత్రాలను అధికారికంగా అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలుకు రూ.6,000 కోట్ల నిధులను విడుదల చేయనున్నట్టు ఇప్పటికే సర్కార్ ప్రకటించింది. కాగా ఈ పథకం కింద ఇవ్వనున్న రుణాల్లో అత్యధికంగా రూ.4 లక్షలు రుణం కావాలని దరఖాస్తులు చేసుకోవడం అధికారులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.



## లక్నో జట్టుపై ఆరెంజ్ ఆర్మీ సూపర్ విక్టరీ

### ఆరు వికెట్ల తేడాతో ఎల్ఎస్జీ ఓటమి

### ప్లేఆఫ్స్ నుంచి లక్నో నిష్క్రమణ

**లక్నో, మే 19:** ఐపిఎల్ 18వ సీజన్‌లో 61వ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీఘనవిజయం సాధించింది. సోమవారం లక్నోలో జరిగిన ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు లక్నోసూపర్‌జెయింట్స్‌పై ఆరువికెట్ల తేడాతో గెలిచింది. పదిబంతులు మిగిలి ఉండగానే విజయం సాధించడం ఆరెంజ్ ఆర్మీకి గర్వకారణం. తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నోజట్టు ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులుచేసి ప్రత్యర్థికి 206 పరుగుల లక్ష్యం విధించింది. తదనంతరం చేపట్టిన ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్ ప్రతిభనుచూపించి నాలుగు వికెట్ల నష్టానికి 206 పరుగులుచేసి అనుకున్న లక్ష్యం పూర్తిచేసింది. దీనితో ఆరు వికెట్ల తేడాతో ఆరెంజ్ ఆర్మీ గెలిచింది. ఈ ఓటమితో లక్నోజట్టు ప్లే ఆఫ్స్ రేసునుంచి తప్పుకోవాల్సి వచ్చింది. హైదరాబాద్ జట్టుకు నాలుగో విజయం చేకూరింది. 12 మ్యాచ్‌ల్లో ఏడో ఓటమి చవిచూసిన లక్నోజట్టు ప్లే ఆఫ్స్ నుంచి తప్పుకుంది. హైదరాబాద్ జట్టులో అభిషేక్‌శర్మ 20 బంతుల్లో నాలుగుఫోర్లు ఆరుసిక్స్‌లతో 59 పరుగులుచేసాడు. ఇషాన్‌కిషన్ 28 బంతుల్లో 3 ఫోర్లు రెండు సిక్స్‌లతో 35 పరుగులుచేసి మెరుగయ్యాడు. హెన్రిచ్‌క్లాసెన్ 27 బంతుల్లో నాలుగు ఫోర్లు ఒక సిక్స్‌తో 47 పరుగులుచేసాడు. కమిందు మెండిస్ 21 బంతుల్లో మూడుఫోర్లుతో 32పరుగులుచేసాడు. అథర్వతైడే 13 పరుగులతో జట్టు విజయం సాధించింది. లక్నో బౌలర్లలో దిగ్వేష్ రాఠీ రెండు, విలియం ఓ రూర్క్, శార్దూల్‌ఠాకూర్ చెరొక వికెట్‌తీసారు. తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో బానయటర్లలో మిచెల్‌మార్ష్ 39 బంతుల్లో ఆరుఫోర్లు నాలుగు సిక్స్‌లతో 65 పరుగులుచేస్తే మార్‌క్రమ్ 38 బంతుల్లో నాలుగుఫోర్లు నాలుగు సిక్స్‌లతో 61 పరుగులుచేసాడు. నికోలస్ పూరన్ 26 బంతుల్లో ఆరుఫోర్లు ఒకసిక్స్‌తో 45పరుగులుచేసి రాణించారు. రిషబ్‌పంత్ ఏడు పరుగులతో నిరాశపరిచాడు.ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో ఎషాన్ మలింగ రెండు, హర్షదూబె, నితీశ్‌రెడ్డి, కమిన్స్, హర్షల్‌పటేల్ తలో వికెట్ తీసారు.

# జమ్మూకాశ్మీర్‌పై మాట్లాడే అర్హత ఏ దేశానికీ లేదు

### విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



**న్యూఢిల్లీ, మే 19:** భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన సంఘర్షణ ఎల్లప్పుడూ సంప్రదాయం విధానంలోనే ఉందని కేంద్ర విదేశాంగ శాఖ తాజాగా స్పష్టం చేసింది. అణు దాడుల గురించి దాయాది దేశం నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని వెల్లడించింది. జమ్ముకశ్మీర్ సమస్యలపై మాట్లాడే అర్హత ఏ ఇతర దేశానికి కూడా లేదని వ్యాఖ్యానించింది. భారత్‌పాక్ ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ గురించి విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘానికి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరించారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండు గంటల పాటు చర్చలు సాగాయి. కాల్పుల విరమణ నిర్ణయం ద్వైపాక్షిక స్థాయిలోనే తీసుకున్నారని మిస్రీ పునరుద్ఘాటించారు. ఈ వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనలను కొంతమంది ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తగా, ఆయన స్పందించారు. అమెరికా పాత్ర ఎంతమాత్రం లేదన్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారని సభ్యులు ప్రశ్నించారు. వారిని పట్టుకోవడానికి భారత ప్రభుత్వం ఏవిధమైన చర్యలు చేపడుతుందనే విషయాన్ని అడిగారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందు భారత్, పాకిస్థాన్‌కు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని మిస్రీ ప్యానెల్‌కు చెప్పారు. రెండు దేశాల మధ్య సంఘర్షణ ఎల్లప్పుడూ సంప్రదాయ విధానంలోనే ఉందని, అణు దాడుల గురించి దాయాది నుంచి ఎటువంటి సంకేతాలు రాలేదని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదం గురించి భారత్ ఆందోళన చెందుతోందని, జమ్మూకశ్మీర్ సమస్యలపై మాట్లాడే అర్హత ఏ ఇతర దేశానికీ లేదని స్పష్టం చేశారు. మరోవైపు, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీపై ట్రోలింగ్‌ను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఖండించింది. ఆయన వృత్తిపరమైన ప్రవర్తనను ప్రశంసించింది. పార్లమెంటు విదేశాంగ స్టాండింగ్ కమిటీ సమావేశంలో టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, కాంగ్రెస్ నేతలు రాజీవ్ శుక్లా, దీపేందర్ హుడా, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, బీజేపీకి చెందిన అపరాజిత సారంగి, అరుణ్ గోవిల్ సహ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు రుణాలు

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** ప్రస్తుత 2025 –26 ఆర్థిక సంవత్సరంలో కౌలు రైతులకు రుణాలు మంజూరు కానున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అధిక జీఎస్‌డీపీ ఉన్న జిల్లాలకు ప్రాధాన్య రంగాల రుణాల (పీఎస్ఎల్) పంపిణీలో అధిక ప్రాధాన్యమివ్వాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. ఈ రుణాలు మంజూరుకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన 196 జిల్లాలు ఈ జాబితాలో చోటు దక్కించుకోగా, అందులో తమిళనాడులో నుంచి అత్యధికంగా 34, హరియాణాలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 15 జిల్లాలు, పంజాబ్‌లలో 15 చొప్పున, తెలంగాణలో 7 జిల్లాలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఈ ఏడు జిల్లాల్లో జనగామ, హన్మకొండ, సూర్యాపేట, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాధాన్యమివ్వాలని తెలిపింది. పీఎస్ఎల్ అతి తక్కువగా ఉన్న 196 జిల్లాలను ప్రకటించగా వీటిలో తెలంగాణ నుంచి ఆదిలాబాద్, ఏపీలోని అల్లూరి సీతారామరాజు ఉన్నాయి. కాగా ఏప్రిల్ 1 నుంచి పీఎస్ఎల్ మంజూరుకు అనుసరించాల్సిన నిబంధనలపై అన్ని బ్యాంకులకు రిజర్వు బ్యాంకు తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. పీఎస్ఎల్ కింద ఎవరెవరికి రుణాలివ్వాలనే అంశాలను సూచించింది.

# తాడ్వాయిలో ఘోర రోడ్డుప్రమాదం

### ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఇసుకలారీ

### ఇద్దరు అక్కడికక్కడే.. మరోఇద్దరు ఆస్పత్రిలో మృతి

### మేడారం దర్శనానికి వెళ్లివస్తున్న క్రమంలో దుర్ఘటన

**తాడ్వాయి, ప్రభాతవార్త, మే 19:** మండల కేంద్రమైన తాడ్వాయిలో అర్ధరాత్రి ఘోరమైన రోడ్డుప్రమాదం జరిగింది. సెల్స్ డిపో వద్దట్రాక్టర్ ఆగి ఉంది. ఏటూరునాగారం నుంచి వేగంగా హన్మకొండ వైపువెల్లుతున్న క్రమంలో ఆగి ఉన్నట్రాక్టర్ డికొట్టింది. ఇందులో ప్రయణిస్తున్న 30 మందిలో ఇద్దరికి బలమైన గాయాలు తగిలిన అక్కడికక్కడె మృతిచెందారు. మిగతావాల్లకు కూడతీవ్రంగా గాయాలు కాగా అరుపులు, కేకలువేశారు. రాత్రిసమయం అయినందున సమీపంలోగల ఇండ్లవాల్లు సంఘటన స్థలానికి వచ్చారు. ఆటోడ్రైవర్లు సైతం సేవలను అందించారు. గాయపడిన క్షేతగాత్రులను స్తానిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. స్టాప్ నర్స్ మల్లిక, ఎ ఎన్ ఎం క్షేతగాత్రులకు ప్రథమచికిత్స చేశారు. సీరియస్ గా ఉన్నవాల్లను వరంగల్ ఎం జి ఎం కుతరలించారు ఆయ్యే ఏతల్లికన్నబిడ్డో ఇక్కడప్రాణాలు వదిలేని తాడ్వాయి నర్సింగాపురం, ఎస్టీకాలనీ, ప్రజలందరు కన్నీరు పెట్టారు. ఘోరమైనరోడ్డు ప్రమా దమని ఇంతటిదారుణం ఏప్రమాదంలో చూడ లేదని, ఇసుకలారీలపై మండి పడ్డారు. మరునటిరోజు సోమవారం వరంగల్ ఎంజిఎంలో చికిత్సపొందుతున్న వారిలో మరొక ఇద్దరు మృతి చెందినట్లు తెల్సింది. మృతిచెందిన వారిసంఖ్య నాలుగుకు చేరింది.

**మేడారం వెళ్లివస్తూ..**



రోడ్డుప్రమాదంలో గాయపడిన, మృతిచెంది వారంతా మేడారం వెల్లి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. చీకటికావడంతొ తిరిగివెల్లెండుకు మేడారంలో ట్రాక్టర్ బయలుదేరింది. తాడ్వాయి మండల కేంద్రానికి ట్రాక్టర్ చేరుకుంది.సేల్స్ డిపోసమీపంలొ ఆపారు దాహంవేసిన వాళ్లు మంచినీళ్లు తాగుతున్నారు. ఈ క్రమంలో ఏటూరునాగారం వైపు నుంచి వేగంగా వస్తున్న ఇసుకలారీ ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ట్రాక్టర్ బొల్తాపడగా అందులో ప్రయణిస్తున్న వాళ్లందరు చెల్లాచెదురై రోడ్డుపై పడ్డారు. మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన వాళ్లంతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపరిధిలోని ఓ గ్రామానికి చెందిన వారు కాగా.. మేడారం మొక్కుబడులు ఉండగా ట్రాక్టర్‌లో బయలుదేరి వచ్చారు. తిరుగుప్రయాణం లొ మృత్యువు రోడ్డుప్రమాదంలో వెంటాడిందని క్షేతగాత్రుల బందువులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీడ్రైవర్ ను అదుపులోకీ తీసుకున్నారు .వరంగల్ ఎం జి ఎం లొ చికిత్సపొందుతున్న వాల్లలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లుతెల్సింది.గాయాలు తీవ్రంగా తగలడంతొ కొందరిని హైద్రాబాద్ కుపంపించినట్లు బందువులు తెలిపారు వాల్లపరిస్థితికుడ విషమంగా ఉన్నట్లు మెరుగైన వైద్యం చేస్తున్నారు.

## హైడ్రా డ్రైవర్ ఉద్యోగాలకు పోటెత్తిన యువత

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొడక్షన్ ఏజెన్సీ (హైడ్రా) సంస్థ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో 200 డ్రైవర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి బుధవారం (మే 19 నుంచి 21 ) వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపింది. ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలు రాసి.. స్వల్ప మార్కుల తేడాతో దూరమైన వారికీ ప్రాధాన్యత ఇస్తున్నట్లు నోటిఫికేషన్లో పేర్కొంది. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు ఒక్కసారిగా పోటెత్తారు. సోమవారం హైడ్రా పార్కింగ్ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఈ ఉద్యోగాలకు అప్లై చేసుకునేందుకు అన్ని జిల్లాల నుంచి భారీగా యువత తరలి వచ్చారు. ఉదయం 10 గంటల నుంచి క్యూ లైన్లో నిలబడి దరఖాస్తు చేసుకున్నారు. హైడ్రా గతంలో కూడా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పలు నియామకాలు చేపట్టింది.

## అధిక ధరలకు పామాయిల్ గెలల కొనుగోలు

### అసత్య ప్రచారాన్ని నమ్మొద్దన్న ఆయిల్‌ఫెడ్

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త :** పామాయిల్ గెలల కొనుగోలులో రైతులకు అధిక ధర చెల్లిస్తున్నట్లు ఆయిల్‌ఫెడ్ సంస్థ వెల్లడించింది. 19.42 శాతం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (ఓఈఆర్)తో ఆయిల్‌ఫెడ్ సంస్థ రైతులకు అధిక ధరలు చెల్లిస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో మూడేండ్ల క్రితం 34,7 20 ఎకరాల్లో మాత్రమే ఉన్న ఆయిల్‌ఫెడ్ పామాయిల్ విస్తీర్ణం, ప్రస్తుతం 1.44 లక్షల ఎకరాలకు పెరిగిందని, ఇదే విషయం సంస్థపై రైతులకు ఉన్న విశ్వాసాన్ని తెలియజేస్తున్నదన్నారు. అయితే ఈ అధిక ధరలను అడ్డుకునేందుకు పలు ప్రైవేటు కంపెనీలు తమ సంస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అభ్యంతరం వ్యక్తం చేసింది. పామాయిల్ గెలల కొనుగోళ్ల విషయంలో ప్రైవేటు సంస్థల అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని సూచించింది. ఆయిల్‌ఫెడ్‌పై దుష్ప్రచారం చేస్తున్న ప్రైవేటు కంపెనీలు దాన్ని అడ్డం పెట్టుకుని రైతుల నుంచి తక్కువ ధరకు పామాయిల్ గెలల కొనుగోలుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది. సోషల్ మీడియాలో ఆయిల్‌ఫెడ్, సంస్థ సరఫరా చేసిన మొక్కలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ఖండించింది. అధిక ధర చెల్లించేందుకు ప్రైవేటు కంపెనీలు ముందుకు రావడం లేదని, అందుకే ఆయిల్‌ఫెడ్ ధరలను తగ్గించేందుకు అసత్య ప్రచారాలకు పూనుకున్నాయని వివరించింది.

## చెరిపేస్తే చెరిగిపోయేవి కావు కెసిఆర్ ఆనవాళ్లు

### మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** ప్రపంచం గర్వించదగ్గ నిర్మాణాలు చేపట్టడం కెసిఆర్‌కే సాధ్యమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కెసిఆర్ ఆనవాళ్లను చెరిపేస్తా అని చెప్పిన వాళ్లు, ఇప్పుడు ఆ ఆనవాళ్ళనే ప్రపంచానికి చూయించుకునే పరిస్థితి ఉందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, యాదాద్రి దేవాలయం కెసిఆర్ హయాంలో నిర్మించిన తెలంగాణకు తలమాణికాలు అని, అవి గొప్ప నిర్మణాలు అని, చేరిపేస్తే చేరిగిపోవడానికి మట్టి రాతలు కాదని అన్నారు.అవి తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం శాశ్వతంగా నిలిచిపోయే కెసిఆర్ ఆనవాళ్లు అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన పోటీదారులతో తెలంగాణ గొప్ప తనం ప్రపంచానికి తెలిసేలా చేయడానికి కెసిఆర్ కట్టించిన ఆ నిర్మాణాలు రాచరిక పోకడలు అని మాట్లాడి, తెలంగాణ చిహ్నం నుండి తొలగించాలి అనుకున్న చార్మినార్,కాకతీయ కళా వైభవాలే ఈ ప్రభుత్వానికి దిక్కు అయ్యాయని విమర్శించారు. అలాగే తెలంగాణ అమరుల త్యాగం తెలంగాణ ప్రజల గుండెల్లో నిరంతరం జ్వలించేలా కెసిఆర్ కట్టించిన అమరుల స్మారక జ్యోతి చిహ్నం, బడుగు బలహీన వర్గాల కోసం పని చేయాలని పాలకుల్లో స్ఫూర్తిని నింపే విధంగా కెసిఆర్ కట్టిన 125 అడుగుల అంబెద్కర్ విగ్రహ ప్రాంగణాలను కూడా మిస్ వరల్డ్ పోటీదారులకు చూయిస్తే తెలంగాణ చరిత్ర,అమరుల త్యాగం,రాజ్యాంగ నిర్మాత అంబెద్కర్ గొప్పతనం విశ్వవ్యాప్తం అవుతుందని సూచించారు. అందాల పోటీల పేరుతో వందల కోట్ల దుబారా ఖర్చు ఎందుకు చేస్తున్నట్లు..? అని ప్రశ్నించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తారని అన్నారు. రేవంత్‌రెడ్డి పరిపాలనతో విసుగు చెందుతున్న ప్రజలే ఆయన రాజకీయ ఆనవాళ్లు తెలంగాణ నుండి శాశ్వతంగా చేరిపేస్తారని వేముల ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కాలేదు

### చార్మినార్ ఎడిఇ సయ్యద్ మక్సూద్

**హైదరాబాద్ (చార్మినార్), మే 19, ప్రభాతవార్త :** పాతబస్తీ గుల్జారాహౌస్‌లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాలేదని టిజిఎస్‌పిటిసిఎల్ చార్మినార్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు సయ్యద్ మక్సూద్ తెలిపారు.గుల్జారాహౌస్ అగ్నిప్రమాదం సంఘటన స్థలాన్ని చార్మినార్ ఏడిఇ సయ్యద్ మక్సూద్, ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ మంజుల,పలువురు విద్యుత్ అధికారులు కలిసి సందర్శించారు.అగ్ని ప్రమాదం జరిగిన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చార్మినార్ ఎడిఈ సయ్యద్ మక్సూద్ మాట్లాడుతూ అగ్ని మాపక కేంద్రం నుంచి ఆదివారం ఉదయం 7.15 గంటలకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయాలని ఫోన్ రావటంతో వెంటనే అగ్ని ప్రమాదం జరిగిన భవనానికి విద్యుత్‌ను సరఫరాను నిలిపి వేయటం జరిగిందని తెలిపారు.తనిఖీలు చేశామని విద్యుత్‌కు సంబంధించి కేబుల్ వైర్లు,సర్వీస్ వైర్లు బాగానే ఉన్నాయని,అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ కాలేదని చార్మినార్ ఎడిఈ సయ్యద్ మక్సూద్ వెల్లడించారు.గుల్జారాహౌస్ అగ్నిప్రమాదంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కాలేదని ఆయన తెలిపారు.

# 'భైరవం' ట్రైలర్ లాంచ్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్ కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తుంతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మూవీ టీం థియేట్రికల్ ట్రైలర్ ఏలూరు లో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. భారీ సంఖ్యలో అభిమానులు ప్రేక్షకులు హాజరైన ఈ వేడుక చాలా సక్సెస్ ఫుల్‌గా జరిగింది.కథాంశం గ్రామస్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీక అయిన పవిత్ర వారాహి ఆలయం చుట్టూ తిరుగుతుంది. రాష్ట్ర ఆండోమెంట్ మంత్రికి ఆ ఆలయం భూములపై కన్నపడి, వాటిని వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వి నియోగించాలనే ప్రయత్నం చేస్తాడు. ఈ క్రమం లో గ్రామ శాంతి భంగం అవుతుంది. అప్పుడు ముగ్గురు స్నేహితులు కలిసి, ఆలయాన్ని, దాని వారసత్వాన్ని రక్షించేందుకు బలంగా నిలబడతారు. వారి మధ్య ఉన్న బంధం, ధైర్యం గ్రామ ప్రజలకు ఆశను నింపు తుంది. కమర్షియల్ వాల్యూస్‌తో కూడిన కథను దర్శకుడు విజయ్ కనకమేడల ఎక్సైటింగ్, ఇంపాక్ట్ ఫుల్‌గా ప్రెజెంట్ చేశారు. తొలి షాట్ నుండి చివరి ఫ్రేమ్ వరకు సినిమాను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్రలో వెర్సటాలిటీ చూపించి అదరగొట్టారు, ముఖ్యంగా శివ తాండవం సీక్వెన్స్, చివరలో వచ్చే యాక్షన్ సన్నివేశంలో అద్భుతంగా కనిపించారు. మంచు మనోజ్ ఇంటెన్స్ క్యారెక్టర్ కట్టిపడేశారు నారా రోహిత్ కూడా తన పాత్రను పవర్‌ఫుల్‌గా పోషించి ఆకట్టుకుం టారు. ఈ ముగ్గురు నటుల పర్ఫార్మెన్స్ అద్భుతంగా నిలిచింది, ప్రతి ఒక్కరికి సమానంగా స్కోప్ ఇచ్చిన దర్శకుడికి క్రెడిట్ దక్కుతుంది. అదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై పాత్రలు పర్ఫెక్ట్‌గా ఉన్నాయి. హరి కె వేదాంతం కెమెరా వర్క్ సినిమాకు విజువల్ గ్రాండ్‌నెస్ తీసుకొచ్చింది. శ్రీ చరణ్



పాకాల ఇచ్చిన నేపథ్య సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది. బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్, చిన్నా కె ప్రసాద్ ఎడిటింగ్ మరింత బలాన్ని ఇచ్చాయి. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ పవర్‌ఫుల్‌గా ఆకట్టుకున్నాయి. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పెన్ స్టూడియోస్ నిర్మాణ విలువలు ఉన్నంతగా ఉన్నాయి. యాక్షన్, ఎమోషన్స్ సమర్థంగా మేళవించిన ఈ ట్రైలర్, ఒక పక్కా కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుందని సూచి స్తోంది. గ్రాండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. అందరూ ట్రైలర్ ఎంజాయ్ చేయడం చాలా హ్యాపీగా ఉంది. ట్రైలర్ లానే సినిమా కూడా చాలా అద్భుతంగా ఉండబోతుంది. అందరూ సినిమాని సపోర్ట్ చేసి ఘన విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. చాలా ప్రేమించి ఇష్టపడి కష్టపడి మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని చేశాం. మే 30 న భైరవం మీ అందరి ముందుకు వచ్చి మీ అందరిని అలరిస్తుంది.

విభిన్న చిత్రాలు, పాత్రలతో విభిన్న భాషల ప్రేక్షకులకు చేరువయ్యారు తమిళ అగ్ర కథానాయకుడు సూర్య. తెలుగులోనూ ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. తెలుగు, తమిళ భాషల్లో రూపొందనున్న ద్విభాషా చిత్రం కోసం ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరితో సూర్య చేతులు కలిపారు. కేవలం ప్రకటనతోనే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది సూర్య నటిస్తున్న 46వ చిత్రం. అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.33గా తెరకెక్కనున్న ఈ చిత్రం.. నేడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ తరంలో అత్యంత ప్రతిభగల దర్శకులలో ఒకరిగా వెంకీ అట్లూరి పేరు తెచ్చుకున్నారు. భావో ద్వేగ లోతును, వాణిజ్య విలువలను చక్కగా మిళితం చేసే కథలలో వెంకీ అట్లూరి ఒకరు. సార్/వాతి, లక్కీ భాస్కర్ వంటి అద్భుతమైన సినిమాలతో వరుస ఘన విజయాలను సొంతం చేసుకుని ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు మరో అద్భుతమైన కథతో అలరించడానికి సూర్యతో చేతులు కలిపారు. తెలుసునాటు సూర్యకు ఉండే ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఆయన కెరీర్‌ను మలుపుతిప్పిన గజిని సినిమా నుంచి భారీస్థాయిలో అభిమానులను ఏర్పరచుకున్నారు. పాత్రలు, కథల ఎంపికలో వైవిధ్యం చూపించే సూర్య.. ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు కొత్తదనం అందిస్తూనే ఉంటారు. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రూపుదిద్దుకుం టున్న తన 46వ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ కావడానికి

# 'సూర్య 46' ప్రారంభం



సన్నద్ధమవుతున్నారు. ప్రేమలు చిత్రంతో యువతకు చేరువైన యువ సంచలనం మమిత బైజు కథానాయికగా నటిస్తుండటం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ అని చెప్పవచ్చు. ఈ చిత్రంతో రవీనా టాండన్ తెలుగు సినిమాల్లోకి పునః ప్రవేశం చేస్తున్నారు. సీనియర్ నటి రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల సార్, లక్కీ భాస్కర్, అమరన్, వీర ధీర సూరన్ చిత్రాలకు ఆకట్టుకునే సంగీతాన్ని అందించి విలక్షణమైన సంగీత దర్శకుడిగా తనదైన ముద్ర వేశారు జి.వి. ప్రకాష్ కుమార్. ఇప్పుడు వెంకీ అట్లూరితో మరోసారి కలిసి పనిచేస్తున్నారు. వెంకీ అట్లూరి గత చిత్రాలు సార్, లక్కీ భాస్కర్ విజయాల్లో జి.వి. ప్రకాష్ సంగీతం కూడా కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. రాబోయే సూర్య చిత్రంలో భావోద్వేగం మరియు మాస్ అప్పీల్‌ను మిళితం చేసే సౌండ్‌ట్రాక్‌తో ఆ ట్రెండ్‌ను కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపు ణులు పని చేస్తున్నారు. అద్భుతమైన విజు వల్స్‌కు పేరుగాంచిన నిమిష్ రవి ఛాయాగ్రాహణం అందిస్తు న్నారు.

ఒకప్పుడు ఆమె పాన్ ఇండియా హీరోయిన్. తెలుగు, తమిళంలో అగ్ర హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసిన ఈ ముద్దుగుమ్మ తెలుగులో ఒకప్పుడు టాప్ హీరోయిన్. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ఎన్టీఆర్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు సినిమాల్లో సహాయ నటిగా కొనసాగుతుంది. తెలుగులో ఒకప్పుడు టాప్ హీరోయిన్. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ఎన్టీఆర్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో ఎన్నో

# శ్రియా ఫిట్నెస్ సీక్రెట్ ఇదే..

సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఇప్పుడు సినిమాల్లో సహాయ నటిగా కొనసాగుతుంది. ప్రస్తుతం శ్రియా వయసు 42 సంవత్సరాలు. ఇప్పటికీ కుర్ర హీరో యిన్లకు పోటీగా ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తోంది శ్రియా. ఈ క్రమంలోనే తాజాగా తన ఫిట్నెస్, డైట్ ప్లాన్ రివీల్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం శ్రియా వయసు 42 సంవత్సరాలు. ఇప్పటికీ కుర్ర హీరోయిన్లకు పోటీగా ఏమాత్రం తరగని అందంతో మెస్మరైజ్ చేస్తోంది శ్రియా. ఈ క్రమంలోనే తాజాగా తన ఫిట్నెస్, డైట్ ప్లాన్ రివీల్ చేసింది ఈముద్దుగుమ్మ. ప్రతిరోజు కఠినమైన వ్యాయామాలు చేయడానికి ఆసక్తి చూపిస్తానని తెలిపింది శ్రియా. అలాగే తన దిన చర్యలో యోగా కచ్చితంగా ఉండాల్సిందే అని.. మానసిక ప్రశాంతత కోసం నిత్యం యోగాసనాలు చేస్తానని తెలిపింది. ప్రతిరోజు కఠినమైన వ్యాయామాలు చేయడానికి ఆసక్తి చూపిస్తానని తెలిపింది శ్రియా. అలాగే తన దిన చర్యలో యోగా కచ్చితంగా ఉండాల్సిందే.




ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై మల్లికార్జున్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి నిర్మాతలుగా రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్‌లో చిత్రీకరించిన సినిమా కలివి వనం. ఈ చిత్రానికి జియల్ బాబు సినిమా చేయగా మదిన్ ఎస్కె

# 'కలివి వనం' పోస్టర్ రిలీజ్

సంగీతం అందించారు. రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్ర నాథ్, శ్రీ చరణ్, అశోక్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిం చగా హీరోయిన్‌గా నాగదుర్గ ఈ చిత్రం ద్వారా పరిచయం కానున్నారు. కాసర్ల శ్యామ్, మాట్ల తిరుపతి, కమల్ ఇస్లవంత్ ఈ చిత్రానికి పాటలు అందించారు. ఈ చిత్రం వనములను సంరక్షిం



చకనే కాన్సెప్ట్‌తో తెలంగాణలోని జగిత్యాల జిల్లాలోని గుట్టరాజుపల్లి ప్రాంతంలోని సారం గాపూర్ అడవులలో చిత్రీకరించడంజరిగింది. ఇప్పటికే తెలంగాణ విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో వచ్చిన బలగం, పొట్టేల్ వంటి చిత్రాలు లాగా ఈ చిత్రం కూడా మంచి విజయం సాధిస్తుందని చిత్ర యూనిట్ ఎంతో బలంగా నమ్ముతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం షూటింగ్ ఇంకా పాటలను పూర్తిచేసుకుని విడుదల కు సిద్ధమైంది. ఈ సందర్భంగా యూట్యూబర్ మీడియా మిత్రులు, ప్రేక్షకుల ఆధ్వర్యంలో కొండగట్టు బృందావన్ రిసార్ట్ లో ఈ చిత్ర పోస్టర్ లాంచ్ ఘనంగా చేయడం జరిగింది. ముఖ్యంగా మై విలేజ్ షో శ్రీకాంత్, చందు, ధూమ్ ధాం ఛానల్ రాజు, యూట్యూబ్ స్టార్ టోనీ క్విక్, అచ్యుత్ మార్వెల్, వెంకట్ జోడు, బబ్లూ, శివమేరువుల, మెరిస్ డింపుల్ తదితరులు పోస్టర్ లంచ్ కార్య క్రమాలకు హాజరైచిత్రయూనిట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి ఈ కార్య క్రమాన్ని విజయ వంతం చేశారు.



రమ్య పసుపులేటి నయా లుక్

ఒక్క సినిమా హీరో యిన్ ఫేట్ మార్చేస్తుం ది అని చాలా మంది కథ నాయికల కెరీర్‌లో ప్రూవ్ అయ్యింది. ఇప్పుడు అదే తరహాలో ఒక హీరోయిన్ ఓవర్ నైట్ స్టార్డం చేసింది. అంతకుముందు నుంచి సినిమాలు చేస్తున్నా కూడా ఒక సినిమాలో అది కూడా ఆమె చేసిన సెకండ్ హీరోయిన్ రోల్‌తో సూపర్ పాపులర్ అయ్యింది.

# మరోసారి ఆడియన్స్ ముందుకు విశ్వక్ సేన్

ఇంతకీ ఎవరా హీరోయిన్ అంటే డ్రాగన్ బ్యూటీ కయాదు లోహార్ అని తెలుస్తుంది. కోలీవుడ్ లో పలు సినిమాల్లో నటించిన అమ్మడు శ్రీవిష్ణు చేసిన అల్లూరి సినిమాలో హీరోయిన్‌గా చేసింది. ఐతే అప్పుడు అసలేమాత్రం జనాల దృష్టిలో పడని కయాదు రీసెంట్‌గా ప్రదీప్ రంగనాథ్ చేసిన డ్రాగన్ సినిమాతో అదర గొట్టేసింది. సినిమాలో ప్రదీప్ ఫస్ట్ హాఫ్ అనుపమని లవ్ చేస్తాడు సెకండ్ హాఫ్‌లో కయదుతో పెళ్లికి రెడీ అవుతాడు. డ్రాగన్ సినిమాలో కయదు ఎంట్రీ మామూలుగానే అనిపించినా సినిమా నడుస్తున్నా కొద్దీ ఆమె నచ్చేస్తుంది. ఒకదశలో కయదుతో ప్రేమలో పడేలా చేస్తుంది. ఇక అమ్మడి గ్లామర్ షోకి కూడా కుర్రాళ్ళు ఫిదా అయి పోయారు. సో అలా కయదు లోహార్ డ్రాగన్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా రిలీజ్ తర్వాత ఆమె సోషల్ మీడియా ఫాలో వర్స్ కూడా బీభత్సంగా పెరిగారు. మరోపక్క కయదు లోహార్ తెలుగు లో విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ సినిమా తో అమ్మడు మరోసారి



తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది. ఐతే సౌత్ ఆడియన్స్‌ని ఎప్పటికప్పుడు వాచ్ చేస్తున్న ముంబై మేకర్స్ కయదు మీద ఉన్న ఈ బజ్ చూసి ఆమెని అక్కడ సినిమాల్లోకి తీసుకునే ప్రయ త్నాలు చేస్తున్నారు. ఓ విధంగా ఇది గొప్ప విషయమని చెప్పొచ్చు. డ్రాగన్ సినిమాతో కయదు నిజంగానే తన సత్తా చాటి అదరగొట్టే ఛాన్స్‌లు అందుకుంటుంది. అమ్మడు ఇటు సౌత్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా ఛాన్స్ అందుకుంటే మాత్రం అక్కడ సినిమాల్లో కూడా తన బుట్టలో వేసు కునే ప్రయత్నం చేస్తుందని చెప్పొచ్చు. నిజంగానే కయదు బాలీవుడ్ షిఫ్ట్ అయితే మాత్రం అక్కడే టాప్ రేంజ్‌కి వెళ్లే ఛాన్స్‌లు ఉన్నా యనిచెప్పడంలో ఎలాం టి సందేహం లేదు.

వెర్సటైల్ యాక్టర్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా ఏస్ అనే చిత్రం మే 23న ఆడియెన్స్ ముందుకు రానుంది. దర్శక, నిర్మాత అరుముగ కుమార్ ఈ మూవీని 7సిఎస్ ఎంటర్టైన్మెం ట్స్ బ్యానర్‌పై తెరకెక్కించారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడీగా రుక్మిణి వసంత్ నటిం చారు. ఈ చిత్రాన్ని మే 23న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో తెలుగు హక్కుల్ని శ్రీ పద్మిణి సినిమాస్ దక్కించుకుంది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ ఏస్ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయబోతున్నారు. మే 23న రిలీజ్ కాబోతోన్న ఈ మూవీ ట్రైలర్‌ను కాసేపటి క్రితమే సోషల్ మీడియాలో వదిలారు. ఏస్ ట్రైలర్‌లో.. నా పేరు బోల్ట్ కాశీ అంటూ హీరో తనని తాను పరిచయం చేసుకోవడం.. ఆ పేరు ఏంటి? అలా ఉందేంటి? అంటూ యోగిబాబు కామెడీ చేయడం, హీరో హీరోయిన్ల పరిచయం, మలేసియాలో జరిగే ఇల్లీగల్ కార్యకలాపాలు, చేజింగ్ సీన్స్,

# 'ఏస్' ట్రైలర్ విడుదల

యాక్షన్ సీక్వెన్స్ అన్నీ అదిరిపోయాయి. జూదం అనేది ఉప్పెనలాంటిది.. క్లైమాక్స్ గుర్తుంది కదా అంటూ యోగి బాబు చెప్పే కామెడీ డైలాగ్ బాగుంది. హీరో వేసే ప్లాన్ ఏంటి? అసలు దేని కోసం పోరాటం చేస్తున్నాడు? అనే ఆసక్తిని రేకెత్తించేలా ట్రైలర్‌ను కట్ చేశారు. ఏస్ ట్రైలర్‌లో సామ్ సిఎస్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. కరణ్ బి. రావత్ కెమెరా వర్క్ చాలా రిచ్‌గా కనిపించింది. ఇక ఈ మూవీని మే 23న భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. నటీనటులు: విజయ్ సేతుపతి, యోగి బాబు, రుక్మిణి వసంత్, దివ్య పిళ్లై, బబ్లూ పృథ్వీరాజ్, బి.ఎస్. అవినాష్, ముత్తు కుమార్, రాజ్ కుమార్, డెనెస్ కుమార్, ఆల్విన్ మార్టిన్, ప్రిసిల్లా నాయర్, జాస్పర్ సుపయా, కార్తీక్ జే, నాగులన్, జహీనారస్ తదితరులు. సాంకేతిక బృందం నిర్మాత, దర్శకుడు: అరుముగకుమార్ బ్యానర్: 7సిఎస్ ఎంటర్టైన్ మెంట్ ప్రై. లిమిటెడ్.



# ఈ బర్త్‌డే నాకు చాలా ప్రత్యేకమైనది..

## 'డియర్ ఉమ' ఫేమ్ సుమయా రెడ్డి

తెలుగమ్మాయి హీరోయిన్‌గా, రచయితగా, నిర్మాతగా మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపును సంపాదించడం అంటే మామూలు విషయం కాదు. కానీ అనంతపురం అమ్మాయి సుమయా రెడ్డి మాత్రం డియర్ ఉమ అంటూ మొదటి ప్రాజెక్ట్‌తోనే హీరోయిన్‌గా, కథా రచయితగా, నిర్మాతగా ప్రశంసల్ని అందుకున్నారు. డియర్ ఉమ చిత్రానికి థియేటర్లో ఎంత మంచి రెస్పాన్స్ దక్కిందో అందరికీ తెలిసిందే. వైద్య వ్యవస్థలోని లోపా ల్ని ఎత్తి చూపుతూ తీసిన డియర్ ఉమ సినిమా అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టు కుంది. ఇక హీరోయిన్‌గా తొలి చిత్రంతోనే సుమయా రెడ్డి అందరినీ మెప్పించారు. ఆమెలో మంచి రైటర్ ఉన్నారని ప్రశంసలు దక్కాయి. తాను నమ్మిన కథ కోసం నిర్మాతగా మారి సినిమాను తీసి సక్సెస్ కొట్టిన తెగువను అందరూ మెచ్చుకున్నారు. సుమయా రెడ్డి తన పుట్టిన రోజు వేడుకల్ని ఫ్యామిలీతో ఘనంగా జరుపుకున్నారు. ప్రస్తుతం ఆమె వరుస ప్రాజెక్టులతో ఆడియెన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. సుమ చిత్రా ఆర్ట్స్ బ్యానర్‌లో కొన్ని చిత్రాలు, హీరోయిన్‌గా మరి కొన్ని ప్రాజెక్టుల్ని ఆమె ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. త్వరలోనే అన్ని ప్రాజెక్టుల వివరాల్ని ప్రకటించనున్నారు.



కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ పారిశ్రామిక వేత్త గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతున్న మూవీ 'జూనియర్'. వారాహి చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్న ఈ చిత్రం ఒక లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రాధా కృష్ణ దర్శకత్వంలో రూపొం దుతోంది. ఈ చిత్రంలో టాప్ హీరోయిన్ శ్రీలీల కథా నాయిక గా నటిస్తోంది. మేకర్స్ ఇటీవల ప్రకటించిన ప్రకారం ఈసినిమా జూన్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా గ్రాండ్ రిలీజ్ కాబోతోంది.ఈ సినిమా మ్యూజికల్ జర్నీని ప్రారంభిస్తూ

# 'జూనియర్' నుంచి సాంగ్ లాంచ్ ఈవెంట్



ఫస్ట్ సింగిల్ లెట్స్ లివ్ దిస్ మోమెంట్‌ను విడుదల చేశారు. టైటిల్ లో చెప్పినట్లే, ఎనర్జిటిక్, సెలబ్రేషన్ స్పిరిట్‌తో నిండిపోయింది. జీవితం, ప్రేమ, సంగీతం – అన్నిటినీ కలిపే ఫీలింగ్‌తో, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఎనర్జీ ఈ పాటను మరింత రిచ్‌గా కంపోజ్ చేశారు. డీఎస్పీ హై ఎనర్జీతో, ఫుట్ ట్యాపింగ్ బీట్‌లతో పాటను కంపోజ్ చేశారు. ఎలక్ట్రానిక్ మ్యూజిక్ తో బ్లెండ్ అయిన ఈ ట్యూన్‌లో యువతను ఆకట్టుకునే వైబ్రెన్స్ ఉంది. జస్ప్రీత్ జాజ్ వాయిస్ ఈ పాటకి శక్తినిచ్చింది. శ్రీమణి రాసిన సాహిత్యం ఎమోషన కలిగించేలా ఉంది. విజువల్‌గా ఈ పాటలో కిరీటి, శ్రీలీల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కిరీటి గ్రేస్‌ఫుల్ డాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటున్నారు. కొరియోగ్రాఫర్ విజయ్ పోలాకి రూపొందించిన కొరియోగ్రఫీ అదిరి పోయింది. కలర్‌ఫుల్ సెట్స్‌పై గ్రాండ్‌గా చిత్రీకరించిన ఈ పాట విజువల్‌గా కూడా అద్భుతంగా కనిపిస్తుంది. ఈ సినిమాతో జెనీలియా మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నారు. అలాగే కన్నడ సినిమా ఐకాన్, క్రేజీ స్టార్ డాక్టర్ రవిచంద్రన్ ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అన్ని విభాగాల్లోనూ ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పని చేస్తు న్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమాకు విజువల్ గ్రాండియర్ అందించగా, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ప్రొడక్షన్ డిజైన్ కోసం రవీందర్, యాక్షన్ కోసం ఇండియా టాప్ స్టంట్ కొరియోగ్రాఫర్ పీటర్ హైన్ పని చేశారు. డైలాగ్స్ కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని రాయగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ..అందరికి నమస్కారం. ఒక లైవ్ కాన్సర్ట్ చేస్తున్న ఆనందం కలిగింది ఈ వేడుక చూస్తుంటే. ఈ సినిమాలో పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ రాధాకృష్ణ సినిమాని చాలా ప్రత్యేకంగా తీశారు. స్క్రిప్ట్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. వెరీ ఎమోషనల్ అండ్ టచ్చింగ్ స్టోరీ. శ్రీమణి చాలా అద్భుతమైన సాహిత్యం రాశారు. ట్యూన్ బ్యూటీని యాడ్ చేశారు.సెంథిల్ ఈ సినిమాకి వర్క్ చేయడం మరో హ్యాపీ మూమెంట్. ఈ సినిమాకి ఆయన బిగ్గెస్ట్ పిల్లర్. రవిచంద్రన్ ఈ సినిమాల్లో పార్ట్ కావడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. రవిచంద్రన్ తెలుగు చాలా అందంగా ఉంది. తెలుగు వర్షన్‌కి ఆయనే డబ్బింగ్ చెప్పాలని కోరుకుంటున్నాను. సాయిగారి బ్యానర్‌లో వర్క్ చేయడం ఒక హానర్‌గా భావిస్తున్నాను.

# ప్రభుత్వ బడిలో మెరుగైన విద్య



**సామాజిక మాధ్యమాలను వినోదం కోసం వాడుతున్నవారు ఎంతమంది ఉన్నారో.... విద్య, వైద్య, సేవా రంగాలపై సామాన్యులకు అవగాహన కల్పించడానికి వాడేవారూ అంతే మంది ఉన్నారు. పర్దాసింగి అలివేలిమంగ (సుధ) కూడా ఆ కోవకే చెందుతారు. ఇన్స్టా, వాట్సాప్లను ఉపయోగించి ఆమె ఏం చేస్తున్నారంటే...**

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చే తల్లిదండ్రుల సంఖ్య నానాటికీ తగ్గిపోతోంది. పట్టణాలే కాదు... పల్లెల్లోనూ ప్రైవేట్ స్కూళ్లంటేనే మక్కువ. మెరుగైన విద్య అందడం లేదని, పిల్లలు వెనకపడుతున్నారని రకరకాల కారణాలు. ప్రభుత్వ స్కూళ్లు దేనిలోనూ తీసిపోవని, ఇక్కడా... పిల్లలకు కావాల్సిన సౌకర్యాలన్నీ ఉన్నాయని చెప్పాలనుకున్నారు. ఈమెది పాడేరు దగ్గర పెదబయలు. 'నాన్న నిత్యానందం కార్పెంటర్. అమ్మ సూర్యకాంతమ్మ... నాన్నకు పనుల్లో సాయం చేస్తారు. నాకు ఇద్దరు తమ్ముళ్లు. అమ్మానాన్నలు పనిచేస్తేనే పూటగడిచేది. అన్‌సీజన్‌లో ఎన్నో ఇబ్బందులు. అందుకే చిన్న వయసులోనే నన్ను హాస్టల్లో చేర్చారు. గిరిజన ప్రాంతం కావడంతో మాకు చదువుకునే అవకాశాలు చాలా తక్కువ. ఇక్కడికి టీచర్లు రారు. వచ్చిన వాళ్లేం మాట్లాడేవారో మాకు అర్థమయ్యేది కాదు. పైగా ఇంటి మీద దిగులు. 'చదువుకోకే నేనిలా ఇన్ని కష్టాలు పడుతున్నా' అని అమ్మ చెప్పే మాటల్ని ధైర్యంగా గుర్తుచేసుకునేదాన్ని.

**అందెనడ 'మిస్ యునిక్'...**

నా చదువంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే గడిచింది. ఇక్కడ పిల్లలు పడే కష్టాలు నాకు తెలుసు. పెద్దయ్యాక టీచర్ కావాలని నిర్ణయించుకుంది అందుకే... నాలా ఆర్థిక స్థిరత్వం లేని చాలామంది ప్రభుత్వ స్కూళ్లకు వస్తారు. వారికి మెరుగైన విద్య అందాలనే లక్ష్యంతో ఈ వృత్తిని ఎంపిక చేసుకున్నా. 2014లో అనుకున్న లక్ష్యాన్ని సాధించా. ప్రస్తుతం విశాఖపట్నం పెందుర్తిలోని పినగాడి మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్నారు. అప్పటికీ ఇప్పటికీ ఎన్నో మార్పులు. పిల్లలు లేక ప్రభుత్వ బడుల్ని మూసేయాల్సిన పరిస్థితి. డబ్బు ఉన్నా లేకున్నా ప్రైవేటు స్కూళ్లను ఆశ్రయించే వారి సంఖ్య పెరుగుతోంది. మేం ప్రతి ఏడాది అడ్మిషన్ల సమయంలో ఊరంతా తిరిగి మా బడిలో పిల్లల్ని చేర్చమని చెబుతాం. ఒక్కొక్కరి నుంచీ ఒక్కో స్పందన. అందులో చాలామంది... మేం చదివే స్కూల్లో చాలా యాక్టివిటీలు చేస్తారు... ఇంగ్లీష్ మాట్లాడతారు. ఇక్కడ ఉంటే పిల్లలకి అవేవీ తెలియదు అన్నారు. అప్పుడే అనిపించింది... మనం ఎందుకు అలా చేయకూడదు అని. అందుకే పిల్లలకి... కమ్యూనికేషన్, ఇంగ్లీష్, డ్రెస్సింగ్, నడవడిక లాంటి పాఠాల్ని ఆటలుగా చేసి చెప్పడం మొదలుపెట్టాం. బడివరకే పరిమితమైతే గ్రామంలో ఎలా తెలిసేది. ఇప్పుడంతా వాట్సాప్ స్టేటస్ కదా... అందుకే వీడియోలు తీసి స్టేటస్ పెట్టేదాన్ని. అప్పుడే మా స్నేహితురాలు ఒకామె... ఇన్‌స్టాలో వీడియోలు చేయండి... ప్రభుత్వ స్కూళ్లలోనూ టీచర్లు ఇంత బాగా చెబుతున్నారనే సందేశం అందరిలోకీ వెళుతుందని సూచించింది. అప్పుడే 'మిస్ యునిక్' పేజ్‌ను మొదలు పెట్టా. ప్రారంభించిన మూడు నెలల్లోనే మంచి స్పందన వచ్చింది. ఊర్లోనూ చాలామంది మాకు ఫాలోయర్లు ఉన్నారు. వాళ్లంతా మా ప్రయత్నాన్ని అర్థం చేసుకుని, ఈ ఏడాది మా బడిలో చేరేవారి సంఖ్య పెరిగితే... మా శ్రమకు విజయం దక్కినట్లే అనే సుధ.. మ్యాథ్స్, సబ్జెక్టుల్ని పిల్లలందరికీ అర్థమయ్యేలా టిప్స్ అండ్ ట్రిక్స్‌తో చెబుతున్నారు. ప్రతి సబ్జెక్టులోని మెలకువల్ని ఆటల రూపంలో నేర్పుతున్నారు. అంతేకాదు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ పాఠాలూ బోధస్తున్నారు. ◻

# ఇండియా చాలా నచ్చింది



**గ్లోబలైజేషన్ వల్ల ఈ రోజు ప్రపంచం ఓ కుగ్రామంలా మారిపోయింది. ప్రయాణ సౌకర్యాలు పెరగడంతో దేశాల సరిహద్దులు దాటడం సాధారణ అంశమైంది.**

ఈ చదువు, ఉద్యోగాల కోసమే కాకుండా ట్రావెలింగ్ చేయడానికి కూడా విదేశాలకు వెళ్లే వారి సంఖ్య పెరిగింది. అలాగే విదేశాల నుంచి మన దేశానికి వచ్చి వివిధ ప్రాంతాలను సందర్శిస్తే వారి సంఖ్య పెరుగుతోంది. అలా మనదేశానికి వచ్చిన కొంతమంది మహిళలు ఇక్కడి సంస్కృతికి ముగ్ధులవడమే కాకుండా శాశ్వతంగా ఇక్కడే ఉండడానికి ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఇటీవలే ఓ అమెరికన్ మహిళ తన పిల్లలను కోరుకుంటున్నట్లు చెప్పడంతో ఇక్కడ వార్తల్లో నిలిచింది. తాజాగా డెన్మార్కు చెందిన యాస్టిడ్ ఎస్మెరాల్డ్ అనే అమ్మాయి కూడా ఇలాంటి అభిప్రాయాన్నే చెబుతూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ చేసింది. అది కాస్తా వైరల్‌గా మారింది. ఇంతకీ ఈ అమ్మాయి ఇండియాలో ఎందుకు సెటిల్ అవ్వాలనుకుంటోందో తెలుసుకుందామా...

**వేసవి మాత్రమే హాయి..!**

డెన్మార్క్ రాజధాని కోపెన్‌హాగెన్‌కు చెందిన యాస్టిడ్ పది నెలల క్రితమే భారత్‌కు షిఫ్ట్ అవ్వాల నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం తన ఇల్లు, ఉద్యోగం, స్నేహితులనీ వదులుకుని భారత్‌కు వచ్చింది. ఈ పది నెలల సమయంలో ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు పలు ప్రాంతాల్లో పర్యటించింది.. ఈ క్రమంలో ఇక్కడి ప్రజలు, భిన్న సంస్కృతులకు ఆకర్షితురాలైనట్లు పలు సందర్భాల్లో ఇన్‌స్టాగ్రామ్లో పంచుకుంది. 'జీవితంలో కొత్తదనం కావాలంటే మార్పు తప్పనిసరి. అయితే అందుకు కోపెన్హాగెన్ ఇక ఏమాత్రం సరైన ఎంపిక కాదనుకున్నా, ఇల్లు, ఉద్యోగం, స్నేహితులు.. ఇలా అన్నిటిపై ప్రేమ ఉన్నా సిటీ అంటే బోర్ కొట్టింది. ఎందుకంటే వేసవిలో మాత్రమే ఇక్కడ బాగుంటుంది. ఆ తర్వాత అంద మళ్లీ ఎప్పుడు సమ్మర్ వస్తుందా? అని ఎదురుచూస్తుంటాం అని రాసుకొచ్చింది యాస్టిడ్. మార్పు కోసం శోధించిన యాస్టిడ్ తన అభిరుచులకు ఇండియా సరిగ్గా సరిపోతుందని భావించింది. అయితే ఎలాంటి ప్రణాళికలు లేకుండానే భారత్‌లో ఆమె అడుగుపెట్టిందట. ఇప్పటి వరకు 10 నెలల పాటు మన దేశాల్లోని వివిధ ప్రాంతాలను సందర్శించిన ఆమె తాను సరైన నిర్ణయాల్లో ఇదీ ఒకటని అంటోంది. గోవా బీచ్‌లు, ముంబయి మార్గాలు, కేరళ అందాలతోపాటు రిషికేశ్‌లోని ఆధ్యాత్మిక ప్రాంతాలనూ సందర్శించింది. తన అనుభవాలను ఇన్‌స్టాగ్రామ్లో పంచుకునే యాస్టిడ్.. తాజాగా చేసిన పోస్ట్ వైరల్‌గా మారడంతో వార్తల్లో 10 నిలిచిపోయింది. 'ఇప్పుడు సంతోషంగా ఉంది. ఈ ప్రయాణంలో ఇండియా నాకు ఎన్నో దారులను చూపించింది దేశంలోని భిన్నత్వం, వన్య సంపదని చూసి మొదట్లోనే ఆకర్షితురాలినయ్యా.. ఆ తర్వాత ఇక్కడ ప్రజలు, సంస్కృతి, ప్రకృతి ప్రేమలో పడిపోయా. ఈ సమయంలో భారత్ నన్ను నేను కొత్తగా ఆవిష్కరించుకోవడానికి కొత్త దారులు చూపించింది. అంతేకాదు.. నా ప్రయాణంపై నమ్మకం కలిగించింది. కర్మ సిద్ధాంతానికి సంబంధించిన వివిధ వాస్తవాలను ఇక్కడే తెలుసుకోగలిగారు. వీటన్నింటికీ నేను కృతజ్ఞురాలిని. మరోనెల పాటు ఇక్కడే ఉండి, సమ్మర్ని యూరప్లో గడుపుతాను. మళ్లీ వర్షాకాలం తర్వాత ఇండియాకు వస్తాను. మీలో ఎవరైనా ఇండియాలో ఉంటే ఆలస్యం చేయకండి. భారత్ నా జీవితాన్ని ఎంతో మార్చింది' అంటూ భారత్‌పై ఉన్న ప్రేమను వ్యక్తపరిచింది. ఈ పోస్ట్‌కు దాదాపు 4 లక్షల వీక్షణలు రావడం గమనార్హం.

**యోగాసనాలు వేస్తూ...**

యాస్టిడ్కు భారత్‌పై ఎంత మక్కువ ఉందో ఆమె వేసే యోగాసనాలే చెప్పేస్తాయి. 2014 నుంచి యోగా సాధన చేస్తోన్న ఆమె.. ఇక్కడికి వచ్చిన తర్వాత సంప్రదాయ యోగాకు సంబంధించి శిక్షణ కూడా తీసుకుంది. ఈ క్రమలో కఠినమైన యోగాసనాలు కూడా సులువుగా వేస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకోవడమే కాకుండా పలు రకాల టిప్స్‌ని కూడా షేర్ చేస్తుంటుంది. ◻

# చెలి చిట్కా

ఎండు కొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్ల చల్లీ ఫ్రిజ్‌లో ఉంచాలి.

# నిమ్మతో నిగనిగలాడే అందం ..

నిమ్మ వల్ల కేవలం ఆరోగ్యపరంగానే కాకుండా సౌందర్యపరంగా కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. అందుకే ముఖవర్ఛస్సుని ఇనుమడింపజేసుకోవడానికి వేసుకునే ఫేషియల్స్ దగ్గర్నుంచి మడమల పగుళ్లను నివారించడం వరకు ఇలా ప్రతి పనిలోనూ నిమ్మరసాన్ని ఉపయోగిస్తుంటాం.



**చుండ్రు సమస్యకు చెక్..**

వాతావరణంలో క్రమంగా పెరుగుతున్న కాలుష్యం, ఇతరత్రా కారణాల వల్ల చుండ్రు సమస్య రోజురోజుకీ రెట్టింపవుతోంది. ఈ సమస్యను దూరం చేసుకోవడానికి వివిధ రకాల హెయిర్‌ప్యాక్స్ కూడా పెట్టుకుంటూ ఉంటాం. కానీ నిమ్మకాయతో దీన్నుంచి సులభంగా విముక్తి పొందవచ్చు. నీరు, అల్లం రసం, నిమ్మరసం, ఆలివ్ నూనె కొద్దికొద్దిగా తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి ఆరే వరకు ఉంచాలి. బాగా ఆరిన తర్వాత షాంపూతో తలస్నానం చేస్తే సరి.

**సహజసిద్ధమైన క్లెన్సింగ్‌లా..**

నిమ్మలో సహజసిద్ధమైన క్లెన్సింగ్ గుణాలు ఉంటాయి. వీటి వల్ల చర్మం బాగా శుభ్రపడి ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా నిమ్మకాయని రెండు ముక్కలుగా చేసి ఒక దాంతో ముఖం, మెడ మీద 5 నిమిషాల పాటు బాగా రుద్దాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మంలో లోతున ఉన్న మురికి కూడా తొలగి పోయి ప్రకాశవంతంగా మారుతుంది. అలాగే ముఖం మీద వచ్చే మొటిమలు, వాటి వల్ల ఏర్పడే మచ్చల సమస్యకు కూడా నిమ్మరసం చక్కని పరిష్కారం చూపుతుంది.

**జిడ్డును తగ్గస్తుంది..** ఒక్కొక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే జిడ్డు చర్మతత్వం ఉన్న వాళ్లకు మిగతా వారి కంటే చర్మ సంబంధిత సమస్యలు కాస్త ఎక్కువగా ఉంటాయి. అందుకే జిడ్డుదనం తగ్గించుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకు నిమ్మరసం చక్కగా ఉపయోగపడుతుంది. చర్మంలో సహజంగా ఉత్పత్తయ్యే నూనె స్థాయులను క్రమబద్ధీకరించడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇందుకోసం నీళ్లలో కొద్దిగా నిమ్మరసం కలిపి దూదితో ముఖానికి రాసుకోవాలి. ◻

# పానీపూరీ ఎప్పుడంటే అప్పుడే..



పానీపూరీ మనందరికీ చాలా చాలా ఇష్టమైన స్ట్రీట్ ఫుడ్. రోజూ తిన్నా విసుగేయదు. మరి పానీపూరీ వీధుల్లోనే ఎందుకు తినాలి? దుమ్మూధూళీ లేకుండా ఇంట్లోనే తింటే బాగుంటుంది. కదూ! పూరీల ప్యాకెట్ కొనుక్కోవచ్చు కానీ.. పానీ ఎలా అనుకుంటున్నారా? అదేం కష్టం కాదు, తేలిగ్గా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఎలా గంటారా.. రెండున్నర టేబుల్ స్పూన్ల ఎండిన పుదీనా ఆకుల పొడి, రెండు టేబుల్ స్పూన్ల వేయించిన జీలకర్ర, చెంచా చొప్పున మిరియాల పొడి, సైంధవ లవణం, ధనియాల పొడి, అర చెంచా చొప్పున శొంఠి పొడి, ఆమ్‌చూర్ పౌడర్, పంచదార, కాస్త ఇంగువ, చిటికెడు సిట్రిక్ యాసిడ్ క్రిస్టల్స్‌ను తీసు కోవాలి. చేయడం కూడా మహాసులభం.. వీటన్నిటినీ కలిపి గ్రైండ్ చేస్తే చాలు ఘుమఘుమలాడే 'పానీపూరీ మసాలా' ఆయారైపోతుంది. పొడి మాత్రం బరకగా లేకుండా చాలా మెత్తగా ఉండాలి. లేదంటే సరిగ్గా కలవదు. దీన్ని తడి లేని సీసాలో మాత్రం బరకగా లేకుండా చాలా మెత్తగా ఉంచాలి. లేదంటే సరిగ్గా కలవదు. దీన్ని తడి లేని సీసాలో భద్రం చేసుకుంటే పానీపూరీ తినదలచినప్పుడు కప్పు నీళ్లల్లో అర చెంచా చొప్పున కలిపితే సరిపోతుంది. ◻

# అది టెక్స్ రిలేషన్‌షిప్ మాత్రమే..



ఇరువురి మధ్య కేవలం ఫోన్‌లో సమాచారం ఇచ్చిపుచ్చుకొనే బంధం ఉంటే దాన్ని టెక్స్ రిలేషన్‌షిప్ అని పిలుస్తున్నారు. అంటే రోజంతా ఎదుటివారి వివరాలను తెలుసుకోవడానికీ, తమ గురించి చెప్పడానికీ మెసేజ్‌లనే వాడుతున్న వారితో స్నేహం లేదా ప్రేమ బంధం ఉందని భావించొద్దంటున్నారు నిపుణులు. అలాంటి దాన్ని బలమైన బంధంగా ఊహించకోవద్దనీ హెచ్చరిస్తున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా బంధా లేర్పడుతున్న ఈ కాలంలో కాలక్షేపం కోసం ఎదుటివారిని ఇలా మెసేజ్‌లతో మభ్యపెట్టే వాళ్లూ ఉంటారు. ప్రతి చిన్న విషయాన్నీ మెసేజ్ చేస్తూ, మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపించడం లేదంటే అవతలివారు మీతో ఎటువంటి బంధాన్నీ కొన సాగించడం లేదని ముందుగానే అర్థం చేసుకోవాలి. ఎదుటివారికి మీరు టైంపాస్ కావొచ్చు. లేదా మిమ్మల్ని తమ సమాచారంతో మాత్రమే మోసగిస్తూ.. దాన్ని స్నేహంగా చెప్పుకొంటూ ఉండొచ్చు. ఇటువంటి బంధాల నుంచి వీలైనంత త్వరగా బయట పడటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**స్నేహంతో కాదు..** ఉదయాన్నే 'హలో' పలకరింపుతో మొదలుపెట్టి రాత్రి నిద్రపోయేవరకూ మీ గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటే మీరు ఆలోచించాల్సిందే అవతలివారికి మీపై ప్రేమ ఉందనుకుంటే అది మీ అపోహే అవుతుంది. వర్చువల్‌గా మాత్రమే మీతో స్నేహం చేయడానికి వారు ఆసక్తి చూపిస్తుంటారు. దాన్ని ప్రేమ అనుకుంటూ ఊహల్లోకి జారితే మాత్రం ఆ తర్వాత మీరు కుంగుబాటుకి గురవడం ఖాయం. ఎందుకంటే ఇలాంటి వాళ్లే, మీరు కలిసి మాట్లాడదామన్న వెంటనే సాకులు చెబుతారు. ఇలా వాళ్ల తప్పించుకున్నప్పుడు మీరు తీవ్ర వేదనకు గురికావాల్సి ఉంటుంది. ఎన్నిసార్లు అడిగినా కలవడానికి ఆసక్తి చూపించకుండా, ఫోన్‌లో సమాచారంతో మాత్రమే బంధాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తుంటే నమ్మకపోవడం. ◻

# పనులతోనే ఆరోగ్యం

**వ్యాయామం అవసరం. అయితే కొందరు మహిళలు.. ఇంటి పనులూ, బాధ్యతలతోనే సమయం అంతా అయిపోతుంది. వర్కవుట్లు చేసే తీరిక మాకెక్కడిది అంటారు. వ్యాయామం అనగానే జిమ్‌కో, యోగా తరగతులకో వెళ్లనక్కర్లేదు. సులువుగా ఇంట్లోనే చేయగలిగే కొన్ని కసరత్తులు ఉన్నాయి. వాటిని మీ రోజువారీ పనులతోనే పూర్తి చేయొచ్చు. అదెలాగంటారా?**

◆ ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచినా.. ఎక్కడో ఒక చోట సర్దాల్సినవి కనిపిస్తూనే ఉంటాయి. పండగలు, ప్రత్యేక సందర్భాలూ తరచూ వస్తూనే ఉంటాయి. వీటికోసం ఓ రోజు ప్రత్యేకంగా పెట్టుకునే బదులు. రోజూ కాసేపు ఇందుకోసం సమయం కేటాయించండి. పైనున్న అరల్లోని వస్తువుల్ని తుడిచి పెట్టడానికి కుర్చీలెక్కొద్దు. కాలి మునివేళ్లపై నిలబడి చేతులు పైకెత్తి అల్మరాలను శుభ్రపరచండి. ఇలా పది నుంచి పదిహేను నిమిషాల పాటు సమయాన్ని దీనికోసం కేటాయించుకోండి. ఇలా చేస్తే శరీరానికి ఫ్లెక్సిబిలిటీ అలవడంతోపాటు మీ షెల్ఫ్‌లు ఒద్దికగా కనిపిస్తాయి. ఒకేసారి రెండింటికీ పరిష్కారం లభిస్తుంది.

◆ నీళ్లను రెండు లీటర్ల సీసాలో పోసి రోజూ ఉదయం ఓసారి, సాయంత్రం ఓసారి వాటిని అరచేతిలో పెట్టుకుని మిద్దెమీదకు తీసుకెళ్లండి అక్కడ మొక్కలకు పోయండి. ఇలా రెండు మూడు సార్లు పైకీ, కిందకీ ఎక్కిదిగడం వల్ల కండరాలు దృఢంగా మారడమే కాదు.. నీళ్ల బరువుకి చేతులూ టోన్ అవుతాయి.

◆ గంటలు గంటలు ఫోన్‌లు, ఛాటింగ్‌లు, నెట్ బ్రౌజింగ్ మనలో చాలామందే చేస్తుంటారు. మరి ఇలాంటప్పుడు పడుకుని, కూర్చుని



మాట్లాడొద్దు. వీలైనంతవరకూ అటూ ఇలూ నాలుగు అడుగులు వేస్తే మంచిది. అంతగా టివి చూస్తే ఊబకాయం పెరుగుతుందని అనేక అధ్యయనాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనికి కారణం కదలకుండా కూర్చోవడం, అందులో లీనమై అధికంగా తినడం వంటివే. మరి అలా కాకూడదనుకుంటే ఓ పనిచేయండి. ఈ సారి టివి చూసేటప్పుడుచేతిలో రిమోట్ లేకుండా చూసుకోండి. దాంతో ఛానెల్ మార్చాలనుకున్నప్పుడల్లా లేచి నాలుగడుగులు వేస్తారు. అలానే మీకు దగ్గర్లో నీళ్ల సీసాను పెట్టుకుంటే తినడానికి బదులు నీళ్లు తాగడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.

◆ రోజూ ఉదయాన్నే పళ్లు తోమిన తరవాత అద్దంలో చూస్తూ పెద్దగా నవ్వండి. నిటారుగా నిలబడి వెనక్కి తలను వంచి ఇంటి పైకప్పును చూస్తూ ఓ పదిసార్లు పెద్దగా నోరు తెరవడం. మూయడం చేస్తుండాలి. దీని వల్ల డబుల్‌చిన్ సమస్య దూరమవుతుంది. మెడనొప్పులు, స్పాండిలైటిస్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిదే. ◻

# శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి

ఆధ్యాత్మికం

భగవదాంశ సంభూతులు, నిర్వికారులు, నిర్మోహక నిరంజనులు, వేద శాస్త్ర జ్ఞాన విశ్వాలోక కల్యాణ గుణోపేతులు, నడిచే దైవ నామాంకితులు అయిన శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామివారికి శతకోటి ప్రణామములు. ఎవరి నామస్మరణ మాత్రమున సకల మనోవికారములు అంతరించి, వైరాగ్య భావనలు జీవం పోసుకుంటాయో, ఎవరి ధ్యాన మాత్రమున సకల దేవతల అనుగ్రహం సిద్ధిస్తుందో, ఎవరి కరుణాకటాక్ష వీక్షణముల వలన పరబ్రహ్మ సిద్ధి కలుగుతుందో వారే జగద్గురువులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామివారు. లోకోద్ధరణకై పరమాత్ముడు తన విభూతులతో జగద్గురువులను సృజన చేస్తాడు. లోకంలో అణగారిపోతున్న ధర్మాన్ని పునరుద్ధరించటానికి వారి మాధ్యమంగా అవతారం ధరిస్తాడు. కలియుగంలో పరమాత్ముని దివ్య తేజోమయ నిజ స్వరూప దర్శనం సాధ్యం కాదు. అది యుగ ధర్మం. అందుకే దైవాంశ సంభూతులు జన్మించి లోకోపకారానికై కృషి చేస్తారు. కంచి పరమా చార్యులుగా కీర్తి గడించారు. శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రీ మరియు మహాలక్ష్మీ దంపతులకు అనూరాధా నక్షత్రము లో 1894 మే 20వ తేదీన తమిళనాట విల్లుపుర గ్రామము నందు చంద్రశేఖరేంద్రులు జన్మించారు. లమ 13వ ఏట కంచి కామకోటి పీఠానికి 68వ అధిపతిగా నియుక్తులైనారు. మతాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తింపచేసిన మహనీయులు పరమా చార్యులు. భారతదేశానికి రాజ్యాంగ నిర్మాణం చేసే సమయంలో తాతాచారి అనే పెద్దకు వచ్చిన ఆహ్వానం మేరకు మతసంస్థలకు రాజ్యాంగ రక్షణ అవసరమన్న స్వామి ఆశయాన్ని రాయబార వర్గంలోని ముఖ్యుడైన సోరెన్సన్ మహోదయునికి వివరించారు. స్వామి ఒక్క క్షణం ధ్యానంలో మునిగి, ఆ తరువాత మతాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణిస్తూ చట్టం చేయమని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరుతూ వినతి పత్రం తయారు చేయమని భక్తులకు ఆదేశించారు. ఆ తరువాత ఢిల్లీ వెళ్లి సోరెన్ సన్‌కు విజ్ఞాపన పత్రం అందించటం, రాజ్యాంగంలో మత స్వాతంత్ర్యపు హక్కు స్థానం సంపాదించటం జరిగింది. 1927వ సంవత్సరంలో భారత స్వాతంత్ర్య సమరానికి సారథ్యం వహిస్తున్న మహాత్మా గాంధీ దక్షిణ భారత పర్యటన చేస్తున్నారు. ఆ సమయంలో గాంధీజీ పరమాచార్యులను దర్శనం చేసుకున్నారు. గాంధీగారి లక్ష్యం నెరవేరాలని స్వామి మనసున తలచుకున్నారని, అది నెరవేరిందని మనం ఊహించుకోగలం. ఈ రోజు శ్రీశ్రీశ్రీ జగద్గురువులు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారి ఆరాధనలో భాగంగా వారిని స్మరించుకుంటే, వారు సనాతన ధర్మానికి చేసిన కృషికి కృతజ్ఞత తెలిపినవారమోతాము. వర్ణింపనలవికాని అనేక లీలలు వారి జీవితంలో కాన వస్తాయి. సదా గోసేవలో తరించేవారు. వారు ఎక్కువ సమయం గోశాలలో గడిపేవారు. 1994 జనవరి 8న స్వామి శివ సాన్నిధ్యం చెందారు. వారు ప్రత్యక్షంగా, భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ వారి అనంత లీలా విభూతులు ఇప్పటికీ అనేక మంది భక్తులకు అనుభవయోగ్యమే. శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్రుల దివ్య ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ..

-డా. దేవులపల్లి పద్మజ

# తమ నైపుణ్యాలను తాము గుర్తించలేరు..

కొంత మంది అమ్మాయిలు ఆఫీసులో బాధ్యతలన్నీ సక్రమంగా నిర్వర్తిస్తారు. ప్రాజెక్టు పనులన్నీ సమయానికి పూర్తి చేస్తారు. అయినా తను సరిగ్గా పనిచేయలేదని బాధపడుతారు. సామర్థ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నా అనుకుంటూ కుంగుబాటుకు గురవుతారు. ఇంపోస్టర్ సింగ్రోమ్‌గా పిలిచే ఈ సమస్య నుంచి బయట పడటానికి నిపుణులేం చెబుతున్నారంటే..

**మనలోనే ఎక్కువ..**



ఆఫీసు పనుల్లో తాము చెప్పినంత గొప్పగా ఫలితాలను చూపించలేక పోతున్నామనే ఆలోచన, వేదన మగవారికన్నా మహిళల్లోనే ఎక్కువగా ఉంటుందట. ఈ సింగ్రోమ్ ఉన్నావారు సరిగ్గా పనిచేయక పోయినా ఎందుకు తమను ఉద్యోగం నుంచి తీయడం లేదు అని ఆలోచిస్తుంటారట. అయితే ఇదేమీ మానసిక అనారోగ్యం కాదని, అందరిలోనూ అప్పుడప్పుడూ కనిపించే సమస్యే అంటున్నారు నిపుణులు. ఇటువంటి ఆలోచనల నుంచి స్వీయ ప్రయత్నంతో తేలిగ్గానే బయట పడొచ్చంటున్నారు.

**గుర్తించలేక..** ఈ సమస్య ఉన్నవారు తమలోని ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించలేరు. ఇతరుల అంచనాలకు తగ్గట్లు జీవించలేకపోతున్నామనే వేదన కూడా వీరిని వెంటాడుతుంది. ఇందుకు ఆ మహిళలు పెరిగిన వాతావరణం, బాల్యంలో ఎదుర్కొన్న అనుభవాలు కూడా కారణం కావొచ్చు అంటున్నారు మానసిక నిపుణులు. అలాగే పనిచేసే చోట లింగవివక్ష, ఆడవాళ్లు ఎక్కువ పనిచేయలేరంటూ తక్కువ బాధ్యతలు అప్పజెప్పడం వంటివీ వారిలో ఇంపోస్టర్ సింగ్రోమ్‌కు దారి తీస్తాయట.

**బయట పడొచ్చు....** మనల్ని ప్రభావితం చేస్తున్న భావోద్వేగాలను ముందుగా గుర్తించాలి. గతంలో సాధించిన విజయాలను వరసగా పుస్తకంగా రాయడం ద్వారా అది మన 'పర్ఫార్మెన్స్ ట్రీ'గా మారుతుంది. అప్పుడప్పుడు దాన్ని పునఃపరిశీలన చేస్తుంటే ఆ విజయాలన్నీ మన ప్రత్యేకతను గుర్తుచేస్తుంటాయి. స్వీయ ప్రశంస నేర్చుకుంటే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు. అలాగే భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడానికి ధ్యానం యోగా వంటివి చేస్తే క్రమంగా ఈ సమస్యను దూరంగా ఉండొచ్చు. ◻

# ఒక్క టీం గెలుపుతో.. మారిన ప్లేఆఫ్స్

## కీలకమవుతోన్న ఒక్కో మ్యాచ్





**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజన్ 18 రానురాను మరింత ఉత్కంఠ భరితంగా మారుతోంది. ప్లేఆఫ్స్ అర్హత కోసం ఒక్కో మ్యాచ్ కీలకంగా మారుతుంది. వివిధ జట్ల విజయం ఇతర టీమ్‌రూట్‌ను ప్రభావితం చేయడంతో ఈ సీజన్ చివరి దశలకు చేరే విషయమై ఆసక్తికరమవుతోంది. ఐపిఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ అద్భుత విజయాన్ని సాధించి ప్లేఆఫ్స్‌కు అర్హతపొందింది. ఢిల్లీ క్యాపిటల్స్‌పై జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ బలమైన ఆటతీరు ప్రదర్శించి, భారీ టార్గెట్ అయిన 200 పరుగులను ఛేదించి విజయాన్ని అందుకుంది. ఈ విజయానికి ప్రధాన కారణంగా శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ జోడి నిలిచారు. వీరిద్దరూ నిరంతరం జట్టుకు స్థిరతను అందిస్తూ ఢిల్లీ బౌలింగ్ దాడిని ధ్వంసం చేశారు. ఈ విజయంతో గుజరాత్ తన ఖాతాలో 18 పాయింట్లను చేరేసుకుని టోర్నమెంట్ ప్లేఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పటి వరకు 12 మ్యాచ్‌ల్లో 9 విజయాలను నమోదు చేసిన గుజరాత్, టేబుల్ లోపై భాగానికి చేరింది. ఈ విజయం గుజరాత్ టైటాన్స్‌కేకాకుండా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లకు కూడా ఎంతో ప్రయోజనాన్ని అందించింది. గుజరాత్ విజయంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు కూడా తమ నెట్ రన్‌రేట్ ఆధారంగా 17 పాయింట్లతో ప్లేఆఫ్స్ రేసులో కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఈ మూడు జట్లు టాప్ 2 స్థానాల కోసం పోటీ పడనున్నాయి. వాటికి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి, దీంతో లీగ్ మరింత ఉత్కంఠ భరితంగా మారింది. ఇక ఢిల్లీక్యాపిటల్స్ విషయాని కొస్తే, ప్రస్తుతం వారు 13 పాయింట్లతో నిలిచారు. తమ మిగిలిన రెండు మ్యాచ్‌లు గెలిచినా సరే, వారి పేలవమైన నెట్ రన్‌రేట్ కారణంగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడంలో క్లిష్టత ఉంది. ఇది వారిని ఆందోళనకు గురిచేసే అంశంగా మారింది. మరో వైపు, ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ ఆశలను కొనసాగించాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌లను తప్పనిసరిగా గెలవాలి. ప్రస్తుతం ఖాతాలో 14 పాయింట్లు ఉన్నాయి. మరో రెండు విజయాలతో ఈ టీమ్ కూడా 18 పాయింట్లకు చేరుకొని, ప్లేఆఫ్స్‌కు అర్హతపొందే అవకాశాన్ని సాధించగలదు. అయితే, ఒక మ్యాచ్‌ఓడిపోతే వారు తీవ్రమైన ఒత్తిడికి లోనవడం ఖాయం. ఈ నెల 21న జరగనున్న ముంబైఇండియన్స్-ఢిల్లీక్యాపిటల్స్ మ్యాచ్ ఐపిఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు అర్హత పొందే నాలుగో జట్టును నిర్ణయించగల కీలకమైన పోరాటంగా మారనుంది. ఈమ్యాచ్ ఫలితం లీగ్ టేబుల్‌నుపూర్తిగా మార్చివేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఐపిఎల్ 18 సీజన్ మరింత ఉత్కంఠభరితంగామారి, ఒక్కో మ్యాచ్ ప్లేఆఫ్స్ అర్హతకోసం కీలకంగా మారింది.



# మహిళల ఆసియా కప్‌కు గుడ్‌బై

## పాక్ వైఖరితో భారత్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఎసిసి)కు పాకిస్తాన్ అంతర్గత మంత్రి మరియు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధిపతి అయిన మొహ్సిన్ నక్వీ అధ్యక్షత వహిస్తున్నారు. దీంతో అన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈవెంట్‌ల నుండి వైదొలగుతోంది. వచ్చే నెలలో శ్రీలంకలో జరగనున్న మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుండి భారతదేశం అధికారికంగా వైదొలగడంతో, ఈ నిర్ణయాన్ని ఇప్పటికే ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కు తెలియజేయడం జరిగింది. అలాగే దీంతో పాటు, సెప్టెంబర్‌లో భారత్ వేదికగా జరగాల్సిన ద్వైవార్షిక పురుషుల ఆసియా కప్‌పై ఇంకా తుది నిర్ణయం తీసుకోనప్పటికీ, టోర్నమెంట్ భవిష్యత్తు ఇప్పుడు అంధకారంగా కనిపిస్తోంది. ఈ టోర్నమెంట్ నుండి కూడా భారత్ వైదొలగాలని భావిస్తోంది. క్రికెట్‌కు సంబంధించి పాకిస్తాన్‌ను ఒంటరి చేయడమే లక్ష్యంగా భారత్ ఈ చర్యలకు ఉపక్రమించింది. ఇక పురుషుల ఆసియా కప్‌లో భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ మరియు శ్రీలంక జట్లు పాల్గొంటున్నాయి. 2023 ఫైనల్‌లో శ్రీలంకను ఓడించి భారతదేశం డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఆ ఎడిషన్ కూడా భారతదేశం పాకిస్తాన్ ఉద్రిక్తతలతో దెబ్బతింది. మొదట్లో పూర్తిగా పాకిస్తాన్ ఆతిథ్యం ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ, భారతదేశం సరిహద్దు దాటి ప్రయాణించడానికి నిరాకరించడంతో, దాని అన్నిమ్యాచ్‌లు శ్రీలంకకు మారడంతో ఈ టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లోకి మార్చారు. ఇప్పుడు భారత్ పురుషుల ఆసియా కప్‌ను బాయ్‌కట్ చేయనుండటంతో ఈ టోర్నీపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ ఆసియా కప్‌లో భారత్ పాల్గొనకపోతే టోర్నీ జరగడం దాదాపుగా అసాధ్యం. అంతర్జాతీయ ఈవెంట్లకు స్పాన్సర్లలో ఎక్కువ మంది భారత్‌కు చెందిన వారే ఉండటంతో ఈ టోర్నీపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

# ఇటాలియన్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ అల్కరాజ్

## వరల్డ్ నంబర్ వన్ సిన్నర్ 7-6తో సంచలన ఓటమి



**న్యూఢిల్లీ:** ఇటాలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్కరాజ్ ఛాంపియన్‌గా నిలిచాడు. రోమ్‌లోని ఫోరో ఇటాలికోలో సోమవారం జరిగిన ఇటాలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో అల్కరాజ్ తన ప్రత్యర్థి జానిక్ సిన్నర్‌ను 7-6 (7/5), 6-1 తేడాతో ఓడించి ట్రోఫీని గెలుచుకున్నాడు. దీంతో సిన్నర్ తర్వాత ప్రపంచ నంబర్ టూ స్థానాన్ని అల్కరాజ్ చేరుకున్నాడు. ఈ వారాంతంలో ప్రారంభమయ్యే ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు సీజన్‌లో ఇటాలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో విజయం సాధించే సమయానికి మూడవ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇటాలియన్ ఓపెన్‌లో ఛాంపియన్‌గా నిలవడంతో ఈ స్పానియార్డ్ సీజన్‌లో సిన్నర్ తన నాలుగో ఫైనల్‌లో విజయాన్ని సాధించాడు. కాగా ప్రపంచ ర్యాంకింగ్స్‌లో సిన్నర్ అగ్రస్థానంలో ఉన్నాడు, కానీ అతని 26 మ్యాచ్‌ల విజయ పరంపరను అల్కరాజ్ ముగించాడు, గత సంవత్సరం చైనా ఓపెన్ ఫైనల్‌లో అతనిని ఓడించిన చివరి వ్యక్తి కూడా అల్కరాజ్ కావడం విశేషం. అలాగే 2024 ప్రారంభం నుండి తన ఇటాలియన్ ప్రత్యర్థి పురుషుల టెన్నిస్ మరియు మూడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లలో అగ్రస్థానానికి ఎదగడం ప్రారంభించినప్పటి నుండి టూర్ ఫైనల్‌లో సిన్నర్‌ను ఓడించిన ఏకైక వ్యక్తి అల్కరాజ్‌గా నిలిచాడు.

## ఎటిపి ఛాలెంజర్స్‌లో.. రన్నరప్‌గా

# భాంబ్రి, గాలోవే జోడీ



**న్యూఢిల్లీ:** యుకీ బాంబ్రీ-రాబర్ట్ గాల్లోవే జోడీ తమ బోర్డియక్స్ ఎటిపి ఛాలెంజర్ ప్రచారాన్ని రన్నరప్‌గా ముగించింది. ఫైనల్లో ఈ జంట పోర్చుగల్‌కు చెందిన ఫ్రాన్సిస్కో కాబ్రాల్ మరియు ఆస్ట్రియాకు చెందిన లూకాస్ మిడ్లర్‌లతో గట్టి పోటీని ఇచ్చింది. రెండో సీడ్ ఇండో అమెరికన్ జంట 6-7, 6-7 తేడాతో పోర్చుగల్‌కు చెందిన నాల్గవ సీడ్ ఫ్రాన్సిస్కో కాబ్రాల్ మరియు ఆస్ట్రియాకు చెందిన లూకాస్ మిడ్లర్ జంట చేతిలో ఓడిపోయింది.

బోర్డియక్స్‌లో జరిగిన ఎటిపి ఛాలెంజర్ ఈవెంట్ టైటిల్ పోరులో భారతదేశానికి చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని అమెరికన్ భాగస్వామి రాబర్ట్ గాల్లోవే హోరాహోరీగా పోరాడి, రన్నరప్‌గా నిలిచారు. అంతకు ముందు ఈ నెల 17న జరిగిన గంటా ఎనిమిద నిముషాల్లో బాంబ్రీ-రాబర్ట్ జంట ఫ్రాన్స్‌కు చెందిన క్వెంటిన్ హాలిస్-అల్బానో ఒలివెట్టి జంటను 7-5, 6-3 తేడాతో ఓడించింది. ఫ్రెంచ్ ద్వయాన్ని ఓడించిన తర్వాత డబుల్స్ సెమీఫైనల్‌లో బ్రెజిల్‌కు చెందిన రాఫెల్ మాటోస్-మార్సెలో మెలోలను ఓడించారు. ఇక భారతదేశానికి చెందిన ఎన్ శ్రీరామ్ బాలాజీ మరియు సుమిత్ నాగల్ కూడా ఎటిపి 175 క్లే కోర్ట్ టోర్నమెంట్‌లో భాగమయ్యారు, కానీ ఇద్దరూ తమ తమ ఈవెంట్లలో ముందుగానే నిష్క్రమించారు.

# టర్కిష్ టైటిల్ గలాటసారే కైవసం



**న్యూఢిల్లీ:** నైజీరియా స్ట్రైకర్ విక్టర్ ఒసిమ్హెన్ గలాటసారే రెండు ఆటలు మిగిలి ఉండగానే ప్రతిష్టాత్మక 25వ టర్కిష్ టైటిల్‌ను సాధించాడు. కైసెరిస్పోర్‌లో సోమవారం మోరిన్హోకు చెందిన ఫెనర్‌బాషేతో జరిగిన పోరులో 3-0 తేడాతో గలాటసారే గెలుపొందాడు. ఇంకా రెండు ఆటలు మిగిలి ఉండగానే ఈ 25వ టర్కిష్ టైటిల్‌ను చేజిక్కించుకున్నాడు. ఈ విజయం గలాటసారేకు చిరకాల ప్రత్యర్థి ఫెనర్‌బాషేపై ఎనిమిది పాయింట్ల ఆధిక్యాన్ని అందించింది. ఆ జట్టు దశాబ్ద కాలంగా ఒక్కసారి కూడా లీగ్ గెలవలేదు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే నైజీరియా స్ట్రైకర్ విక్టర్ ఒసిమ్హెన్ 26వ నిమిషంలో మొదటి గోల్ సాధించగా, మూడు నిమిషాల తర్వాత మొదటి అర్ధభాగంలో టర్కిష్ వింగర్ బారిస్ ఆల్పర్ యిల్మాజ్ ఆ గోల్ చేశాడు. రెండవ అర్ధభాగంలో గోల్ కీపర్ ఫెర్నాండో ముస్లెరా పెనాల్టీతో మూడో గోల్ జోడించాడు, ఇస్తాంబుల్‌లో గలాటసారే విజయాన్ని ఖాయం చేశాడు.

ఈ సీజన్‌లో బెసిక్టాస్‌తో జరిగిన ఒకే ఒక లీగ్ గేమ్‌లో గలాటసారే ఓడిపోయింది. వారు 87 గోల్స్ చేసి 31 గోల్స్ ఇచ్చారు. కాగా ఈ సీజన్‌లో రెండు ఇస్తాంబుల్ క్లబ్‌లు ఇతర టర్కిష్ సూపర్ లీగ్ జట్ల కంటే ముందు వరుసలో ఉన్నాయి.

దీంతో గలాటసారే 89 పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకోగా, ఆదివారం ఐయుప్‌స్పోర్‌తో జరిగిన మ్యాచ్‌లో 2-1 తేడాతో ఓడించిన ఫెనర్‌బాషే తాజాగా గలాటే చేతిలో ఓటమి చెందడంతో ప్రస్తుతం అతని ఖాతాలో 81 పాయింట్లు ఉన్నాయి. ఇక శామ్‌సన్‌స్పోర్ 60 పాయింట్లతో మూడవ స్థానంలో ఉన్నాడు.

# సుప్రీంకోర్టులో టెల్కోలకు చుక్కెదురు



**ముంబై, మే 19:** టెలికాం సంస్థలకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సర్దుబాటు చేసిన స్థూల రాబడి బకాయిల నుంచి ఊరట కల్పించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీంతో వొడాఫోన్ ఐడియా షేర్లు కుప్పకూలాయి. సోమవారం ఇంట్రాడేలో వీఐ షేర్లు 10 శాతం క్షీణించాయి. మధ్యాహ్నం 1:50గంటల సమయంలో ఎన్‌ఎస్‌ఈలో షేర్లు 8.28 శాతం నష్టంతో కదలాడుతున్నాయి. ఏజీఆర్ బకాయిలపై వడ్డీ, పెనాల్టీలు, పెనాల్టీలపై వడ్డీ నుంచి తమకు మినహాయింపు కల్పించాలని టెలికాం సంస్థలు వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్ టెల్, టాటా టెలీ సర్వీసెస్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటీషన్‌ను కొట్టివేసింది. ఈ నిర్ణయంతో టెలికాంసంస్థలపై భారం పడనుందన్న భయంతో షేర్లు ఒత్తిడికి గురయ్యాయి.

# టాటా కుటుంబేతరుల్లో అత్యధిక వాటా దత్తాకే..

**ముంబై, మే 19:** దివంగత పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా వీలునామాకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. రతన్ టాటాకు అత్యంత సన్నిహితుడు, తాజ్ గ్రూప్ హోటళ్ల మాజీ డైరెక్టర్ అయిన మోహినీ మోహన్ దత్తా, వీలునామాలోని షరతులకు అంగీకరించినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం వెల్లడించింది. టాటా మిగులు ఆస్తిలో మూడో వంతు భాగాన్ని దత్తాకు కేటాయించారు. దీని విలువ సుమారు రూ.588 కోట్లు ఉంటుందని అంచనా. మోహినీ దత్తా తన సమ్మతిని తెలియజేయడంతో, టాటా వీలునామా ఎగ్జిక్యూటర్లు బాంబే హైకోర్టు నుంచి ప్రొబేట్ (వీలునామా ధృవీకరణ) పొందే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడానికి మార్గం సుగమమైంది. సుమారు ఇరవై మందికిపైగా ఉన్న లబ్ధిదారులలో, 77ఏళ్ల దత్తా మాత్రమే తన వాటా విలువకు సంబంధించి ఆందోళన వ్యక్తంచేశారు. రతన్ టాటా మిగులు ఆస్తిలో (స్థిరాస్తులు, షేర్‌హోల్డింగ్‌లు మినహా) మిగిలిన మూడింట రెండు వంతుల భాగాన్ని ఆయన సోదరీమణులు షిరీన్ జెజీభాయ్ (72), డయానా జెజీభాయ్ (70)లకు కేటాయించారు.



వీరిద్దరూ వీలునామాకు ఎగ్జిక్యూట ర్లుగా కూడా వ్యవహరి స్తున్నారు.తనకు దక్కాల్సిన వారసత్వ ఆస్తి విలువ విషయంలో ఎగ్జిక్యూటర్లతో దత్తా విభేదించినప్పటికీ, ఆయన వీలునామాను అధికారికంగా సవాలు చేయలేకపోయారు. వీలునామాలోని నోకాంటెస్ట్ క్లాజ్ (వివాద రహిత నిబంధన) ఇందుకు కారణం. ఈ నిబంధన ప్రకారం, ఎవరైనా లబ్ధిదారుడు వీలునామా షరతులను వ్యతిరేకిస్తే, వారు తమ వాటాను కోల్పోయే ప్రమాదం ఉంటుందనికథనం పేర్కొంది. ఎగ్జిక్యూటర్లు మార్చి 27న వీలునామా ప్రొబేట్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. అంగీకారం తెలపని చట్టబద్ధమైన వారసుల నుంచి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరుతూ పబ్లిక్ నోటీసు జారీచేయాలని బాంబే హైకోర్టు వారిని ఆదేశించింది. ఏప్రిల్ 9న, వీలునామా మరియు దాని లబ్ధిదారులకు సంబంధించిన విషయాలను పరిష్కరించడానికి ఉపయోగించే చట్టపరమైన యంత్రాంగమైన ఆరిజినేటింగ్ సమన్లను కూడా వారు దాఖలుచేశారు. టాటా కుటుంబం వెలుపల ఇంత పెద్ద మొత్తంలో వాటా పొందిన ఏకైక లబ్ధిదారుడు దత్తానే కావడం గమనార్హం. తనకు కేటాయించిన గణేష్ విగ్రహంతో సహా పలు విలువైన వస్తు వులను పరిశీలించాలని దత్తా కోరినప్పటికీ, కొలాబాలోని టాటా హాలేకై నివాసంలోకి ఆయనకు ప్రవేశం నిరాకరించారు. ప్రస్తుతం టాటా వ్యక్తిగత వస్తువులన్నీ ఎగ్జిక్యూటర్ల ఆధీనంలో ఉన్నాయని నివేదిక తెలిపింది.



# నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మే 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు నష్టాలు చవిచూశాయి. ముఖ్యంగా ఐటీ షేర్లు ప్రధానంగా నష్టాలు మూటగట్టుకున్నాయి.ఐటీ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుండడమే ఇందుక్కారణం. ఈ క్రమంలో నిఫ్టీ 25 వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,354.92 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడింది. ఇంట్రాడేలో 81,964.57 82,424.10 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 271.17 పాయింట్ల నష్టంతో 82,059 వద్ద ముగిసింది. నిఫ్టీ 74.35 పాయింట్ల నష్టంతో 24,945.45 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.40గా ఉంది. ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.72 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3239 డాలర్ల వద్ద ట్రేడయింది.

# యుకె కుబేరుల జాబితాలో హిందుజా గ్రూప్

**ముంబై, మే 19:**
110 ఏళ్ల క్రితం ప్రారంభమైన హిందుజా గ్రూప్ ప్రస్తుతం 38దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా రవాణా, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, డిజిటల్ టెక్నాలజీ, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, లూబ్రికెంట్స్, స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టింది. ఈ ప్రతిష్ఠాత్మక జాబితా బ్రిటన్‌లో నివసిస్తున్న 350 అత్యంత ధనవంతులు వారి కుటుంబాల ఆస్తులను లెక్కిస్తుంది. భూమి, ఆస్తులు, ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు, ఇతరత్రా లెక్కించదగిన సంపద ఆధారంగా ఈ ర్యాంకింగ్‌ను నిర్ణయిస్తారు. హిందుజా కుటుంబం బ్రిటన్ కుబేరుల జాబితాలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వారి వ్యాపార సామ్రాజ్యం పరిమాణంలోనే కాకుండా, పరిధిలోనూ విస్తరిస్తోంది అని పేర్కొంది.గత ఏడాది కాలంలో హిందుజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంపై మరింత దృష్టి సారించింది. దేశంలో స్థిరమైన రవాణాకు ప్రోత్సాహం లభిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన నిధులను కేటాయించింది. ఇది ఆటోమొబైల్ రంగంలో వారి సంస్థ తీసుకుంటున్న గ్రీన్ మార్పును సూచిస్తోంది. మా ఆవిష్కరణల ఆధారిత వృద్ధి లక్ష్యానికి అనుగుణంగా, భవిష్యత్తు రవాణా స్థిరమైన సాంకేతికతల్లో పెట్టుబడులు పెడుతున్నాం అని లండన్‌లో జరిగిన ఒక పరిశ్రమ సదస్సులో గ్రూప్ ప్రతినిధి తెలిపారు. అంతేకాకుండా, అశోక్ లేలాండ్ ఛైర్మన్ ధీరజ్ హిందుజా మాట్లాడుతూ, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇది వారి దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహాన్ని తెలియజేస్తోంది. హిందుజా ఫౌండేషన్ విద్య, వైద్యం, నీటి సంరక్షణ స్థిరమైన గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారి దాతృత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సంస్థ యూకే భారతదేశంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోంది. అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలనే వారి సిద్ధాంతాన్ని ఈ దాతృత్వ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సూత్రాన్ని గ్రూప్ వ్యవస్థాపకులు పరమానంద్ దీప్‌చంద్ హిందుజా నెలకొల్పారని చెబుతారు.



# యూకో బ్యాంకు మాజీ సిఎండి అరెస్ట్



**ముంబై, మే 19:** యూకో బ్యాంక్ మాజీ సీఎండీ సుబోధ్ కుమార్ గోయల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అరెస్టు చేసింది. కాన్‌కాస్ట్ స్టీల్‌అండ్ పవర్ లిమిటెడ్‌కు రుణాల మంజూరులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆయన్ని అదుపులోకి తీసుకుంది. సుబోధ్ కుమార్ గోయల్ యూకో బ్యాంక్ సీఎండీగా ఉన్న సమయంలో సీఎస్‌పీఎల్‌కు పెద్దఎత్తున నిధుల్ని మంజూరుచేశారు. ఇలా మంజూరైన రూ.6,210.72కోట్లను ఆ సంస్థ దుర్వినియోగం చేసిందని సీబీఐ దర్యాప్తులో తేలింది. అయితే, రుణ మంజూరు విషయంలో గోయల్‌కు ముడుపు లు అందినట్లు సీబీఐ తన ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొంది. ఆ నిధులు గోయల్, ఆయన కుటుంబానికి చెందిన షెల్ కంపెనీల్లోకి బదిలీ అయినట్లు సీబీఐ గుర్తించింది. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ రంగంలోకి దిగి అరెస్ట్ చేసింది. మే 17న గోయల్‌ను పీఎంఎల్‌ఏ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపర్చగా.. మే 21 వరకు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది.

# వాణిజ్యం

## భూమార్గాల దిగుమతులపై భారత్ నిషేధం

**ఢాకా, మే 19:** బంగ్లాదేశ్ నుంచి భూమార్గాల ద్వారా రేడీమేడ్ వస్త్రాల దిగుమతిపై భారత్ ఇటీవల నిషేధం విధించింది. నవా షెవా, కోల్‌కతా సీపోర్ట్స్ ద్వారా మాత్రమే దిగుమతులను అనుమతిస్తున్నట్లు తెలిపింది. ఈ చర్య భారతదేశ టెక్స్‌టైల్ తయారీ రంగానికి ఊతమిస్తుందని, దేశీయ ఉత్పత్తిదారులకు రూ.1,000 కోట్లకు పైగా వ్యాపారాన్ని సృష్టించగలదని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. స్థానిక తయారీని బలోపేతం చేయడం, విదేశీ కంపెనీలు అనుసరిస్తున్న వాణిజ్య లొసుగులను తగ్గించడం ఈ పాలసీ లక్ష్యంగా పెట్టుకున్నారు.




స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం స్వల్పకాలిక సరఫరా గొలుసు అంతరాయాలకు దారితీయవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. లాజిస్టిక్స్‌లో సర్దుబాట్ల కారణంగా కొన్ని బ్రాండెడ్ వస్త్రాల ధరలు స్వల్పంగా పెరగవచ్చని పరిశ్రమ విశ్లేషకులు భావిస్తున్నారు. చైనాలోనికొన్ని కంపెనీలు తమ వస్త్రాలను బంగ్లాదేశ్‌లోకి ఎగుమతి చేసి, అక్కడి నుంచి సుంకం లేకుండా భారతదేశానికి ఎగుమతులు చేస్తున్నాయి. ఈ చర్యలను కట్టడి చేసేందుకు కూడా భారత్ తాజా నిర్ణయం తోడ్పడుతుందని భావిస్తున్నారు. భారత్ నుంచి పతినత, నూలు దిగుమతులపై బంగ్లాదేశ్ ఇటీవల ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఈ నిషేధ నిర్ణయం తీసుకున్నారు. రెండు దేశాల్లో మారుతున్న వాణిజ్యసంబంధాలను ఈపరిణామాలు హైలైట్ చేస్తున్నాయి. తాజా విధానం భారతీయ వ్యాపారాలను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.